
fmpb

# మిత్రుల మిషనరీ సమాచారం

Volume 15 Issue 6 జూన్ 2025



విశ్వాసములేకుండ దేవునికి ఇష్టుడైయుండుట అసాధ్యము.
దేవునియొద్దకు వచ్చువాడు ఆయన యున్నాడనియు,
తన్ను వెదకువారికి ఫలము దయచేయువాడనియు నమ్మవలెను. హెబ్రీ *11:6*

# విశ్వాసం

MORE THAN THESE
JOHN.21:15

## దేవునిపై మరింత విశ్వాసం ఉంచడం

# ప్రథమ పంక్తి

## విశ్వాసంతో సాగిపోదాం

ఒక సందర్భంలో చార్లెస్ స్పర్జన్ గారు, అతి పెద్ద కుటుంబాన్ని ఎంతో తక్కువ జీతంతో గడిపే తన పేద తాత, పాస్టర్ గారైన జేమ్స్ గారి గురించి ఇలా తెలియజేశారు. ఆయన దేవుడ్ని ఎంతగానో ప్రేమించేవారు, ఎంత కఠిన పరిస్థితి ఎదురైనప్పటికీ సువార్త ప్రచురించడాన్ని వీడిపోయేవారు కాదు. తమ కుటుంబానికి పాలను ఇచ్చే ఒక్క గానొక్క ఆవు చనిపోయినప్పుడు, జేమ్స్ గారు తనకు అవసరమైతే దేవుడు 50 ఆవులను ఇవ్వగలడు అనే ధైర్యంతో చెప్పేవారు. ఈ నేపథ్యంలో, లండన్ లోని ఒక బృందం వారు ఇబ్బందులలో ఉన్న పాస్టర్ల కోసం ధన సేకరణ చేస్తూ ఉన్నారు. వారి వద్ద ఉన్న పేర్ల పట్టిక ముగిసేటప్పటికి, వారి వద్ద ఇంకా 5 పౌండ్లు మిగిలి ఉన్నాయి. అక్కడి వారిలో ఒకరు జేమ్స్ స్పర్జన్ గారి పేరును సిఫారసు చేశారు. అప్పుడు అక్కడ ఉన్న వారిలో ఒకరు మనం కేవలం 5 పౌండ్లు మాత్రమే ఎలా పంపగలం, నేను మరొక 5 పౌండ్లు ఇస్తున్నాను అని అన్నారు. మరికొందరి సహకారంతో మరింత డబ్బు సమకూరింది. ఆయన ఆ ధనాన్ని – ఆవు చనిపోయిన మరుసటి రోజే పొందారు. ఈ విషయం దేవుడు తన వాగ్దానాలను నిలబెట్టుకుంటారని మరియు మన అవసరాలను నొక్కి చెప్తుంది. దేవునిపై మనం చూపే విశ్వాసం, మన ప్రార్థనల ద్వారా పొందే విషయాలను బట్టి కాక , ఆయన నీతిమత్వం పై ఓర్పుతో ఉంచే నమ్మకమై ఉండాలి. మనం ఎప్పుడైనా నిందలపాలైనప్పుడు మనమే ప్రతీకార చర్యలకు పాల్పడకుండా ఆ విషయాన్ని దేవుని చేతికి అప్పగించాలి. మనకు అలవి కాని విషయాల గురించి ఏవిధంగానైతే వైద్యులపై లాయర్లపై బ్యాంకర్లపై నమ్మకం ఉంచుతూ ఆ విషయాలను వారి చేతులకు అప్పగిస్తామో, అదేవిధంగా మన రక్షకుడైన యేసుక్రీస్తు పై నిజ విశ్వాసం చూపుతూ, మనం ఏమీ చేయలేని వారమని తెలుపుతూ మన నిస్సహాయ స్థితిని ఆయన చేతులకు అప్పగించుకోవాలి. ఇదే ఎఫ్ఎంపిబి వారి తరువాతి మార్గదర్శక సూత్రమైన– "విశ్వాసం". "విశ్వాసము లేకుండా దేవునికి ఇష్టుడైయుండుట అసాధ్యము; దేవుని యొద్దకు వచ్చువాడు ఆయన యున్నాడనియు తన్ను వెదకువారికి ఫలము దయచేయువాడనియు నమ్మవలెను కదా!" – హెబ్రీ 11:6". యేసుక్రీస్తు వారి రక్షణలోకి ప్రవేశించిన తర్వాత విశ్వాసం అనే మొట్టమొదటి అడుగును మనం తప్పక వేయాలి. ఆ తర్వాత ఆయన్ను మనం మన జీవితాంతం వెంబడిస్తూ తర్వాతి అడుగులు మొదలుపెట్టాలి. కాబట్టి యేసుక్రీస్తు వారి ద్వారా దేవుని యందు విశ్వాసము ఉంచటం ఎంతో ప్రాముఖ్యం. ఎందుకంటే ఆయన ఎన్నడూ విఫలమవ్వడు లేక మనల్ని నిరుత్సాహపరచడు లేక తప్పుగా పనిచేయడు. విశ్వాసం విషయంలో, విశ్వాసంలో తండ్రియైన అబ్రహాంవలె, మన సంస్థకు మూలస్తంభాలుగా జీవించిన నలుగురు పెద్దలు, మన మిషనరీలు మరియు చివరి వరకూ ఈ సంస్థలో ప్రవేశించే ప్రతి ఒక్కరూ ఈ విశ్వాసమనే మొదటి అడుగుతోనే ప్రవేశించారు, ప్రవేశిస్తారు (హెబ్రీ 11:8). ఎఫ్ఎంపిబి చరిత్ర అంతటిలో, దేవుడు తన విశ్వాస్యతను మన పట్ల చూపుతూ, ఎన్నడూ ఏ పనిలోనూ విఫలమవ్వక మన ప్రతి అవసరాన్ని తీర్చారని తెలుస్తుంది. క్రియలు లేని విశ్వాసం మృతము అని మనం చదువుతూ ఉంటాం కదా, మనం అదే విశ్వాసంతో క్రియలు చేస్తూ, సానుకూల పదాలనే పలుకుతూ ఉందాం. ఆవగింజంత విశ్వాసం మన సమస్యలన్నిటినీ తీర్చడానికి సరిపోతుంది. మీ విశ్వాసం ఎంత పెద్దది?



**మొత్తం మెట్లు చూడకపోయినా విశ్వాసం మొదటి అడుగు వేస్తోంది. -మార్టిన్ లూథర్ కింగ్ జూనియర్**

– **మెర్సీ సెల్విన్**, సమాచార విభాగం

విశ్వాసమర్మమును పవిత్రమైన మనస్సాక్షితో గైకొనువారై యుండవలెను. 1 తిమోతి 3:9

విశ్వాసం. ఒక భావోద్వేగం కాదు. అనిశ్చయమైన మార్గం యెదుట ఉన్నప్పటికీ దేవునిపై ఉంచే నమ్మకమనే ఎంపిక అది.
– డేవ్ విల్లిస్

మీరు విశ్వాసము ద్వారా కృపచేతనే రక్షింపబడియున్నారు. ఇది మీవలన కలిగినది కాదు. దేవుని వరమే. అది క్రియలవలన కలిగినది కాదు గనుక ఎవడును అతిశయపడ వీలులేదు.
ఎఫెసీ 2:8–9

విశ్వాసం–
అదృశ్యమైన వాటిని చూస్తుంది.
నమ్మలేని వాటిని నమ్ముతుంది.
అసాధ్యమైన వాటిని పొందుతుంది.
– కొర్రి టెన్‌బూమ్

## FRIENDS FOCUS

### Our Vision:

స్నేహితుల సార్వత్రిక ప్రార్థనా దళం ఒక స్వదేశీ సంస్థ. భారతదేశంలో సువార్త అందని ప్రజలకు ప్రభువైన యేసు సువార్తను ప్రకటించే ఒక మిషనరీ ఉద్యమం.

### Our Mission:

దేశమంతటా క్రైస్తవ సంఘం పక్షంగా సంఘ స్థాపనకై ఎఫ్.ఎమ్.పి.బి. కృషిచేస్తుంది. ఎఫ్.ఎమ్.పి.బి. వివిధ ప్రజా జాతులకు సంపూర్ణంగా సువార్త ప్రకటన చేస్తుంది. ఈ బృహత్తర లక్ష్యాన్ని సాధించడానికై సంఘాల, సంస్థల, కుటుంబాల, వ్యక్తుల ప్రార్థనా, ఆర్థిక సహకారాన్ని ఎఫ్.ఎమ్.పి.బి. ఆపేక్షిస్తుంది.

For remarks, recommendations and requests
feedbackfmpb@fmpb.org

FRIENDS FOCUS

*A monthly blossom of FMPB*

*Publisher & Editor*
**S. John Berlin**

| SUBSCRIPTION | INDIA | FOREIGN |
|---|---|---|
| Annual | Rs.100 | Rs.600 |
| Life | Rs.1500 | Rs.5,000 |

H.Q: 29, High School Road, Ambattur,
Chennai - 600 053
Tel: +91-44-2657 0404 Fax: 2657 3353
Cell: 9444394342
E-mail: info@fmpb.org
Web site: www.fmpb.co.in

**Layout and Preparation:**
Communication Dept., fmpb



# ప్రధాన కార్యదర్శి కలం నుండి...

ప్రియ ప్రార్థనా భాగస్వాములైన
మీ అందరికీ యేసుక్రీస్తు వారి ప్రశస్తమైన నామంలో శుభాలు తెలియజేస్తున్నాను.

ప్రస్తుత తరుణంలో మన భారతదేశం యుద్ధాలు, అనిశ్చితికర పరిస్థితులు, కాల్పులు విరమణా కూడలిలో నిలబడి ఉంది. మరియు సరిహద్దులలో ఉద్రిక్తత, రాజకీయ అనిశ్చితి, హింసల కారణంగా ఏర్పడిన లోతైన గాయాలు, భయాందోళన సుడిగుండంలో చిక్కుకుని ఉంది. శాంతి ఒప్పందాలు, ప్రతీకార దాడులనే పెద్ద శీర్షికలతో సామాజిక, వార్తా మాధ్యమాలు ప్రతిధ్వనిస్తూ ఉండగా, నిరంతరం నిలిచి ఉండే శాంతి కొరకు, సంఘం ఎడతెగని ప్రార్థనల్లోనూ, ధైర్య సాక్షిగానూ నిలబడాలని మనకు గుర్తు చేస్తూ ఉన్నాయి. ఈ పరిస్థితులు. మిషనులు ప్రార్థనల్లో భాగస్వామ్యమైన మనం విడిపోతున్న నాటకీయ పరిణామాలకు పాక్షిక వీక్షకులుగా కాక, దేవుని విమోచనా కార్యంలో చురుకైన భాగస్వాములుగా ప్రతిస్పందించాలి. పత్రికా శీర్షికల ఆవల, దైవిక బాధ్యతతో ప్రార్థించడానికి, ప్రకటించడానికి, శాంతి దూతలుగా ఉండటానికైన ఆయన పిలుపు ఇది.

## స్పర్థా స్వభావాన్ని అర్థం చేసుకోవడం

బైబిల్‌లో కూడా యుద్ధం సంక్షోభాలు కనిపిస్తాయి. అయితే, భౌతికమైన యుద్ధాలకు మించిన లోతైన ఆత్మీయ సత్యాలను లేఖనాలు చూపిస్తాయి. యాకోబు 4:1- “మీలో యుద్ధములును పోరాటములును దేని నుండి కలుగుచున్నవి?” అని ప్రశ్నిస్తూ అంతరింద్రియాలు, వేళ్ళూనుకున్న పాపాన్ని, గర్వాన్ని వేలెత్తి చూపెడుతుంది. ఈ స్పృహలోనే నేటి యుద్ధ వాతావరణ పరిస్థితులు కనబడుతూ ఆత్మీయ అనిశ్చితిని ప్రతిబింబిస్తూ ఉన్నాయి. తద్వారా అంధకార రాజ్యం విధ్వంసాన్ని నాశనాన్ని కోరుతుందని తెలుస్తోంది.

కాల్పుల విరమణ ఒప్పందాలు తాత్కాలిక ఉపశమనాన్ని కల్పిస్తున్నప్పటికీ, బ్రద్దలైన దేశవాసుల హృదయానికి స్వస్థతను కలిగించడంలేదు. లేఖనాల ప్రకారం చూస్తే, యుద్ధం లేకుండా ఉండటం శాంతి కాదు - నీతి న్యాయాలు నిలిచి ఉంటూ, అట్టి యథాస్థితి కొనసాగటమే శాంతి. యిర్మియా- “సమాధానములేని సమయమున - సమాధానము సమాధానమని చెప్పుచు, నా ప్రజలకున్న గాయమును పై పైన మాత్రమే బాగుచేయుదురు.” యిర్మియా 6:14లో కోపిస్తుంటాడు.

నిజమైన శాంతి సమాధానాలు, దేవునితో మన బంధాల్ని పునరుద్ధరించుకున్నప్పుడు మాత్రమే ఏర్పడతాయి. ఈ నిరీక్షణా సందేశంలో ఇమిడి ఉన్న విశ్వాసులమైన మనం, ప్రతీ పరిస్థితిలో మరిముఖ్యంగా యుద్ధ వాతావరణంలో సైతం ఈ సువర్తమానాన్ని ప్రకటించడానికి నిర్దేశించబడ్డాం.

## మిషను మరియు ప్రార్థనకు లేఖన నిబంధన

చరిత్ర అంతటిలో తమ దేశ ప్రజల పక్షంగా వేడుకునే వారి కోసం దేవుడు వెతుకుతూ ఉన్నాడు. యెహెజ్కేలు 22:30 లో- “నేను దేశమును పాడుచేయకుండునట్లు ప్రాకారమును దిట్టపరచుటకును, బద్దలైన సందులలో నిలుచుటకును, తగినవాడెవడని నేను ఎంత విచారించినను ఒకడైనను కనబడలేదు” అని దేవుడు అంటున్నారు. నెమ్మది లేని కాలంలో సంఘం వెనుతిరుగక ఆత్మీయ అధికారంతో, బద్ధలైన సందులలో నిలబడాలి. యేసు సైతం యెరుషలేముకు చేరుకున్నప్పుడు- “నీవును ఈ నీ దినమందైనను సమాధానసంబంధమైన సంగతుల ను తెలిసికొనినయెడల నీకెంతో మేలు” అని లూకా 19:42లో విలపించారు. ఆయన కన్నీరు, పట్టణాలు మరియు దేశాలు నిజమైన శాంతి సమాధాన మార్గాన్ని గుర్తించాలనే దైవిక ఆశను బయలుపరుస్తున్నాయి.

అలాగే కొండమీద ప్రసంగంలో యేసు- “సమాధానపరచు వారు ధన్యులు; వారు దేవుని కుమారులనబడుదురు”

(మత్తయి 5:9) అని ప్రకటించారు. సమాధానపరచు వారి పాత్ర పరోక్షమైనది కాదు, అది బద్దలైన సందులలో - దయతో, జ్ఞానంతో, దైవిక రాజ్య విలువలతో ప్రవేశించేది.

## విపత్తుల మధ్య మిషన్

యుద్ధ వాతావరణం నిండిన ప్రాంతాలలో సువార్త ప్రకటన మరింత ప్రాముఖ్యతను సంతరించుకుంటుంది. భౌతిక విధ్వంసం, మానసిక - ఆత్మీయ కృంగుబాటుకు తెర లేపుతుంది. స్థిరమైన సమాధానాన్ని వెతికే వారికి భయాందోళనలు, స్థానభ్రంశాలు, నష్టాలు ఎదురవుతాయి. ఇటువంటి పరిస్థితుల్లోనే మిషన్ తనదైన పొంతనతో వ్యవహరించడం ఎంతో ముఖ్యం. తండ్రితో తెగిపోయిన బంధాన్ని పునరుద్ధరించడానికి యేసు వచ్చారు అన్నదే సత్యానికి, నిరంతరం నిలిచి ఉండే శాంతికి పునాది - అదే క్రీస్తు సందేశం.

ఎంతో సున్నితమైన, చంచల పరిస్థితుల్లోనైనా సువార్త అందని వారికి, అణగదొక్కబడిన వారి కొరకు నిలబడడాన్ని కొనసాగిస్తుంది ఎఫ్ఎంపిబి. మన నిబద్ధత చెక్కుచెదరి నది- నిరీక్షణను రేకెత్తించడానికి, సిలువ వేయబడి, లేచిన క్రీస్తును ప్రచురించడానికి మరియు అవసరమైన సమాజాలకు దయ, జాలి, సేవ, స్వస్థతలను అందించాల న్నదే ఈ మన నిబద్ధత.

## యుద్ధ వాతావరణంలో దైవిక కాపుదల

యుద్ధ వాతావరణం నెలకొని ఉన్న జమ్మూ కాశ్మీర్, పంజాబ్ వంటి రాష్ట్రాల్లో పరిచర్య చేస్తున్న మన మిషనరీలు, స్థానిక సువార్తికులు, విశ్వాసులను తన దయగల హస్తాలతో కాపాడి సంరక్షిస్తున్న మన దేవునికి హృదయపూర్వక కృతజ్ఞతాస్తుతులు చెల్లిస్తున్నాం. సంక్లిష్టమైన డోలాయమాన పరిస్థితులు నెలకొని ఉన్నప్పటికీ ధైర్య సాహసాలు, కృప, అచంచల విశ్వాసాలతో తాము అందుకున్న పిలుపు నిమిత్తం వారు ఆయా మిషన్ ఫీల్డ్‌లలోనే వీళ్లానుకుని ఉండిపోయారు.

యుద్ధ వాతావరణ పరిస్థితుల్లో చిక్కుకొనిపోయిన స్థానిక ప్రజలకు తమ ప్రార్థన, సహవాసం, ప్రోత్సాహం వంటి సహాయ సహకారాలు అందిస్తున్న వారి ఘనమీయమైన సాక్ష్యం క్రీస్తు ప్రేమకు నిదర్శనంగా నిలిచిపోతుంది. వారు చేస్తున్న ప్రతీ ప్రార్థనా విజ్ఞాపన, వినిపిస్తున్న ప్రతీ వాక్య సందేశం, కనపరుస్తున్న దయాజాలులు సువార్తీకరణ సూత్రాలను క్రియా పూర్వకంగా మూర్తీభవిస్తున్నాయి.

కీర్తనాకారుడు- "కీర్తన 91:4: లో- "ఆయన తన రెక్కలతో నిన్ను కప్పును. ఆయన రెక్కల క్రింద నీకు ఆశ్రయము కలుగును" అన్నట్లు వారి జీవితాలు ప్రచుర పరుస్తున్నాయి. ఆయా వ్యూహాత్మక మిషన్ ఫీల్డ్‌లలో జీవిస్తూ, పరిచర్య చేస్తూ ప్రభువు కొరకు నిలబడి ఉన్న మిషనరీలు, పరిచర్యా బృంద సభ్యులందరి కొరకు వాగ్దానాలు ఎత్తిపట్టి ప్రార్థించాలని కోరుతున్నాం

## నిరీక్షణా దర్శనం

మనం ఎదుర్కొంటున్న సవాళ్లు గొప్పవైనప్పటికీ, మన నిరీక్షణ మరింత గొప్పది. రాబోవుతున్న వాటి గురించి ప్రకటన 21 ఈ విధంగా తెలియజేస్తోంది. ప్రకటన 21:4- "ఆయన వారి కన్నుల ప్రతి భాష్పబిందువును తుడిచివేయును, మరణము ఇక ఉండదు, దుఃఖమైనను ఏడ్పైనను వేదనయైనను ఇక ఉండదు". ఇదేదో అభూత కల్పన కాదు. ప్రతీ దినం, ప్రతీ ఫీల్డ్‌లోనూ పనివారిగా, క్రీస్తు ప్రతినిధులుగా ఈ సత్యం కోసమే పరిశ్రమిస్తున్నాం. అలాగే నెహెమ్యా మరియు అతనితోపాటు నిర్మాణంలో భాగస్వాములైన వారి వలె మనం కూడా దైవ రాజ్య నిర్మాణం కోసం తాపీలను, కత్తులను ఒకేసారి చేత బూనాలి, ప్రార్థనలోనూ పోరాడాలి. ఎందుకంటే మంచి చేయడంలో మనం ఎప్పుడూ అలసి విసిగిపోకూడదు. అందుకు కారణం, తగిన సమయంలో మనం పంటను కోసేవారుగా ఉంటాం (గలతీ 6: 9).

ప్రియ ప్రార్థనా భాగస్వాములారా, ఈ క్షణం ఎంతో అత్యావశ్యకమైనది. మన దేవుడైతే సార్వభౌమాధికారిగా ఉంటున్నారు. యుద్ధం పెళ్లుబికుతూ ఉంటుండగా, శాంతి చంచలమైనదిగా కనపడుతోంది. కోట గోడలపై నిలబడి జాగరుకతతో చూసే సైనికుల వలె- విశ్వాసంతో ప్రార్థిద్దాం, ధైర్యంగా దైవ సాక్షులుగా ఉందాం. అచంచల మైన నిరీక్షణతో జీవిద్దాం. బద్దలైన బండ సందులలో నిలబడే సమయం ఇదే. యేసుక్రీస్తు వారి ద్వారా శాంతి సందేశం ప్రకటించే సమయం కూడా ఇదే. కారు చీకటిలో వెలుగును వెదజల్లడానికి విశ్వాసం ఉంచవల సిన సమయం ఇదే. ప్రతీ బలమైన కోట పడిపోవునట్లు, ప్రతీ గాయపడిన హృదయం స్వస్థత పొందునట్లు, మన దేశంలోని ప్రతి మూల యేసుక్రీస్తే ప్రభువు అని నినదించునట్లు మనమందరం కలిసి పరిశ్రమిద్దాం.

**జూన్ నెలకైన దృష్టి కోణం:** నియోగించడం, సన్నద్ధం చేయడం, మిషన్ విస్తరణ.

ఈ నెలలో ఎఫ్ఎంపిబి అత్యవసరమైన మరియు సువార్తికరణలో నిరీక్షణా అంశాలను ప్రతిబింబిస్తూ, ముఖ్యమైన అంశాలపై చొరవ తీసుకుంటూ ముందుకు కొనసాగబోతోంది:

జూన్ 6-7 తారీఖులలో కొత్త మిషనరీలకై ఇంటర్వ్యూలు నిర్వహించబోతున్నాం. తద్వారా సువార్త చేరని ప్రాంతాలకు కోత వారిని పంపించే ముఖ్య విస్తరణా ప్రక్రియ కొనసాగబోతుంది. ఈ ఇంటర్వ్యూలకు విచ్చేసే అభ్యర్థులను దేవుడు తన పిలుపుతో నిశ్చయపరుస్తూ, వారికి స్పష్టతను ఇస్తూ, నశించిపోతున్న వారి పట్ల వారిలో భారాన్ని నింపునట్లు ప్రార్థించగలరు.

జూన్ 9వ తారీఖున, మన పథనిర్దేశకులు కన్నీటితో విత్తనాలు నాటి, విస్తరింపచేసిన ఎఫ్ఎంపిబి ఘనమైన వారసత్వ, త్యాగ సంపదలకు చిహ్నమైన పెరియామల్లై దినోత్సవాన్ని వేడుకగా నిర్వహించబోతున్నాం. విధేయత, త్యాగం, ప్రార్థనలతో చేసిన చిరు ప్రారంభాన్ని దేవుడు గొప్ప ఉద్యమంగా మారుస్తారు అనేందుకు మన ఈ అణకువ గలిగిన చారిత్రాత్మక వేర్లు చిహ్నంగా నిలుస్తాయి.

జూన్ 23- 29 తారీకుల మధ్య, కేంద్ర జోన్ల సందర్శన, ఫీల్డ్ కార్యక్రమాలు అదనంగా నిర్వహించబడతాయి.

మన మిషనరీలు నాయకుల మధ్య మన దర్శనాన్ని పంచుకుంటూ, ప్రోత్సహించుకుంటూ, నిర్ధారణలు చేసుకునే కీలక సమయమిది మేము కలిసే ప్రతి వ్యక్తితో జరిగే సంభాషణ, క్రియలు మన ముందున్న పనిని సరి కొత్త శక్తితో, స్పష్టతతో జరిగించులాగున ప్రార్థించగలరు.

మన మిషనరీల కుటుంబాల్లో, కొంతమంది తమ కుటుంబ సభ్యులను కోల్పోయారు, మరి కొంతమంది రోడ్డు ప్రమాదాల బారినపడ్డారు లేక ఆరోగ్య సంబంధిత సవాళ్లను ఎదుర్కొంటున్నారు. అలాగే- వ్యక్తిగత కష్టనష్టాలు, అనారోగ్య పరిస్థితులు, శ్రమలు పొందుతున్న మన మిషనరీలు, ఇతర సభ్యుల కొరకు ప్రార్థించడం మరవకండి.

"యెహోవా తన ప్రజలకు బలము ననుగ్రహించును. యెహోవా తన ప్రజలకు సమాధానము కలుగజేసి వారి నాశీర్వదించును" (కీర్తన 11:11)

క్రీస్తులో విశ్వాస పాత్రుడు



**రెవ. విజయ్ ప్రసన్న ఐజాక్**


## FINANCE DEPARTMENT

**FMPB Bank Account details for sending the offering through online transaction**




A/c Name: **FRIENDS MISSIONARY PRAYER BAND**

**ICICI** - A/c No. 602701216912 - IFS Code ICIC0006027 - Branch: Anna Nagar

**ICICI Bank UPI ID: fmpb@icici**

**SBI** - A/c No. 10402752621 - IFS Code SBIN0000987 - Branch: Ambattur

**Indian Bank** - A/c No. 406157474 - IFS Code IDIB000A599 - Branch: Vijayalakshmipuram, Ambattur

Kindly contact us: **finance@fmpb.org, WhatsApp: 7904648270**

## QR Code
**facilities to send your offertory**

**Kindly avail the BARCODE facility also to send your offertory to the ministries of FMPB.**

# విశ్వాసం



క్రైస్తవ విశ్వాసం త్రిత్వమైన దేవుని అంగీకరించటం, బైబిల్, దైవ ప్రేరిత ప్రామాణిక వాక్యమని నమ్మటం అనే ప్రాథమిక విశ్వాసం చుట్టూ పెన వేసుకుని ఉంది.

### 1. విశ్వాసమంటే దేవుని ఉనికి, ఆయన గుణ లక్షణాల పై నమ్మిక

దేవుని యొద్దకు వచ్చువాడు ఆయన ఉన్నాడనియు తన్ను వెదుకు వారికి ఫలము దయచేయువాడనియు నమ్మవలెను (హెబ్రీ 11:6). విశ్వసించడం వలననే మనం ఆయన అధికారాన్ని, శక్తిని, ఉనికిని అర్థం చేసుకోగలం. మనం మన వ్యక్తిగత అనుభవాలు, దైవ వాక్యం, దైవ వర్తమానాల ద్వారా జీవం గల దేవుని ఉనికిని అర్థం చేసుకోగలం.

విశ్వాసం ద్వారానే మనం దేవుని వైఖరిని అర్థం చేసుకోగలం, గ్రహించగలం. దేవునికి తన సృష్టి అంతటి పై అపరిమితమైన శక్తి, సార్వభౌమాధికారాలు ఉన్నాయి. దేవుడు అన్నివేళలా అన్నిచోట్లా ఉండువాడు. మానవజాతితో సంబంధం కలిగి ఉండటానికై దేవుడు ప్రేమ అనే ప్రాథమిక బంధాన్ని ఏర్పాటు చేశారు. దేవుడు, ఏమాత్రం పాపం లేని పరిపూర్ణ పరిశుద్ధుడు. దేవునిలో– నీతి న్యాయాలు, మంచితనం వంటి అనేక గుణ లక్షణాలను కూడా మనం అనుభవించగలం. దేవునికి దగ్గరై, మన జీవితాల్లో ఆయన ఉనికిని, ఆయన గుణ లక్షణ వైఖరులను అనుభవిద్దాం!

### 2. విశ్వాసమంటే దేవునిపై, ఆయన వాగ్ధానాలపై ఉంచే సంపూర్ణ నమ్మిక.

ఒకసారి ఒక వ్యక్తి ఒక కొండ కొన నుండి మరొక కొండ కొన మధ్య లోయపై కట్టిన బిగుతైన తాడుపై ఒక బొంగు సహాయ సంతులనంతో నడవడం ప్రారంభించాడు. ఆ సమయంలో అతని భుజాలపై అతని కొడుకు కూడా ఉన్నాడు. అతను క్షేమంగా ఆ కొండ చివరికి చేరిన వెంటనే ఈ తంతును ఊపిరిబిగ పట్టి చూస్తున్న ప్రజలందరూ ఈలలు, చప్పట్లతో అతన్ని ప్రోత్సహించారు. అప్పుడు అతను నా ఈ ప్రజ్ఞ పైన మీ అందరికీ నమ్మకం, భరోసా కలిగి ఉన్నారా? అని ప్రశ్నించాడు. అందుకు జన సమూహం అంతా, అవును అని బదిలిచ్చారు. అప్పుడు అతను, మీ చిన్నవారిలో ఒకరిని నా భుజాల పై కూర్చోబెట్టండి, నేను అతన్ని క్షేమంగా అటు పక్కకు చేరుస్తాను అని అన్నాడు. దానికి అవాక్కైన ప్రజలు తమ పిల్లల్ని ఇవ్వడానికి ఏమాత్రం ముందుకు రాలేదు. అక్కడున్న వారందరికీ ఆ వ్యక్తి క్షేమంగా తమ పిల్లవాడిని అటుపక్క చేరవేసే సామర్థ్యం గురించి తెలుసు. అయితే, ఆ వ్యక్తిపై ఉన్న భరోసాని, నమ్మకాన్ని వ్యక్తిగతంగా అనుభవించడానికి వారు ఏమాత్రం సిద్ధంగా లేరు. మనం కూడా దేవునిపై భరోసాని, నమ్మకాన్ని ఉంచక ఆందోళన, ఒత్తిడిలలో ఎల్లప్పుడూ పడిపోతాం. దేవుణ్ణి, ఆయన వాగ్దానాల్నీ

సంపూర్ణంగా నమ్ముదాం (సామెతలు 3:5,6).

### 3. క్రీస్తునందు విశ్వాసం, ఆయన కృప వలననే రక్షణ పొందగలం.

రక్షణ అంటే నిత్య నరకం నుండి రక్షించబడడం. దీనినే తరచుగా, పాపం మరియు దాని పర్యవసనాల నుండి విమోచన, మరి ముఖ్యంగా నిత్య శిక్ష లేక దేవుని నుండి వేరుపరచబడక తప్పించబడడం అని కూడా తరచుగా అంటూ ఉంటాం. రక్షణ పొందడానికి నాలుగు మెట్లున్నాయి.

అ) రక్షకుడైన యేసుక్రీస్తు యందు విశ్వాసముంచి, పాపాల్ని ఒప్పుకోవాలి (రోమా10:10)

ఆ) మన పాప స్వభావాన్ని గుర్తించాలి.

ఇ) పాప పశ్చాత్తాపం కలిగి ఉండాలి. ఎవరైనా, తమ పాప స్వభావాన్ని గుర్తుంచి అందుకై పశ్చాత్తాపం నొంది దాన్ని ఒప్పుకుంటే, అదే పాప పశ్చాత్తాపానికైనా ముఖ్యమైన అడుగు. ఇటువంటి పాప పశ్చాతాపం రక్షణకు దారి తీస్తుంది ( 2 కోరింథీ 7:10)

ఈ) క్రైస్తవ విశ్వాస జీవితం, ఎల్లప్పుడూ ఒక జీవన శైలి గానే వివరించబడింది (2 కొరింథీ 5:7). విశ్వాసమంటే మాటల కంటే మిన్నయైనది. అది మన జీవన శైలిలోని క్రియల ద్వారా వ్యక్తీకరించబడుతుంది (యాకోబు 2:14).

### 4. త్యాగభరిత సేవ, విశ్వాసాన్ని ఇనుమడింప చేస్తుంది.

తమ విశ్వాసాన్ని వృద్ధి పొందించమన్న శిష్యుల అభ్యర్థనకు (లూకా 17: 5-10) యేసు, ఆవగింజంత విశ్వాసం గొప్ప కార్యాలు చేయగలదని బోధిస్తూ, విధేయత సేవలు గొప్ప కార్యాలు కంటే మిక్కిలి ఉన్నతమైనవని నొక్కి వక్కాణించారు. అక్కడ ఒక సేవకుని గురించి ఉపమానం కూడా తెలిపారు. విశ్వాసమంటే తనకు ఇవ్వబడిన విధిని సంపూర్ణంగా చేయడం మరియు తాను చేస్తున్న పనికి ఎటువంటి గుర్తింపు లేక బహుమానం ఆశించకుండా ఉండడం. అటువంటి సేవా విధి, అనేకులకు దేవుని ప్రేమ, శక్తి గురించి సాక్ష్యంగా నిలుస్తుంది.

### 5. విశ్వాస పరీక్ష

దేవుడు కొన్నిసార్లు ఒక వ్యక్తి యొక్క విశ్వాసాన్ని, అతని విశ్వాస లోతును, విశ్వాసం నిబద్ధతను బయల పరచడానికై పరీక్షించవచ్చు. తన పట్ల కనానీయురాలైన స్త్రీకి ఉన్న నిశ్చలమైన విశ్వాసాన్ని దేవుడు పరీక్షకు గురి చేశారు (మత్తయి 15:21- 28). మొదటిగా, దేవుడు ఆమె అభ్యర్థనను తిరస్కరించారు. రెండోదిగా, తాను ఇశ్రాయేలీయుల కోసం మాత్రమే పంపబడ్డానని చెప్తూ ఆమె అభ్యర్థనను నిరాకరించారు. మూడవదిగా, భోజనం బల్ల మీద రొట్టెలు తన పిల్లలకు మాత్రమేనని, కుక్క పిల్లలకు కాదని తెలియజేస్తూ తాను యూదు ప్రజల కొరకు మాత్రమే పరిమితమనీ అన్యుల కొరకు కాదనే ఉపమానాన్ని చెప్తూ ఆమె అభ్యర్థనను నిరాకరించారు.

ఇంతగా నిరాకరించబడుతున్నప్పటికీ ఆ కనానీయురాలు మొండిగా, నిరంతరం వేడుకుంటూనే ఉంది. ఎందుకంటే, యేసు మాత్రమే తన సమస్యకు పరిష్కారం ఇవ్వగలరని ఆమెకు తెలుసు కాబట్టి. ఇటువంటి విశ్వాసం అనేక పరీక్షలను అధిగమించడానికి మనకు సహాయపడుతుంది. యోబు, సాతాను ద్వారా పరీక్షించబడ్డాడు. అబ్రహాం, దేవుని ద్వారా పరీక్షించబడ్డాడు. శిష్యులు, గాలి తుఫాను ద్వారా పరీక్షించబడ్డారు. మనం కూడా దేవుని ద్వారానో, సాతాను ద్వారానో లేక ప్రకృతి వైపరీత్యాలు మొదలైన వాటి ద్వారానో పరీక్షించబడుతూ ఉంటాం. అయితే త్రియేక దేవునిపై మనం ఉంచే స్థిరమైన విశ్వాసం ఈ పరీక్షల న్నిటినీ అధిగమించడానికి మనకు సహాయ పడుతుంది (1 పేతురు 1:6-7). పరీక్షలు, అడ్డుబండలు మన విశ్వాసాన్ని పెంపొందింపజేసి మనల్ని శుద్ధ సువర్ణం కంటే మిన్నగా మారుస్తాయి.

**- రెవ. అబ్రహాం థామస్**

మొబిలైజేషన్ ప్రాంతీయ కార్యదర్శి, కేరళ

# పెరియామలై దినోత్సవం 2025



పెరియామలై, ఇది కేవలం ఒక స్థలం పేరు కాదు. అది ఎఫ్ఎంపిబి జీవనాడికి, ఉద్దేశ్యాలకు, పితృపారంపర్య చిహ్నం. ఎఫ్ఎంపిబి వారి మొట్టమొదటి విత్తనాన్ని నాటటానికి దేవుడు ధర్మపురి జిల్లా, పెట్టముకిలాలం లోని పెరియామలై పర్వత ప్రాంతాన్ని పరిశుద్ధ స్థలంగా ఎంచుకున్నారు. ఆ ప్రాంతానికి ఉన్న ప్రాముఖ్యత విశిష్టతలను బట్టి దేవుడు ఆ ప్రాంతాన్ని ఎన్నుకోలేదు కానీ, అతి దీన, చిన్న ఆరంభాలను గొప్పవాటిగా తీర్చిదిద్దుతారు కాబట్టే ఈ ప్రాంతాన్ని ఎంచుకున్నారు. ఏ విధంగానైతే చిన్న ఆవగింజ పెరిగి పెద్ద వృక్షంగా మారుతుందో అదే విధంగా విధేయత అనే చిన్న క్రియ – ఎఫ్ఎంపిబి మిషను యొక్క మొట్టమొదటి ప్రయత్నం – దేశమంతటా విస్తృతంగా ఫలించింది.

గొప్ప విశ్వాసంతో ఎంతోమంది దైవ సేవకుల కన్నీటి ప్రార్థనలతోనూ, త్యాగాలతోనూ అవిశ్రాంతికర పరిశ్రమతోను పెరియామలై అనే చిన్న మొక్క నేడు గొప్ప వృక్షంగా మారి విస్తృతంగా, బలంగా, జీవాన్నిస్తూ ఉంది. మహావృక్షం, శాఖలుగా విస్తరించినట్లే మన మిషను కూడా అనేక రాష్ట్రాలకు, విభిన్న సంస్కృతులకు విస్తరించి యేసుక్రీస్తు వారి ప్రేమలో ప్రతి కాలంలోనూ ఫలిస్తూ, లక్షలాది మందికి ఆశ్రయం కల్పిస్తూ ఉంది. పెరియామలై, మన మొట్టమొదటి ఫీల్డ్ మాత్రమే కాక మన ఆత్మీయ పునాది కూడా. దేవుని హస్తాల ద్వారా నడిపించబడే ప్రతీ చిన్న ప్రారంభం– గొప్ప ఫలితాల్ని అందిస్తాయి అనడానికి పెరియామలై గొప్ప సాక్ష్యంగా నిలుస్తూ ఉంది.

పెట్టముఖిలాలం లోని పెరియామలై మన ఉద్యమానికి పుట్టుగడ్డ – మన మొట్టమొదటి మిషను ఫీల్డ్. ఇక్కడ ప్రారంభమైన పరిచర్యని దేవుడు గత 50 సంవత్సరాలుగా తన విశ్వసనీయతతో నడిపిస్తూ పెంచి పెద్దది చేశారు. ఈ దైవీక పరిచర్యలో అసంఖ్యాకమైన విధానాలతో, అనేకమంది వ్యక్తులు విశ్వాస్యతతో పాల్గొన్నారు, ప్రతీ ఒక్కరూ దైవరాజ్య విస్తరణలో విలక్షణమైన పాత్ర నిర్వహించారు. వారి విధేయత నిబద్ధత కారణంగా సాధ్యమైన సమృద్ధి వైపుకు ఒకసారి వెనక్కి తిరిగి చూసుకుంటే, మన హృదయాలు సంతోషంతో నిండిపోతాయి.

ఈ దర్శన స్థలంలో మొట్టమొదటి మిషనరీలుగా ఎంతో విశ్వాసంతో పరిచర్య చేసిన శ్రీ హిల్టన్ – శ్రీమతి పద్మగార్లను బట్టి దేవుని స్తుతిస్తున్నాం. విధేయతతో వారు వేసిన మొదటి అడుగులే తర్వాత తరాల వారికి పునాదులు వేశాయి. వారి ప్రేమ, అణకువ, త్యాగాలు ఈ ఆత్మీయ దర్శనక్షేత్ర ప్రాంతంలో జ్వాలగా రగిలి, అనేకుల జీవితాలలో ఆరని మంటలు రగలించాయి.

దైవ పరిచర్య కొరకు తమ సుఖ- సౌఖ్యాలను, విద్య, ఆదాయ వనరులను, యవ్వన కాలాల్ని దేవునికై త్యజించి దైవరాజ్య విస్తరణ నిర్మాణంలో తమ తలాంతులు ఎంతో సంతోషంగా సమర్పించిన మన అనుభవీయ మాజీ మిషనరీలను, వారి కుటుంబాలను తలుస్తూ వారిని బట్టి దేవుని స్తుతిస్తూ, వారికి ధన్యవాదాలు తెలియజేస్తున్నాం. వారి అడుగుజాడలే వారసత్వ సంపదగా తర్వాతి తరాలకు మార్గదర్శకమయ్యాయి.

అలాగే, మీరు వెళ్లి మిషను ఫీల్డ్‌లలో దైవ పరిచర్య చేయండి మేము మిమ్మల్ని మా ప్రార్థనలో ఎత్తి పట్టుకుంటాం అని అంటూ - త్యాగం, నిబంధన, నిబద్ధతలతో మరియు గొప్ప విశ్వాసంతో తమ ప్రార్థన, సహాయ సహకారాలు అందించిన ప్రార్థనా బృంద నాయకులు మరియు ఇతర సహకారాలకు కూడా మా హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నాం. ఎందుకంటే, దక్షిణ భారతదేశంలో దైవరాజ్య విస్తరణకై తమ ఎడతెగని, విశ్వాసభరితమైన ప్రార్థనలతో ప్రాముఖ్యమైన పాత్ర పోషించిన ఈ దాగి ఉన్న వీరుల పాత్ర అసమానమైంది.

పెరియామలై- ఇరులార్, లింగాయత్, ఆది ద్రవిడ, అరుంధతియార్, వన్నియార్, గౌండర్ వంటి విభిన్న జాతుల ప్రజలకు నివాస స్థలం. 1967 కి ముందు ఈ ప్రాంతంలో అనేకమంది యేసుక్రీస్తు వారి పేరును సైతం విని ఉండలేదు .అయితే, దేవుడు తన సార్వభౌమాధికార కృపలో ఇక్కడి గ్రామస్తుల హృదయాలను తెరిచి, వారు శాంతి సువార్తను వినేందుకు ఒక మార్గాన్ని సిద్ధం చేశారు.

## మొట్టమొదటి మిషను ఫలాలు



### శ్రీ రామన్ (స్టీఫెన్) ప్రప్రథమ మిషన్ ఫలం

మొదట్లో వీరు మిషనరీలను బహుగా వ్యతిరేకించేవారు. ఆ ప్రాంతంలో వర్షలేమి కారణం మిషనరీలేనని తలుస్తూ, మరొక ఇద్దరితో కలిసి మిషనరీలు నివసిస్తున్న పూరింటిని దగ్ధం చేయాలనుకున్నారు. అయితే ఆ రోజు రాత్రి విస్తారమైన వర్షం పడటంతో- వారి ప్రయత్నం విఫలమైంది. ఈ అద్భుత క్రియతో కనువిప్పు పొందిన అతను మరుసటి ఉదయం మన మిషనరీల వద్దకు వచ్చి, మిమ్మల్ని రక్షించింది మీ దేవుడేనా? అని ప్రశ్నించారు. శ్రీమతి పద్మగారు, సిలువ వేయబడిన క్రీస్తు చిత్రం సహాయంతో అందించిన సువార్త ద్వారా చలించి పోయిన అతని హృదయం - క్రీస్తును అంగీకరించింది, అతను తన వద్ద ఉన్న సిగరెట్లు, బీడీలను విసిరేసి తన జీవితాన్ని క్రీస్తుకు సమర్పించుకున్నాడు. ఆ విధంగా రామన్, స్టీఫెన్ అయ్యాడు.



### శ్రీ జాన్ అల్లిముత్తు

దారంత హళ్లి పోస్టుమాస్టరైన ఈయన, స్టీఫెన్ గారి స్నేహితుడు. పెట్టముకిలాళంలో సంభవించిన అగ్ని ప్రమాదం వలన 50 గృహాలు కాలిపోగా, దాని అంచనా కోసం ఆయన అక్కడికి వచ్చారు. అక్కడ ఆయన హిల్టన్ ఆన్నన్, పద్మ అక్కలను కలుసుకుని

ఆ మిషనరీ  దంపతులతో కొంతసమయం గడిపారు. ఆయన వీరి ద్వారా సువార్తను వినగా, ఆయనకు ఒక కొత్త నిబంధన ఇవ్వబడింది. 2 సంవత్సరాల తర్వాత అంటే, 1969లో ఆయన డానిష్ పేటలో నిర్వహించబడుతున్న ఒక కూడికలో క్రీస్తుని బహిరంగంగా అంగీకరించాడు.

**శ్రీ విక్టర్ రామలింగం**



1967 సంవత్సరంలో వీరు ఉలగనల్లి గ్రామంలో హెడ్మాస్టర్ గా బాధ్యతలు నిర్వహిస్తూ ఉండేవారు. వీరికి అల్లిముత్తు గారితో పరిచయం ఉండేది. పెట్టముకిలాలంలో జరిగిన అగ్ని ప్రమాద అంచనా కోసం వీరు కూడా అల్లిముత్తు గారితో కలిసి వచ్చారు. అక్కడ పెద్ద వర్షం వచ్చినప్పుడు, మన మిషనరీ దంపతులు యెహోవా- యీరే అనే తమ చిన్న పూరింట్లోకి వీరిని ఆహ్వానించి, వీరికి- దుస్తులు, ఆహారంతో పాటు సువార్తనూ అందించారు. వారి దయాగుణం, క్రీస్తు సువార్త శక్తి చేత, స్పృశించబడిన విక్టర్ గారు పెరియామలైలో క్రీస్తును అంగీకరించిన మొట్టమొదటి వ్యక్తి అయ్యారు. ఆ తర్వాత ఆయనతోపాటు ఆయన కుటుంబంలోని 25 మంది సైతం క్రీస్తు విశ్వాసంలోకి వచ్చారు.

## సువార్త

పెట్టముకిలాలం నుండి శ్రీ ఎబెన్ అజరియ, శ్రీ విజయ్ కుమార్ ల ద్వారా మరాండహళ్లి మైదానాలకు సువార్త విస్తరించింది. ఆ తరువాత శ్రీమతి శ్రీ ధర్మమణి గారి ద్వారా ఇరుతుకొట్టయ్ కు చేరి ఎంతో ఫలభరితమైంది. అక్కడ, శ్రీ పేతురు మునియప్ప గారు మొట్టమొదటి స్థానిక దైవ సేవకులయ్యారు.

సంవత్సరాలు గడిచే కొద్దీ అనేకమంది మిషనరీలు, వారి కుటుంబాలు ధర్మపురి జిల్లా అంతా ఎంతో విశ్వసనీయతో పరిచర్య చేశాయి. నేడు ఆ ప్రాంతంలో నాలుగో తరం విశ్వాసులు దేవుని ఆరాధిస్తూ, దైవ పరిచర్యా ఫలాలైయున్నారు.

## ఈ మిషను ఫీల్డ్ నుండి-

- 27 మంది వ్యక్తులు సంపూర్ణ కాల పరిచారకులుగా భారతదేశమంతా పరిచర్య చేస్తున్నారు
- 55 మంది స్థానిక సువార్తికులుగా పరిచర్య చేస్తున్నారు.
- ఈ ప్రదేశం, ఇప్పుడు మూడు క్రియాశీల ప్రాంతాలుగా  విస్తరించింది.
- ఇక్కడి స్థానిక సంఘాలు, స్వయం ప్రతిపత్తిని సాధించి స్వీయ నిర్వహణను చేయగలుగుతున్నాయి
- ఇక్కడి విశ్వాసులందరూ ఎంతో చురుకుగా తమ ప్రార్ధన, ఇతర వనరుల తో పరిచర్యకు సహాయ సహకారాలు అందిస్తున్నారు.

## దర్శన విశ్వాసాలతో ముందుకు చూద్దాం

- మిషనైతే  ముందు కొనసాగుతూనే ఉంటుంది. ఆయా మిషన్ ఫీల్డ్‌లలోని బృంద సభ్యులు 2030 సంవత్సరాంతానికి నిర్దేశించుకున్న  అంశాలకై ప్రార్థించగలరు.
- 4,40,000 మందికి సువార్త అందించుటకు

- 880 కొత్త గ్రామాలను సువార్తతో చేరుటకు
- 88 ఆరాధనా బృందాలు ఏర్పరచుటకు
- 44 చర్చిలను కట్టుటకు
- 4,400 మంది విశ్వాసులకు శిక్షణ ఇచ్చి, వారిని సంఘంలో భాగస్వాములను చేయుటకు.

"కార్యములు అల్పములైయున్న కాలమును తృణీకరించిన వాడెవడు? లోకమంతటను సంచారముచేయు యెహోవా-యొక్క యేడు నేత్రములు జెరుబ్బాబెలు చేతిలో గుండు నూలుండుట చూచి సంతోషించును." జెకర్యా 4:10

## గుర్తుంచుకోదగ్గ శుభదినం సంతోషించదగ్గ వారసత్వ దినోత్సవం

ఈ పెరియామల్లై దినోత్సవం నాడు, ఈ మన మొట్టమొదటి మిషను ఫీల్డ్‌లో ఎంతో పరిశ్రమించిన మన మిషనరీలు, వారి కుటుంబాలను బట్టి తలవంచి కృతజ్ఞతతో దేవుని, ఆరాధిద్దాం. వారు వారసత్వంగా అందించిన ప్రేమ, నిబద్ధతలే మన సంస్థను, దేశాన్ని ఎంతగానో ఆశీర్వదించాయి. దేవుని పిలుపుకు నిబద్ధత చూపుతూ విశ్వాసంతో పరిచర్య చేసి, కారు చీకటితో నిండిన అనేక గ్రామాలకు, హృదయాలకు వారు వెలుగునందించారు.

వారిని కేవలం మాటలతో కాక, వారు ప్రారంభించిన మిషనన్ కొనసాగిస్తూ వారిని గౌరవిద్దాం. ఈ మన పెరియామల్లై, దేవుని చిత్తానికి విధేయత చూపి సమర్పించిన హృదయాలకై దేవుడు ఏమేమి చేయగలడో అని చూపే పవిత్ర చిహ్నంగా నిలిచి ఉండును గాక!

సంకలనం


– **మెర్సి సెల్విన్,** సమాచార విభాగం

## వాగ్దానాన్ని నిలబెట్టుకునే దేవుడు

మహారాష్ట్రలోని ఇగత్పురి మిషను ఫీల్డ్‌లో నివసించే అనిత అనే విశ్వాసి, బాల్వాడిగా పిలవబడే ప్రాథమిక పాఠశాలలో పనిచేస్తూ ఉంటారు. ఆమె తన పాఠశాలకు వెళ్ళటానికి రోజూ తప్పనిసరిగా ఒక నదిని దాటవలసి వస్తుంది. వర్షాకాల సమయంలో ఆ నది పొంగిపొర్లి, ఆకస్మాత్తుగా వరదలను కూడా తీసుకువస్తుంది. ఒకరోజు ఆమె ఆ నదిని దాటడాన్ని ప్రారంభించినప్పుడు, నది నీటి ప్రవాహం కేవలం ఆమె పాదాల వరకు మాత్రమే ఉంది. అయితే ఆమె క్రమంగా, మెల్లగా దాటుతూ ఉన్నప్పుడు, నీటి ప్రవాహం అకస్మాత్తుగా ఆమె మోకాళ్లని దాటి నడుము పైకి వచ్చేసింది. ఆ విపత్కర పరిస్థితిలో, సహాయంకై ఆమె దేవుని ప్రార్థించింది. దేవుడు తన విశ్వాస్యతతో ఆమెను కాపాడుతూ, యెషయా 43:2 లో తాను చేసిన వాగ్దానాన్ని నిలబెట్టుకున్నారు. దేవుని నామానికే మహిమ కలుగును గాక!

# గోగాముఖ్ & ధకువా ఖానా






## ఫీల్డ్‌లు

భారతదేశ ఈశాన్య రాష్ట్రమైన అస్సాం, తూర్పు హిమాలయ పర్వతశ్రేణుల పాదాల చెంత ఉంటుంది. ఈ రాష్ట్రానికి ఉత్తరాన భూటాన్, దక్షిణాన బంగ్లాదేశ్ దేశాలు సరిహద్దులుగా ఉంటాయి. వీటితోపాటు భారతదేశ 'సెవెన్ సిస్టర్స్' గా పిలవబడే అరుణాచల్ ప్రదేశ్, మేఘాలయ, త్రిపుర, నాగాలాండ్, మణిపూర్, మిజోరం రాష్ట్రాలు సరిహద్దులుగా ఉంటాయి. అస్సాం రాష్ట్రంలో 35 జిల్లాలు ఉండగా, దిస్పూర్ దీని రాజధాని. భౌగోళికంగా అస్సాం రాష్ట్రం కొండలు, కోనలు లోయలతో నిండి ఉంటుంది. అస్సాం తూర్పు ప్రాంతాన్ని అస్సాం హిమాలయ అని అంటారు. మరియు ఇక్కడ, బరేలి పర్వతశ్రేణులతో పాటు అనేక చిన్నచిన్న కొండలు గుట్టలు కూడా ఉంటాయి. అస్సాం రాష్ట్రంలో బ్రహ్మపుత్రా నది సుమారుగా 650 నుండి 725 కిలోమీటర్ల పాటు ప్రవహిస్తుంది. బ్రహ్మపుత్ర నది యొక్క సారవంతమైన లోయలు ఇక్కడి వ్యవసాయం, తేయాకు పంటలకు ఎంతో సానుకూలమైన ప్రదేశాలు. అస్సాం భౌగోళిక స్థితి ఈ రాష్ట్ర ప్రకృతి సౌందర్యానికి ఆయువుపట్టుగా నిలుస్తుంది .

గోగాముక్ & ధకువ ఖానా మిషను ఫీల్డ్‌లు అస్సాం రాష్ట్ర ధేమాజీ, లకింపూర్ జిల్లాలలో విస్తరించి, బ్రహ్మపుత్ర నదీ ప్రాంతానికి అతి సమీపంలో ఉంటాయి. ఈ ప్రాంత ప్రజల ముఖ్య జీవనోపాదులు- వ్యవసాయం, చేపల వేట. ఈ ప్రాంతం లో విస్తారమైన వర్షాలు కురుస్తాయి కాబట్టి, ఇక్కడ ప్రజలు పెంకుటింటిని పోలిన భవంతులలో నివసిస్తారు. ప్రతీ సంవత్సరం ఈ ప్రాంతంలో 2 లేక 3 విపరీతమైన వరదలు సంభవిస్తాయి.

ఈశాన్య రాష్ట్ర రెండవ అతి పెద్ద తెగయైనన మిషింగ్ తెగవారు, గోగాముక్ ధకువ ఖాన మిషన్ ఫీల్డ్‌ల పరిధిలోనే అతి ఎక్కువగా నివసిస్తారు. గతంలో వీరిని 'మిరి' తెగ అని పిలిచేపించేవారు. ఇప్పుడు అధికారికంగా మిషంగ్ తెగ అని పిలుస్తున్నారు. వీరు బ్రహ్మపుత్ర నది పరివాహక ప్రాంతాల్లో నివసిస్తున్నారు కాబట్టి వీరిని "నదీ ప్రజానీకం", మన భాషలో "గంగపుత్రులు" అని పిలుస్తారు.



ప్రకృతి ఆరాధికులైన మిషింగ్ ప్రజలు వివిధ రకాలైన సంస్కృతి సాంప్రదాయలు, ఆచార వ్యవహారాలను పాటిస్తూ ఉంటారు. వారి ఆరాధన, విశ్వాసం అంతా దోన్యీ-సూర్యుని మరియు పోలో-చంద్రుని కేంద్రంగా ఉంటుంది. అంతేకాదు వీరు తమ పితరుల ఆత్మలను, నక్షత్రాలను, ప్రకృతిలో సంభవించే ఉరుములు, మెరుపులు కూడా ఆరాధిస్తారు.



ఉదాహరణకు అలీ- అయై- లిగాంగ్ అనే పండుగను విత్తనాలను విత్తే సమయంలో జరుపుకుని తద్వారా మంచి పంటలకై సూర్యుని ఆరాధిస్తారు.

ఎఫ్ఎంపిబి వారు 2019 వ సంవత్సరంలో తమ పరిచర్యను ఇక్కడ ప్రారంభించారు. అయితే అంతకుముందే కవిత, అఖిల అనే మన మిషనరీలు గోపూర్ ప్రాంతంలో సువార్త విత్తనాలు నాటి ఉన్నారు. గోపూర్ పరిచర్యలో మొట్టమొదటి ఫలాలలో ఒకరైన కుమారి రింగు కుత్తం, మన మొట్టమొదటి విశ్వాసి స్థానిక సువార్తికుడైన మిలన్ కుత్తం గారి కుమార్తె. ఆమె 2006లో రక్షించబడింది. అయితే రింగు, క్రైస్తవేతర కుటుంబానికి చెందిన గోగాముఖ్ వాస్తవ్యుడిని వివాహం చేసుకుంది. ఆమె అత్తింటి వారు తమ ధార్మిక ఆచారాలను పాటించమని ఆమెను బలవంతం చేసేవారు. ఆమె 10 సంవత్సరాల పాటు తన భర్త రక్షణార్థం ప్రార్థించింది. దేవుడు ఆమె ప్రార్థనలను ఆలకించగా,ఆమె భర్త 2019లో బాప్తిస్మం పొందారు. ఈ దంపతుల ఆహ్వానం మేరకే ఎఫ్ఎంపిబి వారు గోగాముఖ్ ప్రాంతంలో తమ పరిచర్యను ప్రారంభించడం జరిగింది.

ఇక్కడి పరిచర్య ఎంతో నెమ్మదిగా ప్రారంభమైనప్పటికీ, దేవుడు ఎన్నో అద్భుతాలు చేశారు. ఇక్కడికి దగ్గర్లోని కోసుతులి గ్రామంలో ఒక కొత్త సంఘం స్థాపించబడింది మరియు చుట్టుపక్కల ప్రాంతాల్లో ఎన్నో అద్భుతాలు జరిగాయి. శ్రీ లీల మీసాంగు గారికి కడుపులో నీటి తిత్తి నుండి, శ్రీమతి బిలేశ్వరి గారికి రక్త క్యాన్సర్ నుండి, మద్యపాన బానిసత్వం నుండి హేమ కాంతు గారికి, కిడ్నీ సమస్య నుండి మంజు గారికి స్వస్థతలు జరిగాయి. హతియా మోర గ్రామ మంగళ గారికి కడుపులో ప్రేగు పూత నుండి స్వస్థత కలగడంతో అక్కడ కూడా ఒక సహవాసం ప్రారంభమైంది.

గత 6 సంవత్సరాలలో 11 మంది ప్రభువును అంగీకరించారు. మొదటి 5 సంవత్సరాలలో 60 మంది విశ్వాసులవ్వగా, గత 5 సంవత్సరాలు 51 నూతన ఆత్మలు సంఘంలో చేరాయి. ప్రస్తుతం గోగామఖ్ ప్రాంతంలో నాలుగు సంఘాలు ఉన్నాయి. దేవుడు చేసిన అద్భుతాలను బట్టి ఆయనకే స్తోత్రాలు.

2022వ సంవత్సరంలో, ధకువ ఖానాలో కొత్త మిషను ఫీల్డ్‌ను ప్రారంభించడానికి దేవుడు సహాయం చేశారు. దేవుని మహా కృపతో, ముల్లేరియన్ ట్యూమర్ అనే ఒక రకపు క్యాన్సర్ నుండి శ్రీ దేవకాంత్ గారికి స్వస్థత కలిగింది. ఆయన ద్వారా అక్కడ ఒక చిన్న సహవాసం ప్రారంభమైంది. ఈ ఫీల్డ్‌లో దేవుడు మరిన్ని అద్భుతాలు చేస్తారని మేం విశ్వసిస్తున్నాం. ప్రస్తుతం మిషింగ్ తెగవారి మధ్య జరుగుతున్న పరిచర్య లకింపూర్ వరకూ విస్తరించింది. గోగాముఖ్ లో ఉన్న 250 గ్రామాలు, ధకువ కానాలో ఉన్న 162 గ్రామాల్లోని గ్రామస్తులలో, వచ్చే సంవత్సరం నాటికి 100 మందియైనా రక్షించబడాల నే దర్శనంతో ముందు కొనసాగుతున్నాం.

ఈ ప్రాంతంలో ఎదురవుతున్న ముఖ్యమైన సవాలు ఏమిటంటే, క్రైస్తవ్యాన్ని వీరు విదేశీ మతంగా భావిస్తూ, క్రైస్తవులని నిమ్న జాతి వారిగా భావిస్తూ ఉండటమే. అంతేకాదు ఇతర విశ్వాసాల్లోకి వెళితే సాంఘిక బహిష్కరణ భయం కూడా ఇక్కడ నెలకొని ఉంది. ఈ ప్రాంతంలో పరిచర్య సజావుగా కొనసాగునట్లు, తద్వారా అనేకమంది యేసే రక్షకుడని అంగీకరించునట్లు ప్రార్థించగలరు.

## ప్రార్థనాంశాలు

- బ్రహ్మపుత్రా నది, ఎన్‌హెచ్ పిసి డ్యామ్ ల కారణంగా వర్షాకాలంలో సంభవించే విపరీతమైన వరదల నుండి భద్రత కొరకు, కలుషిత నీటి వలన వచ్చే వ్యాధుల కొరకు. ఈ వరదల కారణంగా ఎంతగానో దెబ్బతినే వ్యవసాయం కొరకు, తద్వారా సంభవించే వలసల నిరోధం కొరకు. వరదలను నిరోధించడానికి ప్రభుత్వం వారు ఆనకట్టలు నిర్మిస్తున్నప్పటికీ ప్రయోజనం కనబడటం లేదు. ప్రజల ఆరోగ్యం కోసం ప్రభుత్వం వారి పనులు విజయవంతమవడం కోసం ప్రార్థించగలరు.

- మాదకద్రవ్యాల వినియోగం, మద్యపాన బానిసత్వం, సారాయి అలవాటుతో మానసిక రుగ్మతల బారినపడుతున్న వ్యక్తుల, ఆ వ్యక్తుల కుటుంబాల కొరకు ప్రార్థించగలరు.
- క్యాన్సర్, మెదడు వాపు వంటి వ్యాధులు తీవ్రంగా ఉండే ఈ ప్రాంత ప్రజల ఆరోగ్యం, రక్షణార్థం ప్రార్థించగలరు.
- క్రైస్తవేతరుల ద్వారా విశ్వాసుల కుటుంబాల్లో జరుగుతున్న ఆత్మీయ కల్తీ, విగ్రహారాధన, దురలవాట్లు తొలగిపోవుటకు.
- క్రైస్తవ ఆరాధనకు, సువార్త పరిచర్యకు అడ్డంకిగా ఉన్న క్రైస్తవ వ్యతిరేక శక్తుల కొరకు, వారు ప్రోత్సహిస్తున్న వంశపారంపర్య ఆరాధనల కొరకు, క్రైస్తవులకు వ్యతిరేకంగా యువ్వనస్థులను ప్రేరేపిస్తున్న మఠాల కొరకు ప్రార్థించగలరు.

# దోహ్నావూర్ లోని సంతోష విద్యాలయ సందర్శన





ఈ మధ్యకాలంలో నేను, సహో. జేమ్స్ ధర్మబాలన్ గారు, సంతోష విద్యాలయ ప్రధాన ఉపాధ్యాయులు గారితో మరియు మన స్కూల్ బోర్డు చైర్మన్ గారితో కలిసి సంతోష విద్యాలయాన్ని సందర్శించాం. అక్కడి చిన్నారులతో పాటు ఒక పూట గడిపి, వారితో సంతోషించడానికి దేవుడు నాకు కృప చూపారు. ఈ పాఠశాలలో ఎఫ్ఎంపిబి మరియు ఎన్ఎస్ఎం మిషనరీల 300 మంది పిల్లలు విద్యాభ్యాసం చేస్తున్నారు. నేను వారిని సందర్శించినప్పుడు వారి వైఖరిలో ఎంతో సానుకూల దృక్పథం, వారి కళ్ళల్లో వింతైన మెరుపు కనిపించింది.

ఈ మిషనరీల పిల్లల భవిష్యత్తు పై సమర్థనీయ పెట్టుబడులు పెట్టవలసిన బాధ్యత మనందరిపై ఉంది. తద్వారా వారి విశ్వవిద్యాలయ విద్య, భవిష్యత్ కార్యాచరణ, వ్యక్తిత్వ నిర్మాణం, మిషనరీ పిలుపులు వంటి వాటిపై తగిన దృష్టి పెట్టగలుగుతాం. ఈ విషయానికి సంబంధించిన కొన్ని పథకాలను నిర్వహించే ఉద్దేశ్యంతో పాఠశాల యాజమాన్యంతో మాట్లాడటం జరిగింది . పాఠశాల ఆడిటోరియంలో దైవ వర్తమానాన్ని అందిస్తూ ఉన్నప్పుడు అక్కడ చదువుతున్న విద్యార్థులలో అనేకమంది మిషనరీలు అవ్వాలనే తమ అభిలాషను వ్యక్తపరిచారు.

భారతదేశ సభ్య సమాజంలో మెరుగైన మార్పును తీసుకురాగల భవిష్యత్- మిషనరీ నాయకులను, మిషనరీ డాక్టర్లను ,మిషనరీ ఇంజనీర్లను, మిషనరీ పరిపాలనాధికారులను, మిషనరీ జడ్జిలను, మిషనరీ శాస్త్రవేత్తలను, మిషనరీ ఉపాధ్యాయులను, సంపూర్ణ కాల మిషనరీలను, మిషనరీ రాజకీయ నాయకులను అక్కడి విద్యార్థులందరిలో నేను చూడగలిగాను. ఎఫ్ఎంపిబి మిషనరీ పిల్లల భావోద్వేగ, ఆత్మీయ అవసరాలను చూడడం కోసం సంతోష విద్యాలయంలో బాధ్యత గల మిషనరీ దంపతులను నియోగించవలసిందిగా నేను మన ప్రధాన కార్యదర్శి గారిని కోరడం జరిగింది. అలాగే తిరునల్వేలి విబిఎస్ అసోసియేషన్ వారి సహాయ సహకారాలతో ప్రతీ సంవత్సరం ఇక్కడి విద్యార్థులకు విబిఎస్ నిర్వహించవలసిందిగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు గారికి కూడా సూచించాను.

– **శ్రీ జాన్ సామ్యూల్ గారు,** ఎఫ్ఎంపిబి- అధ్యక్షులు

# మిషనరీ ప్రతిష్టాపన

2025 మార్చ్ 30వ తారీఖున చిత్తూరు ఫీల్డు మిషనరీని, డాక్టర్ ఏలియా గారి గ్రామం, పల్నాడు జిల్లా లూథరన్ చర్చి నందు రెవ ఎం నరేష్ కుమార్ గారు దైవ మహిమార్ధం ప్రతిష్టించారు. మన మిషనరీలకు ప్రార్థన ఇతోధిక సహాయ సహకారాలు అందిస్తున్న వీరందరిని బట్టి దేవుని స్తుతిస్తున్నాం

**– రెవ జాన్ స్టీఫెన్ ఎఫ్ఎంపిబి,** విజయవాడ.





దేవుని మహా కృపలో, ఏప్రియల్ 6వతారీఖ-ఎన కాకినాడలోని ఇమ్మానుయేల్ బెన్నీ చర్చి నందు ముగ్గురు మిషనరీలను దైవ పరిచర్యకై ప్రతిష్టించడం జరిగింది. మన మిషనరీలకు దాతృత్వం వహిస్తున్న వారందరిని బట్టి దేవుని స్తుతిస్తున్నాం.

**– పాస్టర్ సామ్ బెన్ని,** గౌరవ కార్యదర్శి, ఎఫ్ఎంపిబి

## శ్రమల మధ్య విశ్వాసంలో స్థిరత్వం

**రాజస్థాన్ రాష్ట్ర తపుకారా మిషను ఫీల్డు కు చెందిన మనోజ్ ను అతని భార్యను, యే-సుక్రీస్తును అంగీకరించినందుకు పంచాయతీ సభకు హాజరవ్వమని ఆజ్ఞాపించడం జరిగింది. ఎంతో ఒత్తిడి ఎదురైనప్పటికీ మనోజ్ దంపతులు ఎంతో ధైర్యంగా తమ విశ్వాసాన్ని బహిరంగపరిచి, క్రీస్తుకు సాక్షులుగా నిలిచారు. మనోజ్ బంధువైన రాజ్ పాల్ అనే మరొక విశ్వాసిని మనోజ్‌కు యేసుక్రీస్తు గురించి తెలియజేసినందుకు విపరీతంగా కొట్టి, గ్రామం నుండి వెళ్ళగొట్టారు. తీవ్ర వ్యతిరేకతలు ఎదురైనప్పటికీ మనోజ్ కుటుంబం, రాజ్ పాల్ లు విశ్వాసంలో స్థిరంగా నిలబడి క్రీస్తుకు సాక్షులుగా నిలిచారు.**

# అంతర్జాతీయ మాదక ద్రవ్య, మానవ అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం



1987 జూన్ 26 వ తారీఖున ఐక్యరాజ్యసమితి వారి జనరల్ అసెంబ్లీ నందు మొట్టమొదటి అంతర్జాతీయ మాదకద్రవ్య, మానవ అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవాన్ని నిర్వహించడం జరిగింది. తద్వారా ప్రపంచంలో మాదకద్రవ్య సమస్యను తగిన విధానంలో అరికట్టడం, మానవ అక్రమ రవాణా రహిత సమాజంగా ప్రపంచాన్ని తీర్చిదిద్దేందుకు తగిన అవగాహన తీసుకువచ్చేందుకు ఈ దినాన్ని నిర్వహించడం జరుగుతూ ఉంది.

తీవ్రమైన, హానికరమైన పరిస్థితులు ఎదురవుతాయి అని తెలిసి కూడా ఒక వ్యక్తి అటువంటి క్రియలు లేక పదార్థాలకు బానిస అవడాన్ని వ్యసనం అని అంటారు. అటువంటి వాటిల్లో మాదకద్రవ్య వ్యసనం ఒకటి. ఇందులో ఒక వ్యక్తి అపరిమిత స్థాయిలో మాదకద్రవ్యాన్ని తీసుకుంటూ ఉంటాడు. అది ఆ వ్యక్తికి తాత్కాలిక ఆహ్లాదాన్ని కలిగిస్తుంది, అయితే దాని మూల్యం అపరిమితం. మాదకద్రవ్యాల వల్ల ఆ వ్యక్తి యొక్క నాడీ వ్యవస్థ తీవ్ర ప్రభావానికి లోనవుతుంది. తద్వారా వారు సరైన నిర్ణయాలు తీసుకోవడంలోనూ, తప్పొప్పులను తెలుసుకోవడంలోనూ, జ్ఞాపక శక్తిని కలిగి ఉండటంలోనూ, నేర్చుకోవడంలోనూ ఇబ్బందులను ఎదుర్కొంటారు. మరియు వారి తీవ్ర భావోద్వేగాలకు లోనవుతూ తమ సహజ వ్యక్తిత్వాన్ని సైతం కోల్పోతారు. దురదృష్టవశాత్తు, హానికర పరిణామాల గురించి తెలుసుకుని కూడా అనేకమంది ఈ మాదక ద్రవ్యాలను సేవిస్తూ ఉంటారు. ఇవి, తమ తమ రోజువారీ కష్టాల నుండి తప్పించే ఉపశమన సాధనాలని వారు భావిస్తారు.

ఐక్యరాజ్యసమితి వారి కార్యాలయ 2024- ద వరల్డ్ డ్రగ్ నివేదిక ప్రకారం, 2022 నాటికి ప్రపంచవ్యాప్తంగా 292 మిలియన్ల మాదకద్రవ్య వినియోగదారులు ఉన్నారు. వారిలో 64 మిలియన్ల మంది వాటి దుష్ప్రభావాన పడి బాధపడుతున్నారు. గత దశాబ్దంలో వీరి సంఖ్య అత్యధికంగా 20 శాతం పెరిగింది. భారతదేశంలో 73.25 మిలి-యన్ల మంది మాదకద్రవ్యాలు, మత్తు పానీయాలు బారిన పడి ఉన్నారు. 2021 లెక్కల ప్రకారం, భారతదేశంలో 6.3 మిలియన్ల మంది ఈ దుర్వ్యసనాల బారినపడి ఆరోగ్యాన్ని పాడు చేసుకుంటున్నారు. ఆ నివేదిక ప్రకారం చూస్తే, ప్రపంచ మాదకద్రవ్య రోగుల పట్టికలో భారతదేశం మూడో స్థానంలో ఉంది .

ఇదంతా సంవత్సరాల తరబడి ప్రపంచవ్యాప్తంగా పెరుగుతున్న మాదకద్రవ్య రవాణా వ్యాపారం వలననే జరుగుతోంది. ప్రపంచ వ్యాపారంలో మాదకద్రవ్య రవాణా మూడో అతిపెద్ద వ్యాపారంగా ఉంది. యుఎన్ ఓడిసి వారు గమనించిన దాన్ని బట్టి, అక్రమ మాదకద్రవ్య దిగుమతుల అతిపెద్ద వ్యాపార కేంద్రంగా భారతదేశం మారుతూ ఉంది. ఒక్క భారతదేశంలోనే 1.07 బిలియన్ డాలర్ల విలువ చేసే మాదకద్రవ్య నిల్వలు ఉన్నాయి. భారతదేశంలోని ప్రతి గ్రామ, పట్టణాలకు ఈ మాదకద్రవ్య వ్యాపారం విస్తరిస్తూ ఉంది. ఒక్క కేరళ రాష్ట్రంలోనే 1377 మాదకద్రవ్య విక్రయ కేంద్రాల ను గుర్తించామని పోలీసు వారి నివేదిక తెలియజేస్తోంది, ఇది మన భారతదేశ దయనీయ స్థితికి నిదర్శనంగా నిర్వహిస్తూ ఉంది.

తాము ఎదుర్కొంటున్న ఒత్తిడి నుండి తప్పించుకోవడానికి ఎంతో మంది యువకులు మాదకద్రవ్యాలను సేవిస్తున్నారు, తద్వారా వారు ఉల్లాసానందాలను పొందుతామని భావిస్తున్నారు. కౌమార వ్యవస్థలో ఉండే పిల్లలు, సిగరెట్లు, మద్యపానంకంటే మాదకద్రవ్యం వైపే మొగ్గుచూపుతున్నారు. మాదకద్రవ్యాలు, పాఠశాల స్థాయి పిల్లలకు లభించేంత విరివిగా అందుబాటులోకి వచ్చాయి. వీటిని క్షేమంగా అనుమానం లేకుండా చేరవేసినందుకు బదులుగా ఈ చిన్నారులు వీటిని ఉచితంగా పొందుతున్నారు, వీటిని అందుకుంటున్న యవ్వనస్థులు తమ జీవితాలను నాశనం చేసుకుంటున్నారు.

తరచుగా 18 నుండి 35 సంవత్సరాల మధ్య ఉన్నవారే ఈ మాదకద్రవ్య వ్యసనానికి లోనవుతూ ఉంటారు. ఇవి వారి అభివృద్ధి, భావి భవిష్యత్తు పై ప్రభావం చూపుతాయి, ఆరోగ్య సమస్యలనూ తీసుకువస్తాయి మరియు మానసిక దౌర్భాల్యాన్నీ కలిగిస్తాయి. ఈ వ్యసనాల బారిన పడిన వ్యక్తులు తరచుగా జీవన్మరణాల మధ్య ఊగిసలాడుతూ ఉంటారు. వీరు భావోద్వేగలకు లోనవుతూ దొంగతనాలు, హత్యలు వంటి చట్ట వ్యతిరేక కార్యాలు చేస్తూ, భయోత్పాతాలు సృష్టిస్తూ ఉంటారు మరియు ఆత్మహత్యాయత్నాలు సైతం చేస్తారు. ఉదాహరణకు ఈ ఫిబ్రవరి నెలలో మాదకద్రవ్య బాధితుడైన 23 సంవత్సరాల యువకుడు, తన కుటుంబంలోని 6గురు వ్యక్తులను చంపేశాడు. మాదకద్రవ్యాలకై అప్పులలో మునిగిపోవటమే ఇందుకు కారణమని తేలింది. దీని వలన మాదకద్రవ్య వ్యసనం నుండి బయటపెట్టడం ఎంతో కష్టమైన విషయమని తెలుస్తుంది. కాబట్టి, ఇటువంటి వారికి మంచి చికిత్స అందిస్తూ, మాదకద్రవ్య పునరావా కేంద్రాల్లో సూచనలు సలహాలు ఇప్పిస్తూ, వారు ఎటువంటి నేరాలకు పాల్పడకుండా చూసుకోవాలి.

చికిత్స కంటే నివారణే ఉత్తమమైన మార్గం. ఇది మద్యపాన, మాదకద్రవ్య వ్యసనగ్రస్తుడు కూడా అన్వయించదగిన ముఖ్య సూత్రం. ఈ గడ్డు సమస్యకు తగిన పరిష్కారం చూడవలసిన తరుణమిదే. ప్రభుత్వం, మాదక ద్రవ్య తయారీదారులు, పంపిణీదారులపై నిఘా వ్యవస్థల ద్వారా మరియు వివిధ ప్రచార ఉద్యమాల ద్వారా తనదైన పరిష్కారాలు చేస్తున్నప్పటికీ దేవుని పిల్లలమైన మనకు కూడా ఈ మాదకద్రవ్య, మానవ అక్రమ రవాణా వ్యతిరేక ఉద్యమ కార్యాచరణలోకి దిగవలసిన పిలుపు ఉంది. ఎందుకంటే 1 కొరింథీ 6:19 – "మీ దేహము దేవుని వలన మీకు అనుగ్రహింపబడి మీలోనున్న పరిశుద్ధాత్మకు ఆలయమై యున్నదని మీరు ఎరుగురా" అని తెలియజేస్తుంది. మనకు ఇవ్వబడిన ఈ దేహాలు దేవునికి చెందినవి, మనం వాటిని పాడుచేసుకోక పరిశుద్ధంగా ఉంచుకోవాలి. కాబట్టి ఈ జూన్ 26వ తారీఖున, మన దేశ మాదకద్రవ్య వ్యసనానికి సంబంధించిన ప్రార్థనాంశంలో దేవుని నడిపింపు కొరకు ప్రార్థిద్దాం.

## ప్రార్థనాంశాలు

- మన దేశంలో ఇప్పటికే మాదక ద్రవ్య బానిసత్వంలో ఉన్న కౌమార- యవ్వనస్థుల కొరకు మరియు వారి కుటుంబాల కొరకు.
- మాదకద్రవ్యాల వ్యసనం నుండి విముక్తి పొందాలనుకుంటున్న వ్యక్తుల కొరకు.
- మాదకద్రవ్య వ్యసన పునరావాస కేంద్రాల్లో చికిత్స పొందుతున్న వారు, తిరిగి ఆ వ్యసనం బారిన పడకుండా ఉండుటకు.
- తెలిసో, తెలియకో మాదకద్రవ్య రవాణా మరియు వ్యసనాల బారిన పడి, ఆ వ్యాపారస్తుల చేతిలో కీలుబొమ్మలుగా మారిన పాఠశాల, కళాశాల స్థాయి పిల్లల కొరకు.
- మాదకద్రవ్య పునరావాస కేంద్రాలు అందరికీ చౌకగా అందుబాటులోకి వచ్చుటకు మరియు అక్కడ తగిన, మంచి చికిత్స అందించబడుటకు.
- మాదకద్రవ్యాల అక్రమ రవాణా, తయారీ, నిల్వదారులపై ప్రభుత్వం ఉక్కు పాదం మోపుటకు.
- ఈ వ్యాపారాలు చేస్తున్న వారందరి మారుమనస్సు కొరకు మరియు దేవుడు వారికి తగిన న్యాయవంతమైన జీవనోపాదులు కల్పించుటకు.
- మన మిషన్ ఫీల్డ్‌లలో ఈ వ్యసనాల బారిన పడిన వారందరి మారుమనస్సు కొరకు.

# మిషనరీ ప్రతిష్టాపన

## లమ్కా, మణిపూర్

దేవుని కృప వలన మణిపూర్‌లోని లమ్కాలో జౌ ప్రెస్బిటేరియన్ చర్చిలో 2025 ఏప్రిల్ 8న 6 గురు మిషనరీలు పరిచర్యకై ప్రతిష్ట చేయబడ్డారు. ప్రార్థన మరియు సమర్పణల ద్వారా మన మిషనరీలకు మద్దతు ఇచ్చిన జెడ్‌పిసిఎస్ సంఘమును బట్టి దేవునిని స్తుతిస్తున్నాము. ఈశాన్య మరియు ఉత్తర భారతదేశ డివిజనల్ మొబిలైజేషన్ సెక్రటరీ రెవ. రాబిన్సన్ హస్డాక్ మరియు శ్రీమతి ఝూన్సీ రాబిన్సన్ మరియు ప్రాంతీయ మొబిలైజేషన్ సెక్రటరీ రెవ. హుటోయ్ అచుమి సమక్షంలో మోడరేటర్ రెవ. జామ్లియన్‌పౌ ఈ ప్రతిష్ట కూడికను నిర్వహించారు.

– **జి. థాంగ్వాన్‌సాంగ్** – మొబిలైజేషన్ సెక్రటరీ, మణిపూర్.

# మిషనరీ ప్రతిష్టాపన

## ఒడిశా

గజపతి జిల్లా నుండి 50 మందికి పైగా మిషనరీలు ఇప్పుడు ఎఫ్ఎంపిబి తో కలిసి సేవ చేస్తున్నారు. గత రెండు సంవత్సరాలుగా, మేము "గజపతి ఎఫ్ఎంపిబి మిషనరీల కుటుంబ సమావేశాన్ని" నిర్వహించాలని ప్రార్థిస్తున్నాము మరియు ప్రణాళిక కలిగియున్నాము. దేవుని అపారమైన కృప వలన, మేము ఈ సమావేశాన్ని ఏప్రిల్ 1, 2025న పర్లాఖేముండిలోని ఉత్కల్ బాప్టిస్ట్ చర్చిలో మొదటిసారిగా నిర్వహించగలిగాము.

45 మిషనరీ కుటుంబాలు మరియు యుబిసిఎ బోర్డు సభ్యులతో సహా మొత్తం 55 మంది పాల్గొన్నారు. రెవ. అలియాకిం జెనా మరియు రెవ. హరమోహన్ నాయక్ వారి ఫీల్డ్ అనుభవాలను పంచుకోవడం మాకు ఆశీర్వాదం. మా రిసోర్స్ పర్సన్, చెన్నై నుండి రెవ.సెల్విన్ యేసుదాస్, తన బృందంతో వచ్చి శక్తివంతంగా పరిచర్య చేశారు. వారి హృదయపూర్వక ప్రేమకు మేము వారికి నిజంగా కృతజ్ఞులం.

మిషనరీల కోసం క్రమం తప్పకుండా ప్రార్థించడానికి పాల్గొన్న వారందరూ కట్టుబడి ఉన్నారు. కొందరు గౌరవ నాయకుల ుగా సేవ చేయడానికి స్వచ్ఛందంగా ముందుకు వచ్చారు మరియు మరికొందరు పరిచర్యకు మద్దతు ఇవ్వడానికి హుండీ పెట్టెలను తీసుకున్నారు. ఆయన అద్భుతమైన ఆశీర్వాదాల కోసం మరియు ఈ కొత్త ప్రారంభానికి మేము దేవుడిని స్తుతిస్తున్నాము!

ఈ కార్యక్రమాన్ని తమ చర్చిలో నిర్వహించడానికి ముందుకు వచ్చిన రెవ. అబ్రహం క్రీస్తు దాస్ గారికి మా హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాము. గెస్ట్ హౌస్ ను అందించినందుకు మరియు వారి ప్రేమ, శ్రద్ధ మరియు హృదయపూర్వక ప్రార్థనలకు యుబిసిఎ బోర్డు సభ్యులకు కూడా మేము హృదయపూర్వకంగా కృతజ్ఞతలు తెలుపుతున్నాము. అనేకమంది మిషనరీలను పంపడంలో వారి నిరంతర మద్దతుకు మేము ప్రత్యేకంగా కృతజ్ఞులం.

– **హేమంత కుమార్,** మొబిలైజేషన్ కార్యదర్శి – ఒడిశా

## జూన్ 1
ఆదివారం

### పుట్టిన రోజు

శ్రీమతి సుకాంతి బెతూయేల్ బర్ధన్, శ్రీమతి ఊర్మిళబెన్ రాంసింగ్‌భాయ్, ఎం. వినయరాజ్, వసావ పచ్చియాభాయ్ పొప్నాభాయ్, గమిత్ కమలేష్ భాయ్, భోయ దేవూభాయ్ గంగాజుభాయ్, శ్రీమతి రేచల్ జాయ్సి బాబు పుష్పరాజ్, శ్రీమతి గవిత్ జాముబెన్ దేవూభాయ్, శ్రీమతి కృతాంజలి గుణ చంద్ర పైక్, వసావ సునీల్ కుమార్, వసావ రమేష్‌భాయ్ ఉల్సింగ్, భోర్సత్ బాబుభాయ్ చిమ్నాభాయ్, శ్రీమతి సామి అబ్రహాం థామస్, శ్రీమతి ప్రీతిబాల ప్రధాన్ బిదూష్, హోసియాల్ నాయక్, శ్రీమతి కొంకణి భారతిబెన్ దిలిప్‌భాయ్, శ్రీమతి జదేవ్ సరస్వతిబెన్ భోర్సత్, బోదర్ అమృత్‌భాయ్ బాచు భాయ్, వసావ అజుభాయ్ రాముభాయ్, సర్కార్ రమేష్‌భాయ్, జోహురంభాయ్, శ్రీమతి లమని రత్నా మంజ్యా నాయక్, శ్రీమతి జెలిన్ జయప్రద కుమారన్, జి. కుమరన్, తిమ్మన్న తిమోతి, శ్రీమతి సునంద కులకర్ణి రాజ, శ్రీమతి మీనాక్షి బీరో సునీల్ డాటాకారా, వసావె అరవింద్ కాలుసింగ్, శ్రీమతి తాడ్వి మనీషా ఎల్ములర్, శ్రీమతి జయరాణి సుకిన్‌లాల్, పవార్ దినేష్ ఇందర్‌భాయ్, గోండ్ దేవూ విశ్రాం, శ్రీమతి రాధే లక్ష్మిబెన్ దేశాయ్

## జమ్మూ

### రియాసి

### డేవిడ్ అయ్యనార్ & మన్‌ప్రీత్ కోర్

2 గ్రామాలలో సువార్త ప్రకటించబడింది. సువార్తకు స్పందిస్తున్న దన్సల్ గ్రామ ప్రజలు.తల వారా గ్రామానికి చెందిన గుజ్జర్ సమాజం సువార్తకు సానుకూలంగా స్పందిస్తున్నారు.

సమాజ భయం, అంధ విశ్వాసం, సాంప్రదాయం మరియు ఆధ్యాత్మిక అంధత్వం వంటివి ప్రజలు సువార్తను అంగీకరించడానికి ఆటంకాలుగా ఉన్నాయి. రాజ్‌పుత్ మరియు గుజ్జర్ సమాజాలు రక్షణ కొరకు. రియాసి జిల్లాలో ఆదివారం ఆరాధనకు సరైన స్థలం కొరకు. రియాసి ఫీల్డ్‌లో కొత్తగా ప్రారంభించబడిన ప్రాంతాలలో పరిచర్య కొరకు. సలాల్, జ్యోతిపురం, కాంతన్ మరియు పౌని వంటి గ్రామాల ప్రజలు సువార్తకు మంచి స్పందన కొరకు.

### విశ్వాసంలో పునరుద్ధరించిన ప్రభువు

జమ్మూలోని నౌషెరా ఫీల్డ్‌కు చెందిన కుల్దీప్, ఈ ఫీల్డ్‌లో చర్చి నిర్మాణం కోసం తమ భూమిని విరాళంగా ఇచ్చిన చర్చి దాతలలో ఒకరు. ఆయన విశ్వాసంలో ఎదుగుతూ ఉన్నాడు. అయితే, కుటుంబ సమస్యలు ఎదురైనప్పుడు, విశ్వాసంలో వెనక్కి తగ్గి చర్చికి రావడం మానేశాడు. చాలా సంవత్సరాల తర్వాత అతను ఇప్పుడు మళ్ళీ తన భార్యతో కలిసి చర్చికి హాజరవుతున్నందున ప్రభువును స్తుతిద్దాం.

## జూన్ 2 సోమవారం

### పుట్టిన రోజు

సోమభాయ్ వలుభాయ్, బిభాబా పాణి, వై. సుందర్ దుర్రై, సునీల్ ప్రసాద్ సింగ్, శ్రీమతి విమల పీటర్ ప్రభాకరన్, శ్రీమతి వసావ సునీతబెన్ ఉల్సింగ్, శ్రీమతి శివగామి స్టీఫెన్, శ్రీమతి నిషా అనంతన్, శ్రీమతి జోత్స్న జెరాల్డ్ జేవియర్

## నౌషేరా

### షేక్ సుభానీ బాక్యా

నోనియల్ గ్రామంలో అనేక సవాళ్ల మధ్య ఈ నెలలో కొత్తగా ఒకరు ప్రభువును అంగీకరించారు. 40 రోజుల లెంట్ ప్రార్థనలు ఆన్‌లైన్‌లో నిర్వహించబడ్డాయి మరియు పాల్గొన్న విశ్వాసులు ఆశీర్వదించబడ్డారు. కుటుంబ సమస్యల కారణంగా వెనుకబడిన మా చర్చి భూ దాతలలో ఒకరైన కుల్దీప్ తిరిగి తన కుటుంబంతో కలిసి చర్చికి హాజరు కావడం ప్రారంభించాడు. ఘన్య గ్రామానికి చెందిన నీలం భర్త రోజువారీ వేతనాలకు పనిచేసేవాడు, కానీ 2 వారాల పాటు పని లేని పరిస్థితులలో ప్రార్థనల ద్వారా ఉద్యోగం పొందాడు. ఈ నెలలో మూడు గ్రామాలలో జరిగిన సువార్త ప్రకటనను బట్టి. పహల్గామ్ జిల్లాలో ఉగ్రవాద దాడి తర్వాత మా విశ్వాసులు మరియు స్థానికుల రక్షణను బట్టి.

తమ విశ్వాసాన్ని ఒప్పుకోవడానికి సిద్ధంగా ఉన్నప్పటికీ అడ్డంకులు ఎదుర్కొంటున్న 6 గురు కొరకు. మద్యానికి బానిసై నెమ్మదిగా తన దృష్టిని కోల్పోతున్న పల్లి గ్రామానికి చెందిన బల్వీర్ విముక్తి కోసం. హింస కారణంగా వెనక్కి తగ్గిన ఈ క్రింది గ్రామాలను దేవుడు విశ్వాసంలోకి తీసుకురావాలని- బెరారి, లామ్, కెనేటి, థింగ్, సెరి, కాంగ్డి, మన్సూర్, గీత్పూర్, సోల్కి, దబ్బర్, దహ్నేకా, బాగ్నోటి, కల్సియా, నారియన్, పండోరి మరియు బోహాని. తమ కుటుంబంలో అద్భుతాలను అనుభవించి, యేసును విశ్వసించి, సమాజ భయం కారణంగా తమ విశ్వాసాన్ని ఒప్పుకోవడానికి ఇష్టపడని వ్యక్తుల కోసం. రాబోయే విబిఎస్ కార్యక్రమాలు బాగా నిర్వహించబడాలని మరియు అనేకమంది పిల్లలు క్రీస్తు గురించి నేర్చుకోవాలని. సరిహద్దు వద్ద పరిస్థితి గందరగోళంగా ఉన్నందున నౌషెరాలోని విశ్వాసులు మరియు స్థానికుల రక్షణ కోసం.

### దేవుని హస్తం

కర్ణాటకలోని హలియాల్ ఫీల్డ్‌కు చెందిన సౌభాగ్యను అంగన్‌వాడీ కార్యకర్తగా ఎంపిక చేశారు. కానీ ఆమె నియామకంలో సమస్యలు ఉన్నాయి. అధికారులు రూ. 1.5 లక్షల లంచం ఇవ్వకపోతే సమస్యను పరిష్కరించి ఆమెను ఉద్యోగంలో చేరడానికి అనుమతించరు. అయితే, తీవ్రంగా ఉపవాసం ఉండి ప్రార్థించిన తర్వాత, దేవుడు ఆమె మొర విన్నాడు మరియు ఆరు నెలల తర్వాత సౌభాగ్యను ఉద్యోగానికి పిలిచారు.

### ప్రభువు యొక్క స్వస్థత

మహారాష్ట్రలోని ఖండ్‌బరా మరియు నవాపూర్ మిషన్ ఫీల్డ్‌లోని డెమోగ్రా గ్రామంలో సుదీ బాయి ఇటీవల గర్భాశయ ఆపరేషన్ చేయించుకుది, కానీ శస్త్రచికిత్సలో కొంత సమస్య ఉంది, దీని వలన ఆమె తలనొప్పి మరియు కళ్ళలో మంటతో బాధపడుతూ ఉంది. విశ్వాసుల ప్రార్థనల ఫలితంగా దేవుడు ఆమెకు స్వస్థత కల్పించాడు. సుదీ బాయి ఇప్పుడు ప్రార్థన సమావేశాలన్నింటికీ క్రమం తప్పకుండా హాజరవుతున్నది, దేవునికి మహిమా!

## జూన్ 3
### మంగళవారం

### పుట్టిన రోజు

టి. ఎడ్వర్ సామ్, ఎల్. వేదియప్పన్, వి. పాల్ డానియేల్, కె. విజయకుమార్, శ్రీమతి రూపా కుమారి ప్రశాంత్, వి. బాలమురుగన్, శ్రీమతి రష్మిత పరిద విల్సన్, ఆషాప్రాప్త, శ్రీమతి యేసుమణి మయిల్‌సామి, శ్రీమతి ఆంథోని రాజం జెరోం, శ్రీమతి వల్వి ఎజు కాలుసింగ్

# పంజాబ్

## బటిండా

### సంజీబ్ ఆనంద్ & ప్రస్తుత

ఈ ఫీల్డ్‌లోని ప్రతి సబ్ సెంటర్‌లో లెంట్ ప్రార్థన, మౌండీ గురువారం, గుడ్ ఫ్రైడే మరియు ఈస్టర్ ఆదివారం సేవలు నిర్వహించబడ్డాయి. పరిచర్య కోసం నిరంతరం ప్రార్థిస్తున్న 60 కుటుంబాలను బట్టి మరియు ప్రార్థనల ఫలితంగా మండికాలన్ సబ్ సెంటర్‌లో కొత్త సువార్తికుడిని నియమించాము. లెంట్ ప్రార్థన సమయంలో మండిలో ఆశాపతి మౌర్ అనే కుటుంబం కొత్తగా పరిచయమైంది. బైబిల్ స్టడీకి హాజరు కావడానికి ఆసక్తి చూపుతున్న భాయ్‌రూపలోని 6 గురు యవ్వనస్తులను బట్టి. క్రైస్తవ్యాన్ని విడిచిపెట్టమని తన కుటుంబం ఒత్తిడి చేస్తున్న భాయ్ దేశాకు చెందిన మన్‌ప్రీత్ తన విశ్వాసంలో చాలా బలంగా ఉంది. దురాత్మతో బాధపడుతున్న ఉపాసనను, భయంకరమైన టైఫాయిడ్ మరియు అనారోగ్యంతో గురుదీప్ కౌర్‌ను దేవుడు స్వస్థపరిచాడు. ప్రమాదంలో చిక్కుకుని కుడి కాలు విరిగిన బిశ్వంత్ పూర్తిగా కోలుకున్నాడు.

4 ఔట్రీచ్ సత్సంగ్‌ల ద్వారా 1100 మందిని చేరుకోవడం మరియు 1400 కరపత్రాలను అందించడం కోసం. భాయ్ రూపా సబ్‌ఫీల్డ్ మరియు బుచో మండి సబ్‌ఫీల్డ్‌లో స్థానిక సువార్తికుల అవసరత కొరకు. మౌర్ మండి సబ్‌ఫీల్డ్ పరిధిలోని రాంనగర్, యాత్రి, జోధ్‌పూర్, భగవాన్ పురా మరియు మడి గ్రామాలలో పరిచర్య ప్రారంభం కొరకు. మండి కలాన్ సబ్‌ఫీల్డ్‌లో స్థానిక సువార్తికుడిగా నియమించబడిన ప్రేమ్ జాన్ కోసం. కిడ్నీ ఫెయిల్యుర్‌తో బాధపడుతున్న రాజా, గుండె సమస్యతో బాధపడుతున్న రాజిందర్, మద్యం మరియు మాదకద్రవ్యాల మత్తు నుండి రాధే శ్యాం, మానసిక అనారోగ్యం నుండి మంజీత్ కౌర్ స్వస్థత కోసం.

### దేవుడు అడ్డంకులను తొలగిస్తాడు

కర్ణాటకలోని హలియాల్ ఫీల్డ్‌లోని నింగప్ప కుటుంబం ఒక సంవత్సరం నుండి ధర్మస్థల డిపాజిట్‌లో డబ్బు జమ చేస్తోంది. వారు 2 సంవత్సరాలుగా డబ్బు ఆర్థిక ఇబ్బందులతో జమ చేయడం మానేశారు. ఆర్థిక అవసరతలో ఉన్నందున వారు వెళ్లి తమ డిపాజిట్ చేసిన డబ్బును తిరిగి ఇవ్వమని అడిగారు, కానీ అధికారులు ఎప్పటికప్పుడు దాటవేస్తూ వస్తున్నారు. ఈ పరిస్థితుల్లో సమస్య కోసం విశ్వాసులు ప్రార్థించగా దేవుడు అధికారులను కదిలించి వారు డబ్బును తిరిగి పొందుకునేటట్లు సహాయం చేశారు.

జూన్
4
బుధవారం

ఉపవాస
ప్రార్థన దినం

### *పుట్టిన రోజు*

కరడో బిస్వో రంజన్, శ్రీమతి జెమిమా జెబరాణి డాని-యేల్ డేవిడ్, ఎబి జ్ఞాన సెలిన్, జీవర్ జోష్వ, శ్రీమతి వసావ నీతా కుమారి అజుభాయ్

## అమృతసర్

### చిత్తరంజన్ తాండి & తేజస్విత

110 మంది కొత్త వ్యక్తులను చేరుకోవడానికి మరియు 3 సత్సంగ్‌లు, 5 రాత్రి సమావేశాలు, 1 మహిళా సమావేశాన్ని విజయవంతంగా నిర్వహించగలిగాము. దురాత్మ నుండి రామన్ కౌర్ విడుదల పొందడంతో ఆమె కుటుంబం ఇప్పుడు క్రమం తప్పకుండా చర్చికి హాజరవుతోంది. ప్రార్థనల ద్వారా దేవుడు మంజీత్ సింగ్‌ను మద్యపాన వ్యసనం నుండి విడిపించాడు, అతని కుటుంబం మొత్తం ఇప్పుడు చర్చికి వస్తోంది. ఫీల్డ్‌లో సాధారణ స్వచ్ఛంద సేవకుడిగా మాతో చేరిన జస్పాల్ సింగ్‌ను బట్టి. ఈ ప్రాంతంలో ప్రజలు సువార్తకు సానుకూలంగా స్పందిస్తున్నారు.

ప్రమాదంలో గాయపడి కుడికాలి చీలమండ విరిగి సిఎంసి లూథియానా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న మన మిషనరీ చిత్తరంజన్ త్వరగా కోలుకోవాలని. గత 20 సంవత్సరాలుగా మానసిక అనారోగ్యంతో బాధపడుతున్న ఖాస్సా గ్రామానికి చెందిన మన చర్చి పెద్ద బోహర్ సింగ్ పూర్తి స్వస్థత పొందాలని. మన సువార్తికుడి కుమారుడు అధిరాజ్ సింగ్ స్వస్థత పొందాలని మరియు మన విశ్వాసుల పిల్లలు ఆకాష్ సింగ్, మనీషా కౌర్ మరియు కరణ్‌దీప్ సింగ్ ప్రభుత్వ ఉద్యోగాలు పొందాలని. రాజసాన్సి మరియు మల్లనంగల్ చర్చిల నుండి దూరమైన విశ్వాసులు తిరిగి రావాలని. జరగనున్న పరిచర్య కార్యక్రమాలను ప్రభువు ఆశీర్వదించునట్లు.

## సంగ్రూర్

### గింభాల్ దిలీప్ భాయ్ & రిటాబెన్

ఈ నెలలో కొత్తగా ప్రభువునంగీకరించిన ముగ్గురిని బట్టి. కాక్డా గ్రామానికి చెందిన షెంకి సింగ్‌ను పోలీసులు అరెస్టు చేసి జైలులో పెట్టారు, కానీ నిరంతర ప్రార్థనలతో అతను విడుదలయ్యాడు. లోంగోవాల్ గ్రామంలో నిర్వహించిన భారీ సత్సంగ్‌ను బట్టి. మైనా రాణి కంటి ఆపరేషన్ విజయవంతంగా జరిగింది. దేవుడు మను మరియు కరంవీర్ కుటుంబానికి ఒక ఆడ శిశువును ఇచ్చి, ఆశీర్వదించాడు. సంగ్రూర్ చర్చి పెద్ద మహిందర్ సింగ్ ఫుడ్ పాయిజన్‌తో అనారోగ్యానికి గురవ్వగా ప్రార్థన మరియు మందులతో కోలుకున్నాడు. విశ్వాసుల పిల్లలందరూ మంచి మార్కులు సాధించి తదుపరి తరగతికి పదోన్నతి పొందారు.

ఈ నెలలో జరగనున్న పరిచర్య కొరకు. క్రీస్తుపై తమ విశ్వాసాన్ని ఒప్పుకోడానికి సిద్ధంగా ఉన్న పూజ మరియు వందన ఎదుర్కొంటున్న అడ్డంకులను తొలగించబడాలి. సంగ్రూర్ చరి చ చెందిన జ్వరంతో బాధపడుతున్న జ్యోతి రాణి రక్త కణాల సంఖ్య ప్రతిరోజూ తగ్గుతోంది, ఇప్పటివరకు ఎటువంటి చికిత్స పనిచేయడం లేదు, ప్రభువు ఆమెకు స్వస్థత అనుగ్రహించునట్లు. ప్రమాదానికి గురై శస్త్రచికిత్స చేయించుకున్న బల్జిత్ కౌర్ కాలులో ఇన్ఫెక్షన్‌యైంది, అది నయమగునట్లు మరియు ఆమె నడక సామర్థ్యాన్ని తిరిగి పొందడానికి. యువత సువార్త ప్రకటనలో ఎక్కువగా పాల్గొనడానికి. ఈ ఫీల్డ్‌లో మరింత మంది స్వచ్ఛంద సేవకులు మరియు సువార్తికుల కోసం.

## జూన్ 5
గురువారం

### పుట్టిన రోజు

శ్రీమతి బ్యూలా సుశీలోచన జాషువా, ఎఫ్రాయిం మల్లి, టి. మయిల్‌సామి జోసఫ్, శివశంకరన్ జెబసీలన్, ఎ. శంకర్, నరేంద్ర కుమార్, పచ్చిగొల్ల ప్రవీణ్, శ్రీమతి రాంపురం పెద్దక్క మాథ్యూ, ఎల్ముల్వర్ స్వప్నిల్ రమలు

## అహ్మద్‌ఘర్ మండి

### కృపా రక్షణ బర్రే & షకేనా

విజయవంతంగా ముగిసిన మహిళా శిక్షణ శిబిరం, పిల్లల శిబిరం, అన్‌రీచ్డ్ సత్సంగ్, ఫిల్మ్ ప్రోగ్రాం, సోల్ విన్నర్స్ శిక్షణ, అన్‌రీచ్డ్ నైట్ మీటింగ్, బైబిల్ స్టడీ మరియు 500 మంది కొత్త వ్యక్తులను చేరుకోగలిగాము. 40 రోజుల ఉపవాస ప్రార్థన, పామ్ సండే, మాండీ గురువారం, గుడ్ ఫ్రైడే మరియు ఈస్టర్ ఆదివారం అన్నీ విజయవంతంగా నిర్వహించబడ్డాయి మరియు పాల్గొనిన విశ్వాసులు ఆశీర్వదించబడ్డారు ఒకరు యేసుక్రీస్తును రక్షకునిగా అంగీకరించారు మరియు అవుట్‌రీచ్ ప్రోగ్రామ్‌ల ద్వారా 3 కొత్త కుటుంబాలు పరిచయమయ్యాయి.

రాబోయే ప్రార్థన సమావేశాలు మరియు బహిరంగ కార్యక్రమాల కోసం. రాయ్‌కోట్ సంఘం మరియు సమీప గ్రామాల నుండి కొత్త పరిచయాలను పొందడానికి మరియు వారి కుటుంబాలతో పాటు మరిన్ని విశ్వాసులు కార్యక్రమాలకు హాజరు కావడానికి. బంధువుల భయం, ఇతరులుచే తప్పుదారి పట్టించబడడం మరియు స్వస్థత కోసం వేచి ఉండటం వంటి అడ్డంకుల కారణంగా తమ విశ్వాసాన్ని ఒప్పుకోవడానికి ముందుకు రాని వ్యక్తుల కోసం. విశ్వాసులు మరియు యువత దేవుని పరిచర్య కోసం ముందుకు రావాలి. విశ్వాసులు మరియు చర్చి కమిటీ సభ్యులు ఐక్యతతో పరిచర్యలో ముందుకు కొనసాగునట్లు.

## బర్నాలా

### బిధాన్ హన్స్‌డా & పన్సురి మొహ్లిన్

3 సత్సంగ్‌లు, 2 ఫిల్మ్ ప్రదర్శనలు, 40 రోజుల ఉపవాస ప్రార్థన, గొలుసు ప్రార్థన, గుడ్ ఫ్రైడే మరియు ఈస్టర్ కార్యక్రమాల ద్వారా 300 మందికి పైగా సువార్త విన్నారు. సెహ్నా గ్రామానికి చెందిన హసన్‌ప్రీత్ సింగ్ కడుపు ఇన్ఫెక్షన్, వైరల్ జ్వరం మరియు బలహీనత నుండి స్వస్థత పొందారు. ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటున్న జైసింగ్ కుటుంబానికి మిషనరీలు మరియు విశ్వాసుల నిరంతర ప్రార్థనలతో, వారి కుమారుడు రాహుల్ ఒక కంపెనీలో ఉద్యోగం పొందాడు మరియు కుమార్తె కుట్టుపని ప్రారంభించింది. కడుపు నొప్పితో బాధపడుతూ 40 రోజుల ఉపవాస ప్రార్థనల సమయంలో స్వస్థత పొందిన నిషా రాణిని బట్టి.

ఈ ఆర్థిక సంవత్సరం లక్ష్యాన్ని సాధించడానికి దేవుని జ్ఞానం కోసం, సువార్త ప్రచారంలో మరియు వివిధ కార్యక్రమాలను నిర్వహించడంలో దేవుని నడిపింపు మరియు విశ్వాసుల సహకారం కొరకు. మానసిక అనారోగ్యం మరియు జ్ఞాపకశక్తి లోపం సమస్యతో బాధపడుతున్న 20 ఏళ్ల బాలుడు రవి కోసం. క్యాన్సర్ మరియు భరించలేని నొప్పితో బాధపడుతున్న ఘున్సా గ్రామానికి చెందిన మంజీత్ కౌర్ పూర్తి స్వస్థత కోసం. పోస్టాఫీసులో తన మొదటి ఉద్యోగం సంపాదించి, తన కుటుంబానికి దూరంగా ఉండటానికి భయపడుతున్న ధనౌలాకు చెందిన బబ్లూ సింగ్‌ను ధైర్యంగా ఉండేలా ప్రభువు సహాయం కొరకు. చిన్న ప్రార్థన సమూహాలైన గోవింద్ నగర్, పయారాలాల్ బస్తీ, ఫ్లాట్ బస్తీ మరియు నవీ బస్తీలలో ప్రార్థనలు క్రమంగా కొనసాగునట్లు మరియు సువార్త ప్రకటన కొరకు.

## జూన్ 6
శుక్రవారం

### పుట్టిన రోజు

ఉదీప్త కుమార్ బేగ్, శ్రీమతి శ్యామల షామిని మాథ్యూ, శ్రీమతి పుష్పం మహేంద్రన్, శ్రీమతి భుక్యా ఝాన్సీభాయ్, శ్రీమతి నతియా డేవిడ్

# ఉత్తరాఖండ్

## నానక్‌మట్ట

### వి రామసామి జెరోం & ఆంథోని

డెయోరి మరియు సుందర్ నగర్‌లలో గుడ్ ఫ్రైడే రోజున పరిచర్య మంచిగా జరిగినందుకు. 3 గ్రామాల నుండి డెయోరిలో ఈస్టర్ ఆరాధన కూడికు ప్రజలు పాల్గొన్నారు. సోల్ విన్నర్స్ శిక్షణలో ఉత్సాహంగా పాల్గొన్న డెయోరి గ్రామానికి చెందిన గుల్‌దీప్ మరియు హర్దాస్‌పూర్ గ్రామానికి చెందిన శివాని. శివాని సండే స్కూల్ పరిచర్యలో కూడా పాల్గొంటోంది. 2 సంవత్సరాలుగా ఎరువుల వ్యాపారం నడుపుతూ నష్టాలను ఎదుర్కొంటున్న బల్వీందర్ ప్రార్థనల ఫలితంగా అతని వ్యాపారం ఇప్పుడు బాగానే జరుగుతోంది. మా సత్సంగ్‌కు హాజరైన తర్వాత మద్యపాన వ్యసనం నుండి విముక్తి పొందిన సుందర్ నగర్‌కు చెందిన చందన్‌ను బట్టి.

అపార్థాలు, అశాంతితో బాధపడుతున్న అమిత్ కుటుంబంలో ప్రేమ, శాంతి నెలకొనాలని. కాలేయ సమస్యలు, కడుపులో మూడు వాపులు ఉన్న రాజు పూర్తిగా కోలుకోవాలని. సుందర్ నగర్‌లోని రాంప్రకాష్ కుటుంబంలో ఐక్యత నెలకొనాలని. మద్యానికి బానిసై భార్యను వేధిస్తున్న బల్కార్ సింగ్ పశ్చాత్తాపం చెంది రక్షణ పొందాలని. రాబోయే కార్యక్రమాలు ఎటువంటి అడ్డంకులు లేకుండా జరుగునట్లు.

## బాజ్‌పూర్

### క్రిస్టియన్ ప్రకాష్ ఎస్ & సుమిత్రాబెన్

క్రీస్తును అంగీకరించిన 4 గురు వ్యక్తులు. 12వ తరగతి పూర్తి చేసి పాఠశాలలో మొదటి మార్కు పొందిన కనక్‌ను బట్టి. సుల్తాన్‌పూర్‌పట్టిలో నిర్వహించిన ఔట్రీచ్ పరిచర్య మరియు విశ్వాసుల శిక్షణ ద్వారా చేరిన కొత్త గ్రామాల ప్రజలను బట్టి. గజ్జి నుండి స్వస్థత పొందిన బనిష్కా మరియు ఆరాధ్యను బట్టి. బన్నెఖేడ గ్రామంలో చర్చి నిర్మాణానికి అవసరమైన భూమి కోసం. 8 గ్రామాల్లో జరిగిన జీసస్ ఫిల్మ్ ప్రదర్శనను బట్టి. సువార్తపై ఆసక్తి చూపిన మాయ కుటుంబాన్ని బట్టి.

వివిధ గ్రామాలలో సువార్త విన్న వారి రక్షణ కొరకు. టిబితో బాధపడుతున్న 50 సం॥రాల జాంగిరో కౌర్ యొక్క స్వస్థత కోసం. బన్నెఖాడ గ్రామ విశ్వాసుల ప్రశాంతమైన జీవితం కోసం. ఎటావ్వా గ్రామానికి చెందిన విశ్వాసి కిషన్ సింగ్ జీవితంలో మార్పు మరియు పశ్చాత్తాపం కోసం, అతను మద్యానికి బానిసై తన కుటుంబాన్ని ఆదివారం ఆరాధనకు హాజరు కావడానికి అనుమతించడు. విశ్వాసులు మరియు చర్చి పెద్దలు సువార్త పనిలో చురుకుగా పాల్గొనడానికి.

## జూన్ 7
శనివారం

### పుట్టిన రోజు

శ్రీమతి ఎలిజబెత్ కరుణాకరన్, శ్రీమతి డైసీ ఇశ్రాయేల్ డానియేల్, శ్రీమతి గమిత్ సారూబెన్ కమలేష్, శ్రీమతి ఆలిస్ షీబా అబ్రహాం

# హర్యాన

## ఫతేహాబాద్

### డేవిడ్ ఎస్ పి & జెబాగ్రేస్

110 మందికి సువార్త ప్రకటించబడింది. వివాహం తర్వాత రెండు గర్భస్రావాలు జరిగిన అభిలాష ఇప్పుడు 3 నెలల గర్భవతి మరియు యేసుక్రీస్తును విశ్వసించింది. నేహా కుటుంబం క్రీస్తును రక్షకునిగా అంగీకరించారు. ముగ్గురు క్రీస్తును రక్షకునిగా అంగీకరించారు. దర్శన్ ఇంట్లో ప్రతిరోజూ ప్రార్థన కూడికకు హాజరవుతున్న హిజ్రావన్ కలాన్ గ్రామ విశ్వాసులను బట్టి.

మజ్రా గ్రామానికి చెందిన 19 ఏళ్ల హర్దీప్ దురాత్మ బానిసత్వం నుండి పూర్తిగా విముక్తి పొందాలని. భాటియా కాలనీలో ఆరాధనకు హాజరవుతున్న తమ కుటుంబాన్ని అడ్డగిస్తున్న రాంస్వరూప్ మరియు సుభాష్ కొరకు. సంజయ్ మానసిక రుగ్మత నుండి మరియు సంసర్ చంద్ పక్షవాతం నుండి స్వస్థత కోసం. పాట్లీదబార్ చర్చి పెద్దలు దేవిలాల్, సంసార్ చంద్, విజయ్ మరియు బన్వరిలాల్ ఆధ్యాత్మిక వృద్ధి కోసం.

## పెహువా

### బోర్సత్ బాబూభాయ్ జాదవ్ & సరస్వతిబెన్

రోడ్డుపై ప్రమాదంలో చిక్కుకున్న మన చర్చి పెద్ద సావిత్రి కొద్దిపాటి గాయాలతో రక్షించబడింది. రాజాకు విశ్వాసియైన వధువును ప్రభువు దయ చేసినందుకు. చర్చి పైకప్పును శుభ్రం చేస్తున్న సుశీల్ కింద పడినప్పుడు ప్రభువు అతనిని రక్షించినందుకు. ప్రార్థనల ద్వారా గుండెపోటు నుండి ప్రాణాలను కాపాడిన చిందర్

చర్చికి కొత్తగా వస్తూ ప్రభువును విశ్వసించిన సంజయ్ మరియు సరోజ్ కుటుంబం, వారి పొరుగువారికి కూడా సువార్తను ప్రకటించునట్లు. నడవలేని మరియు మాట్లాడలేని కైతాల్‌కు చెందిన గుర్మీత్ అనే బాలుడు కోలుకోవడం కోసం. పీడ కలలతో బాధపడుతున్న లాల్కోటి గ్రామానికి చెందిన 13 ఏళ్ల లోకేషా స్వస్థత కోసం.

## తోషం

### అజయ్ బార్డే & షైతుల్ గెహ్లాడ్

ఇన్ఫెక్షన్ కారణంగా ఆసుపత్రిలో చేరిన తోషం గ్రామానికి చెందిన ముఖేష్ దీదీ ప్రార్థనల ద్వారా స్వస్థత పొందారు. దేవుని దయ ద్వారా 3 గ్రామాలలో జరిగిన ఔట్రీచ్ రాత్రి సమావేశాలు. గర్భాశయ ఫైబ్రాయిడ్లకు ఆపరేషన్ చేయించుకుని కోలుకున్న భోజ్‌రాజ్ గ్రామానికి చెందిన కైలాషోను బట్టి.

కుడివైపు పక్షవాతంతో బాధపడుతున్న బిజ్జో దేవి స్వస్థత కోసం, మధుమేహం మరియు కాలేయ సమస్యలతో బాధపడుతున్న బిరాన్ గ్రామానికి చెందిన పవన్ మరియు క్యాన్సర్‌తో బాధపడుతున్న 24 సం॥రాల సంత్ పూర్తిగా స్వస్థత కోసం. బాలవాస్ సంఘం దేవుని సన్నిధిలో అభివృద్ధి చెందడానికి మరియు విశ్వాసులు అన్ని కార్యక్రమాలలో పాల్గొనడానికి.

జూన్
8
ఆదివారం

**పుట్టిన రోజు**

జాన్ సుందర్ సింగ్, శ్రీమతి తిలగవతి నాగరాజన్, శ్రీమతి సౌందర్య రేఖా వ్యాసు బాబు, శ్రీమతి డి. ఏంజెలిన్ గ్రేస్

# రాజస్థాన్

## ఉదయపూర్

### ఆశిష్ కుమార్ & సవితా దేవి

ఈ నెలలో 18 మంది క్రీస్తును తమ వ్యక్తిగత రక్షకుడిగా అంగీకరించారు. 14 గ్రామాలలో ఉపవాస ప్రార్థనలు లెంటెన్ రోజులలో విజయవంతంగా జరిగాయి. క్రీస్తు సువార్తతో 4 కొత్త గ్రామాలలో సువార్త ప్రకటించబడింది. మన సువార్తికురాలు ఆనందిలాల్ మనవడి వివాహం ఎటువంటి వ్యతిరేకత లేకుండా క్రైస్తవ పద్ధతిలో జరిగింది. పక్షవాతం నుండి స్వస్థత పొందిన బాఫ్నూరాం. ఆడపిల్లతో దీవించబడిన పుష్ప. రక్తహీనత సమస్యల నుండి స్వస్థత పొందిన ఆశా. రమీల, సుక్న, హక్రి మరియు కమల దురాత్మ ప్రభావం నుండి విముక్తి పొందాలని. ప్రమాదంలో ఎడమ కాలు విరిగిన దేవిలాల్‌ను దేవుడు స్వస్థపరచాలని మరియు 90 సం॥రాల అంబబా ఒక నెల నుండి అనారోగ్యంతో ఉన్నందున స్వస్థత కొరకు. గర్భస్రావమైన లీల్ మరియు సోనియా కోసం, ప్రభువు వారికి పిల్లలను అనుగ్రహించాలని. మధుమేహం మరియు బిపి సమస్యలతో బాధపడుతున్న అనాది లాల్, ప్రకాషి బాయి, నానాలాల్ కోసం. ఫలాసియా మరియు గోగుండ తాలూకాలో పరిచర్యకు దేవుడు తలుపులు తెరవాలని. రాజస్థాన్‌లోని భిల్ ప్రజా సమూహం విశ్వాసంలో బలంగా ఉండటానికి. మా కుటుంబం మరియు మా స్థానిక సువార్తికులు (ఆనంది లాల్, శ్యామ్, ఆశిష్ దామోర్, మోహన్ లాల్, సుశీల్ కసోటా ) మంచి ఆరోగ్యం మరియు కాపుదల కొరకు.

## ఖజువాల

### వి. కుమార్ పేట్రిషియల్ &
### తమిళ్ సెల్వి ఎల్

32 కిడ్ గ్రామంలో జరిగిన ఔట్రీచ్ పరిచర్యను బట్టి. ఆవాలు, చిక్ బఠానీలు మరియు గోధుమల మంచి పంటను బట్టి. ఈ నెలలో కార్యక్రమాలు– పిల్లల సమావేశం, 2 బైబిల్ అధ్యయనాలు, 7 ప్రార్థన సమావేశాలు, 8 సువార్త సమావేశాలు, 9 వ్యక్తిగత సువార్త ప్రచారం, 13 ఫాలోఅప్‌లు, 6 గృహ మరియు అనారోగ్య సందర్శనలు, మరియు ఇతర ప్రార్థనలు మరియు ఆదివారం సేవలు అర్థవంతంగా జరిగాయి.

శశి నవమాజ ప్రజలందరూ క్రీస్తును అంగీకరించడానికి. దేవుని వాక్యాన్ని ఆసక్తిగా వింటూ నమ్ముతున్న సత్నం మరియు ప్రీతం కోసం త్వరలో వారి విశ్వాసాన్ని ఒప్పుకోవడానికి. తండ్రి మంచం పట్టడంతో చదువుకోలేని మోనికా మరియు సిమ్రాన్ ఉన్నత విద్య కోసం. రాబోయే అన్ని ప్రార్థన సమావేశాలు మరియు కార్యక్రమాల కోసం.

జూన్
9
సోమవారం

*పుట్టిన రోజు*

శ్రీమతి కోయిల్ పుష్పం పాల్‌రాజ్, శ్రీమతి వై. జోసిలా సుందరిబాయ్ బెన్హర్, శ్రీమతి సెల్వమణి సెల్వరాజ్, శ్రీమతి సాగరిక ప్రధాన్ పరిచ్ఛా

## ఖేర్వారా

### కనోజ్ స్టాన్లీ & చాందిని

దురాత్మబారి నుండి విముక్తి పొందిన దీపిక మరియు జయంతి భాయ్ కుమారుడు. కడుపులోని రాళ్ల నుండి స్వస్థత పొందిన లక్ష్మణ్ బర్వాత్ మరియు దినేష్ భాయ్. మానసిక అనారోగ్యం నుండి స్వస్థత పొందిన రమేష్ భాయ్. కడుపులోని గడ్డ నుండి స్వస్థత పొందిన కరిష్మా బెన్. ఎఎన్ఎం కోర్సులో చేరడానికి అడ్మిషన్ పొందిన ఆశా ఖరోయ్.

సువార్త విన్న లమభా పటడా గ్రామానికి చెందిన నాథూ మోలట్ రక్షణ కొరకు. 8 సంగిరాలుగా మూగగా ఉన్న శంకర్ ఖరాడి స్వస్థత కొరకు. మూత్రపిండాల్లో రాళ్ల నుండి షిప్లా స్వస్థత కొరకు. మమతా బెన్ సాధారణ ప్రసవం కొరకు. మినాక్షి బెన్ మంచి జీవిత భాగస్వామిని పొందాలని. మనీషా బెన్ భర్త ఆమెను ఇంటి నుండి పంపుతానని బెదిరించడంతో. వారి కుటుంబంలో శాంతి నెల కొనాలని ప్రార్థించాలి.

## సంగరియా

### అమీర్‌కాంత్ దిగల్ & నిరోలా

మిషనరీలు సదుల్షహర్ నుండి సంగరియాకు మారడానికి సహాయం చేసినందుకు మరియు నెల అంతా రక్షణను బట్టి. కొన్ని కుటుంబాలు సువార్తపై ఆసక్తి చూపుతున్న సాకెరాఖేడ మరియు డబ్బా అనే 2 కొత్త గ్రామాల సందర్శనకు సహాయం చేసినందుకు. 4 రాత్రి సమావేశాలు, 1 సినిమా ప్రదర్శన, 15 గ్రామాలలో ఫాలోఅప్ పరిచర్య మరియు నిర్వహించిన 2 విశ్వాసుల సమావేశాలు. సహపిని గ్రామంలో సువార్తపై ఆసక్తి చూపుతున్న బాజిగర్ ప్రజలను బట్టి.

కొత్త గ్రామాలు సువార్తకు సానుకూలంగా స్పందించాలని. వేం నుండి క్యాజువల్ వాలంటీర్లుగా చేరుతున్న రాహుల్ మరియు కుటుంబం కోసం, దేవుడు వారికి పరిచర్యను నమ్మకంగా మరియు సమర్థవంతంగా చేయడానికి సహాయం చేయాలని. కుల్వీందర్ కుటుంబం యొక్క రక్షణ కొరకు. చర్చి నిర్మాణం కోసం సేకరించాల్సిన భూమి కోసం. వేడి వాతావరణం నుండి రక్షణ కోసం. 2025-2026 సంవత్సరానికి నిర్దేశించిన లక్ష్యాన్ని సాధించడానికి. నోటిలో పుండుతో బాధపడుతున్న హర్‌గోవింద్ కొరకు, గర్భాశయంలో కణితితో బాధపడుతున్న అమన్‌దీప్ మరియు టైఫాయిడ్ మరియు కామెర్లతో బాధపడుతున్న శివు పూర్తిగా నయమవాలని ప్రార్థించండి.

## జూన్ 10
మంగళవారం

### పుట్టిన రోజు

బి.ఎస్. పాల్ రవి రాజ్, ఆర్. థామస్, ఎం. నాగరాజన్, శ్రీమతి పౌలిన్ మేరి భూపతి, శ్రీమతి రాజేశ్వరి ప్రధాన్ శంభునాధ్, శ్రీమతి నేత్రావతి ముత్తు కుమార్, శ్రీమతి షైతుల్ అజయ్ బర్దె

# ఢిల్లీ

## పట్పర్గంజ్

### ఎస్ జాన్ డేవిడ్సన్ & జి ఎస్తర్

కళ్యాణ్‌పురి సంఘంలోని 3 రోజుల విబిఎస్ మరియు సండే స్కూల్ టీచర్స్ శిక్షణకు హాజరైన యువకులను బట్టి మరియు వారు పిల్లల పరిచర్య చేయడానికి ప్రోత్సహించబడ్డారు. జాతీయ రహదారిపై జరిగిన భారీ ప్రమాదం నుండి స్వల్ప గాయాలతో రక్షించబడిన రాజేంద్రన్.

చర్చికి దూరమై, చెడు ఆచారాలలోకి ప్రభావితమైన ప్యారేలాల్ మరియు అతని పిల్లలు తిరిగి క్రీస్తునందు విశ్వాసంలోకి రావడానికి. ఉద్యోగం కోల్పోయి, కుటుంబాన్ని పట్టించుకోకుండా ఆన్‌లైన్ జూదానికి బానిసలైన జతిన్ మరియు రాయల్ విల్సన్ పశ్చాత్తాపం కోసం. ప్రభువు నుండి అద్భుత స్వస్థత పొందిన చంద్రవతి, జ్యోతి మరియు సావిత్రి వారి విశ్వాసాన్ని ధైర్యంగా ప్రకటించడానికి. రాబోయే కార్యక్రమాలు మరి యు కొత్త ఔట్రీచ్ వ్యూహాలకు దేవుని సహకారం కోసం.

# ఉత్తరప్రదేశ్

## గోండా

### ఓంప్రకాష్ గుప్తా & తుంపా చౌదరి

యేసుక్రీస్తును తమ వ్యక్తిగత రక్షకుడిగా అంగీకరించిన వారిని బట్టి. కాన్పూర్ ప్రాంతంలోని వివిధ రంగాల నుండి గోండా చిల్డ్రన్స్ హెూమ్‌లో చేరిన 13 మంది కొత్త పిల్లలను బట్టి. కోసం. మా హాస్టల్ పిల్లలతో పాటు గుడ్ ఫ్రైడే సేవ, ఈస్టర్ సేవ మరియు ఇతర కార్యక్రమాలకు వేము హాజరు కాగలిగాము. మా విశ్వాసులు దేవునిలో ఎదుగుతున్నందుకు.

మా హాస్టల్‌లోని 10వ మరియు 12వ తరగతి విద్యార్థులు మంచి ఫలితాల పొందినందున వారి భవిష్యత్తు విద్య కోసం. ప్రస్తుతం లక్నో హైకోర్టులో పెండింగ్‌లో ఉన్న గోండా ల్యాండ్ కోర్టు కేసు పరిష్కారం కావడానికి. మా హాస్టల్ పిల్లల ఆరోగ్యం, విద్య మరియు ఆధ్యాత్మిక వృద్ధి కోసం అలాగే రాబోయే కుటుంబ సమావేశ కార్యక్రమం కోసం.

## నీతివంతమైన తీర్పు

కర్ణాటకలోని షిగ్గావ్ ఫీల్డ్‌లో విశ్వాసి సంతోష్ యొక్క భూమి చాలా సంవత్సరాలుగా కోర్టులో ఉంది. కోర్టు విచారణ సమీపిస్తున్నందున, విశ్వాసులందరు న్యాయమైన తీర్పు కోసం ప్రార్థించారు. ప్రభువు వారి ప్రార్థనలనకు జవాబుగా సంతోష్‌కు అనుకూలమైన తీర్పును ఇచ్చాడు మరియు అతనికి 15 ఎకరాల భూమి వచ్చింది. కాబట్టి, చర్చి నిర్మాణం కోసం ఒక ఎకరం భూమి ఇవ్వడానికి అతను ముందుకు వచ్చాడు. దేవునికే మహిమ!

## జూన్ 11
బుధవారం

ఉపవాస ప్రార్థన దినం

## జలౌన్

### రాకేష్ గవిత్ & రేష్మా మారుతి

ఈ నెలలో క్రీస్తును అంగీకరించిన వారిని బట్టి. సువార్త ద్వారా 2 కొత్త గ్రామాలను చేరుకున్నాము. విశ్వాసుల సమావేశాన్ని నిర్వహించగల్గినందుకు.. 132 మందికి సువార్తను ప్రకటించగలిగాము. ఉమారి గ్రామంలో మాకు ఒక కుటుంబాన్ని కాంటాక్ట్‌గా దేవుడనుగ్రహించినందుకు. వావలిలో గుడ్ ఫ్రైడే సేవను నిర్వహించడానికి మాకు సహాయం చేసినందుకు. నాలుగు ప్రదేశాలలో పామ్ సండే మరియు ఈస్టర్ సండే సేవలను నిర్వహించగల్గినందుకు.

గత 4 సం॥ములుగా పిల్లల కొరకు చూస్తున్న హేమలత కొరకు అలాగే గత 15 సం॥రాలుగా పిల్లల కొరకు ఎదురుచూస్తున్న దినేష్ కోసం. గుండె సమస్య ఉన్న రాంబహదూర్ కోసం. రాబోయే విబిఎస్ కార్యక్రమాల కోసం. ఔట్రీచ్ పరిచర్య ఎటువంటి ఆటంకాలు లేకుండా అభివృద్ధి చెందడానికి. కాలేయంలో ఇన్ఫెక్షన్ ఉన్న గుడి కోసం. కునియాపుర, దూసేపుర మరియు జగమ్‌పూర్ గ్రామాలలో సువార్తకు అనుకూలంగా ఉన్న పరిస్థితులను బట్టి. బిటోలికి క్యాన్సర్ నుండి పూర్తి స్వస్థత కోసం.

## ఘటంపూర్

### జంఖోలున్ తౌతాంగ్ & నగైథియాంచింగ్ హౌజెల్

క్రీస్తును అంగీకరించిన 3 వ్యక్తులు. ఘటంపూర్ ప్రధాన చర్చిలో 2 సం॥రాల తర్వాత పామ్ సండే, గుడ్ ఫ్రైడే మరియు ఈస్టర్ ఆదివారం సేవలు ప్రశాంతంగా జరిగాయి. శివ కుమార్ 13వ రోజు సంతాప సభ క్రైస్తవ పద్ధతిలో జరిగింది మరియు అతని క్రైస్తవేతర బంధువులు చాలా మంది క్రీస్తు సువార్తను విన్నారు. ఇతర విశ్వాసాలకు చెందిన పొరుగువారితో మంచి సంబంధాన్ని కొనసాగించడానికి దేవుడు సహాయం చేస్తున్నాడు.

మహిళా సువార్తికురాలు గీతా భద్రత మరియు ఆమె పరిచర్య ఫలప్రదం కోసం, ఆమె పరిచర్య నిమిత్తం ఒంటరిగా గ్రామాలకు ప్రయాణిస్తుంది. సీనియర్ సువార్తికులు దిద్దుబాట్లను అంగీకరించి, పరిచర్య పునరుజ్జీవనం కోసం వారి కంఫర్ట్ జోన్‌ను విడిచిపెట్టడానికి. సునీత, రాంవికాస్, శుభాష్ కుమార్తె మరియు సోని దురాత్మ బారి నుండి విముక్తి పొందేందుకు. పరిచర్యలో శాంతియుత వాతావరణం కోసం క్రైస్తవేతర పొరుగువారి సహాయం ద్వారా వ్యతిరేక సమూహాలను చేరుకోవాలని మేము ప్లాన్ చేస్తున్నందున దేవుని సహాయం కొరకు.

## రాణియా

### అనిల్ కుమార్ & కవిత

సికంద్రాలో విజయవంతంగా నిర్వహించిన క్లస్టర్ లివర్ ఎల్డర్స్ ప్రోగ్రాంను బట్టి, దాదాపు 35-40 మంది పెద్దలు పాల్గొన్నారు. గుడ్ ఫ్రైడే మరియు ఈస్టర్ సమావేశాలు ఆటంకాలు లేకుండా జరిగాయి. వైరల్ జ్వరం నుండి స్వస్థత పొందిన సువార్తికుడు సురేష్ కుమార్. విజయవంతంగా నిర్వహించిన 40 రోజుల ఉపవాస ప్రార్థనను బట్టి.

దురాత్మబారి నుండి సంగీత విడుదల కొరకు మరియు ఆమె మానసిక అనారోగ్యం నుండి స్వస్థత కొరకు. కడుపులో కణితితో ఉన్న రాంఘర్ చర్చి పెద్ద స్వస్థత కోసం. సికెందార్‌పూర్‌కు చెందిన గులాబ్ క్యాన్సర్ నుండి పూర్తి స్వస్థత కొరకు.

## జూన్ 12 గురువారం

### పుట్టిన రోజు

బి. మోంగ్వావ్ ఫోం, శ్రీమతి ప్రిన్సీ శ్యాంపాల్, వసావ థామస్‌భాయ్ గులభాయ్, శ్రీమతి మధుస్మిత పాణి, జి. జిత్ పాండ్యన్

## సికంద్రా

### పాచియాభాయి & సవితాబెన్

2 కొత్త గ్రామాల సువార్త ప్రకటన జరగగా 300 మంది విన్నారు. మహిళా శిబిరాన్ని 4 ప్రదేశాలలో మరియు విశ్వాసుల శిబిరాన్ని విజయవంతంగా 2 ప్రదేశాలలో నిర్వహించాము. విశ్వాసి రాంజ్ కూతురి వివాహం మంచిగా జరిగినందుకు. ప్రమాదం నుండి ప్రియాంషు ప్రాణాలతో క్షేమంగా రక్షించబడినందుకు.

బుధేరా, బక్షికదేరా మరియు సిల్లొప్రో గ్రామాలలో రాత్రి సమావేశాలు ప్రారంభం కావాలని. సోల్‌విన్నర్స్ శిబిరాలు, శిక్షణలు, ఔట్రీచ్ మరియు ఆధ్యాత్మిక కార్యక్రమాలు విజయవంతం కావాలని. బలప్రోమౌ చర్చి భూమి కొరకు మరియు కాంపౌండ్ వాల్ కొరకు. ఔరయ్య సబ్‌ఫీల్డ్‌లో చిన్న సమూహాన్ని ఔరయ్య, నసీరాబాద్ మరియు సమ్రుధాపూర్‌లోని సంఘాలలోకి బదిలీ చేయాలని

# మధ్యప్రదేశ్

## కడౌర

### బిమల్ చంద్ర ముర్ము & చితమణి కిస్కు

కొత్త గ్రామంలో బహిరంగ పరిచర్యను బట్టి, 2 రాత్రి సమావేశాలు, 2 చోట్ల గుడ్ ఫ్రైడే సేవ మరియు 5 చోట్ల ఈస్టర్ సేవ ఎటువంటి సమస్యలు లేకుండా నిర్వహించబడ్డాయి. కుస్మారా గ్రామానికి చెందిన పప్పీ మరియు రామకాంతి ప్రార్థనల ద్వారా దురాత్మ నుండి విడుదల పొందారు. సుమన్ చిన్న శస్త్రచికిత్స నుండి స్వస్థత పొందింది మరియు సంజన ఒక నెల నుండి బాధపడుతున్న అనారోగ్యం నుండి స్వస్థత పొందింది. విశ్వాసులు మరియు సువార్తికుల కుటుంబాల మంచి ఆరోగ్యాన్ని బట్టి.

ఈ ఆర్థిక సంవత్సరం లక్ష్యాన్ని చేరుకోవడానికి. కడౌరాలో వృద్ధుల శిక్షణ కార్యక్రమం కొరకు. ఎటోరా మరియు చంద్‌పూర్ ప్రాంతాలలో ఔట్రీచ్ కార్యక్రమం విజయవంతం కావడానికి. ఐసియులో ఉన్న విమలా దేవి రక్షణ కోసం, ఆమెకు స్వస్థత చేకూరాలి. ప్రారంభం కానున్న శివ్ని చర్చి కాంపౌండ్ పని కోసం మరియు దానికి ఎటువంటి ఆటంకాలు కలగకుండా ఉండేందుకు. పరిచర్యకు ఉన్న వ్యతిరేకతలు తొలగిపోవాలి.

## ఖల్వా

### ఇస్సాక్ & సీత

హసన్‌పురా గ్రామంలో ఒకరోజు పెద్దల శిక్షణలో 30 మంది పెద్దలు పాల్గొన్నారు. మన విశ్వాసి సంజయ్ ప్రార్థించినప్పుడు దురాత్మ నుండి విముక్తి పొందిన మున్నీ కుటుంబం.

జంతాద్, వెూజ్వాడి, హసన్పురా మరియు గర్బేడి గ్రామాలలో జరగనున్న విబిఎస్ కోసం. వెనుకబడిన విశ్వాసులైన కాల్మి, దీపక్, సుక్రమ్ మరియు మంగీలాల్ కోసం. కోర్కు ప్రజల గుడ్డి నమ్మకాల నుండి విడుదల పొంది క్రీస్తు సువార్తను అంగీకరించి రక్షణ పొందునట్లు. కొత్త, యవ్వన కుటుంబాలు ప్రభువు పరిచర్య కోసం ముందుకు వచ్చునట్లు.

## జూన్ 13
శుక్రవారం

**పుట్టిన రోజు**

గెడ్డం శ్రీనివాస రావు, శ్రీమతి జెబరాణి జాన్సన్ శంకర్, శ్రీమతి సాగరిక మోహినిమల బీరో

# అస్సాం

## గోహ్‌పూర్

### నాథన్ కుమార్ బెబర్తా & నిరుపోమ

చకోలా గ్రామానికి చెందిన బిజు కుటుం కుమారుడు స్టీఫన్ ఎఫ్ఎంపిబి స్పాన్సర్ పిల్లవాడు 10వ తరగతిలో మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించాడు. అలాగే దేవోనాథ్ కుమారుడు జాక్ పట్గిరి 10వ తరగతిలో మంచి మార్కులు సాధించాడు. విజయవంతంగా నిర్వహించిన 40 రోజుల ఉపవాస ప్రార్థన. యేసును తమ వ్యక్తిగత రక్షకుడిగా అంగీకరించిన అనిల్ కమాన్ మరియు రీమా పట్గిరి. మా నలుగురు విశ్వాసుల పిల్లలు 12వ తరగతి పరీక్షల మంచి మార్కులతో ఉత్తీర్ణులయ్యారు.

10వ తరగతి మరియు 12వ తరగతి ఉత్తీర్ణులైన విద్యార్థులు అడ్మిషన్ పొంది ఉన్నత చదువులు చదవడానికి. ఎటువంటి ఇబ్బంది లేకుండా విజయవంతంగా నిర్వహించడానికి ప్రణాళిక చేయబడిన కార్యక్రమాల కోసం. వారి స్వంత సమాజాన్ని యేసు రాజ్యంలోకి తీసుకురావడానికి వారికి మరింత ఆసక్తిని కలిగించడానికి మాకు నలుగురు క్యాజువల్ వాలంటీర్లు ఉన్నారు. పంచాయతీ ఎన్నికలు మంచి ఫలితాలు కొరకు. మిషనరీ కుటుంబం ఆరోగ్యం మరియు పరిచర్య కొరకు. కాలేయం మరియు గుండెలో సమస్యతో బాధపడుతున్న మధుపుల్ కారి కోసం.

## జోనై

### సునీల్ ప్రసాద్ & జాయ్ బెల్లా

పాము కాటు నుండి రక్షించబడిన రాకేష్ పెగు. ఒక యువకుడు మిషనరీగా సేవ చేయడానికి నిర్ణయం తీసుకున్నాడు. కొత్తగా ఏర్పడిన నాలుగు ప్రార్థనా బృందాలను బట్టి. నిర్వహించిన 40 రోజుల ప్రార్థనలు, గుడ్ ఫ్రైడే మరియు ఈస్టర్ ఆదివారం సేవలను బట్టి. కొత్త పరిచయాలను బట్టి మరియు జరిగిన అన్ని శిక్షణా కార్యక్రమాలను బట్టి.

రాకేష్ పెగు కుటుంబం విశ్వాసంలో ఎదగాలని. యువత పవిత్ర జీవితాన్ని గడపునట్లు. సువార్త విన్న ప్రజలు యేసుక్రీస్తును అంగీకరించాలి. ఇంటి పైనుండి కిందపడి నడవలేని, కూర్చోలేని స్థితిలో ఉన్న నందలాల్ డోలే స్వస్థత కోసం మరియు రక్షణ కొరకు. పిపుల్బరి గ్రామంలో చర్చి నిర్మాణం ప్రారంభం కావాలని. 2025-2026 సంవత్సరానికి నిర్దేశించిన లక్ష్యం సాధించునట్లు.

## జూన్ 14
శనివారం

**పుట్టిన రోజు**
శ్రీమతి లాల్మణి దిగల్

## లఖింపూర్

### అరోన్సింగ్ నర్సరీ & రీనా బాసుమతారి

వ్యక్తిగత సువార్త ప్రచారం ద్వారా 48 మంది వ్యక్తులకు సువార్త ప్రకటించబడింది. 8 కొత్త గ్రామాల సువార్త ప్రకటన జరిగింది మరియు 11 గ్రామాలలో ఫాలోఅప్ పరిచర్య జరిగింది. విశ్వాసుల మేల్కొలుపు కోసం నిర్వహించిన 9 ఔట్రీచ్ నైట్ సమావేశాలు మరియు 11 బిలీవర్స్ నైట్ సమావేశాలు. సువార్తపై ఆసక్తి ఉన్న సమాజంలోని ప్రజలను బట్టి.

ఫాలోఅప్ పరిచర్యకై 8 గ్రామాలను చేరుకోవడానికి, మంచి పరిచయాలను పొందడానికి మరియు దేవుని ప్రేమను పంచుకోవడానికి ప్రణాళికల కోసం. రాబోయే ఫిల్మ్ ప్రదర్శన, పెద్దల శిక్షణ మరియు ఇతర కార్యక్రమాలు కొరకు. తమ విశ్వాసాన్ని ఒప్పుకోవడానికి సిద్ధంగా ఉన్న వ్యక్తుల కోసం. విశ్వాసుల మేల్కొలుపు మరియు ఆధ్యాత్మిక ఎదుగుదల కోసం. కొత్త విశ్వాసుల నిబద్ధతతో స్వచ్ఛందంగా సేవ చేయడానికి ముందుకు వచ్చునట్లు.

## బీహార్

## చాటాపూర్

### రవి కె & సుధారాణి ఎమ్, పవార్ దినేష్ భాయ్

మస్కాన్ మరియు రాజ్‌పూర్ నుండి పది మంది సభ్యులు ధైర్యంగా విశ్వాసంలోకి అడుగుపెట్టారు. లాల్‌పూర్ నుండి బిస్ను సదా తన భూమిని తిరిగి పొందాడు, దానిని మరొక వ్యక్తి తప్పుగా క్లెయిమ్ చేసుకున్నాడు. విజయవంతమైన గుడ్ ఫ్రైడే మరి యు ఈస్టర్ కార్యక్రమాలను బట్టి. జోగేందర్ భార్య గర్భస్రావం తర్వాత అధిక రక్తస్రావం నుండి ఆమెను రక్షించినందుకు, ఆమె ఆరోగ్యాన్ని పునరుద్ధరించినందుకు. జకర్‌గంజ్ గ్రామంలో దేవుడు ఆరాధన కోసం ద్వారాలు తెరిచి, తన రాజ్యాన్ని విస్తరించినందుకు.

కొత్త విశ్వాసులను తప్పుదారి పట్టిస్తూ, వారిని ఆరాధనకు హాజరుకాకుండా నిరోధిస్తున్న పప్పు సదా కోసం. ధర్మేంద్ర సదా యొక్క భార్య అతనిని విడిచి వెళ్ళిపోయింది మరియు కలిసి జీవించడానికి నిరాకరిస్తున్నందున ప్రభువు ఆమె హృదయంలో మార్పును తెచ్చునట్లు. కుష్టు వ్యాధితో బాధపడుతున్న బరుణ్ సదా మరి యు అతని కుటుంబం కోసం. మన విశ్వాసుల ఆధ్యాత్మిక ఎదుగుదల మరియు ధైర్యం కోసం, వారు హానికరమైన అలవాట్లను అధిగమించి క్రీస్తులో స్థిరంగా నిలబడాలని. దేవుని పనికి అంతరాయం కలిగించడానికి ప్రయత్నించే మస్కాన్‌లోని కొన్ని సంఘాల నుండి వస్తున్న వ్యతిరేకత కోసం. మోహన్‌పూర్ మరియు మస్కాన్ గ్రామాలలోని మా ట్యూషన్ సెంటర్‌లకు హాజరవుతున్న పిల్లల కోసం, వారు జ్ఞానం మరియు విశ్వాసంలో ఎదగాలని. తన భార్య ఆరాధనకు హాజరు కావడాన్ని వ్యతిరేకిస్తున్న జె ర్వా గ్రామానికి చెందిన రాంవిలాస్ కోసం. మా స్వచ్ఛంద సేవకుల భద్రత, ఆరోగ్యం మరియు ప్రయాణం కోసం. అలాగే మా పిల్లలు అవియానా మరియు అయాన్ష్ కోసం.

**జూన్ 15**
**ఆదివారం**

### పుట్టిన రోజు

శ్రీమతి పునీత మైన్‌రాజ్, ఎం. అరులనందం వెంకటేశన్, ఎస్. పొన్నుసామి, ఎస్. డేవిడ్, దేబదత్త లిమా, హోసెన్ జెరాయ్, శ్రీమతి ఆల్బి ఇవాంజిలిన్ హారిస్, శ్రీమతి సెల్వి బర్డన్, జ్యోతి పెగు, శ్రీమతి లత ఐజక్ ధనసింగ్, శ్రీమతి మరియల్ కుమార్‌వెల్

## రాణిగంజ్

### అనంతన్ ఎమ్ & నిషా ఐ

పూర్ణి అనే కొత్త గ్రామంలో సువార్తకు తలుపులు తెరవబడ్డాయి, అక్కడ ప్రజలు క్రీస్తు సువార్తను వినడానికి ఆసక్తి చూపుతున్నారు. యేసును తమ వ్యక్తిగత రక్షకుడిగా అంగీకరించిన పంచు రిసి, సుతాకర్ రిసి మరియు విజయ రిసి. రైకా గ్రామంలో జీసస్ ఫిల్మ్ ప్రదర్శించబడింది మరియు ఈస్టర్ సేవ కూడా నిర్వహించబడింది మరియు ప్రజలు క్రీస్తు పునరుత్థానం గురించి విన్నారు.

సోను రిసి తన మద్య వ్యసనం నుండి విముక్తి పొందాలని. మద్యం ఉత్పత్తి మరియు అమ్మకాల వ్యాపారాలలో నిమగ్నమై ఉన్న చోంటా గ్రామం కోసం. చాలామంది ప్రజలు మద్యానికి బానిసలై దాని హానికరమైన స్వభావం గురించి తెలియకయున్నారు. తమ స్వస్థలంలో మంచి ఉద్యోగాలు పొందడానికి వలస వచ్చిన రిసి కమ్యూనిటీ ప్రజల కోసం.

# జార్ఖండ్

## జమా

### మున్నా మొహెందియార్ & సుమితా దాస్ మొహెందియార్

21 మంది క్రీస్తును రక్షకునిగా అంగీకరించారు. వివిధ సువార్త పరిచర్యల ద్వారా సుమారు 2600 మంది ప్రజలు మరియు 27 గ్రామాలకు సువార్త చేరుకుంది. ఒటిసి వద్ద సువార్తిక శిక్షణ కోసం పంపబడిన అరవింద్ కిస్కు కుటుంబం మరియు బబ్లు కిస్కు కుటుంబం. 1250 కరపత్రాలు పంచబడ్డాయి మరియు 10 బైబిళ్లు అవసరతలో ఉన్న వారికి అందించడ్డాయి. కాసిమోని అన్నన్ నిర్వహించిన సోల్ విన్నింగ్ శిక్షణను బట్టి, స్మాల్ గ్రూప్ లీడర్స్ శిక్షణ మరియు విజన్ కాస్టింగ్ సమావేశం నిర్వహించబడ్డాయి.

ఈ గ్రామాలలో చురుకుగా ఉన్న మంత్రవిద్య ఆచారాల కోసం. గ్రామాలలో విగ్రహారాధన మరియు వ్యతిరేకతలు తొలగిపోవునట్లు. పక్షవాతం, క్యాన్సర్, టిబి, ఫిట్స్, కణితి మరియు మానసిక అనారోగ్యం వంటి వివిధ వ్యాధుల నుండి స్వస్థత కోసం. విశ్వాసులు మరియు సంఘ నాయకులు పరిచర్యకై సమయాన్ని, ధనాన్ని వెచ్చించునట్లు. సువార్తికుల కుటుంబాలు మరియు చర్చి పెద్దలు తిరిగి పరిచర్యలో మరింత చొరవ తీసుకునటట్లు. మిషన్ రంగంలో మరిన్ని అవకాశాల కోసం.

జూన్ 16
సోమవారం

*పుట్టిన రోజు*

ఐ. జాన్సన్ శంకర్, శ్రీమతి సుశీల విజయకుమార్, బినిత్ ప్రసాద్ బర్ధన్, ఎస్. ఏలియా చంద్రన్

## రాంఘర్

### లెత్‌ఖోలున్ బైట్ & హాత్నీకిం

క్రీస్తుపై తమ విశ్వాసాన్ని అంగీకరించిన వారిని బట్టి. జరిగిన 6 విశ్వాసుల శిబిరాలు మరియు 2 మహిళా శిబిరాలను బట్టి. టైఫాయిడ్ మరియు కామెర్లు నుండి స్వస్థత పొందిన సిమ్రా గ్రామానికి చెందిన రఘుంబ్రి టుడు మరియు మీర్జాటోలా గ్రామానికి చెందిన సాంద్రి ముర్ము. బైక్ ప్రమాదం నుండి స్వస్థత పొందిన కిందవతికూర్‌కు చెందిన సురేష్ కోల్. విశ్వాసుల కోసం నిర్వహించిన వివిధ శిక్షణా కార్యక్రమాలు మరియు ఔట్రీచ్ కార్యక్రమాలను బట్టి. కొత్త చేరిన గ్రామాలను బట్టి.

కిందవతికూర్ చర్చి కాంపౌండ్ వాల్ సకాలంలో పూర్తి కావడానికి. బోకోవా గ్రామానికి చెందిన కాండెస్ టుడు మరియు గుండ్రు గ్రామానికి చెందిన రుబిలాల్ కిస్కు మూర్ఛ నుండి నయం కావడానికి. సిమ్రా గ్రామానికి చెందిన అనికా సోరెన్ మరియు చాందిని చోక్ కు చెందిన సుశీల్ కిస్కు పక్షవాతం మరియు మధుమేహం నుండి నయం కావడానికి. సువార్తపై ఆసక్తి ఉన్న రోన్‌బోహర్ గ్రామానికి చెందిన శ్రీరామ్ హెంబ్రోమ్ కుటుంబం త్వరలో తమ విశ్వాసాన్ని ప్రకటించడానికి.

## లాల్మాటియా

### అమరేంథిరన్ & గౌరమ్మ

ముగ్గురు యేసుక్రీస్తును రక్షకునిగా అంగీకరించారు. చాలామంది విశ్వాసులు లెంట్ రోజులలో 40 రోజులు ఉపవాసం ఉన్నారు, ఇది ప్రభువులో ఎదగడానికి సమయంగా ఉపయోగపడింది. ప్రతి మంగళవారం విశ్వాసులు నిర్వహిస్తున్న ఆనువత్రి పరిచర్యను బట్టి. చిత్తర్‌కుట్టి గ్రామంలో రెండు కొత్త కుటుంబాలు చర్చిని ప్రారంభించాయి. మాచితాండ్ గ్రామానికి చెందిన నీలం ప్రార్థనల ద్వారా దురాత్మబారి నుండి విడుదల పొందింది.

సువార్తికుడు సిలాస్ కుటుంబం పిల్లలతో దీవించబడాలని. సుసంతి ప్రార్థనాపూర్వకంగా మరియు సువార్త ప్రకటించడంలో ఆసక్తి కలిగి ఉన్నప్పటికీ ఆమె భర్త అడ్డుకుంటున్నందున అతనిలో మార్పు కొరకు. మహాదేవ్ బతన్ గ్రామానికి చెందిన విలాస్ మరియు నికోలస్ మద్యం బానిసత్వం నుండి విముక్తి పొందాలని. మాట్లాడలేని 5 సంవత్సరాల అనిత ముర్ము స్వస్థత కోసం. బుండై గ్రామానికి చెందిన మోనికా మరాండి పిల్లలతో దీవించబడాలని. బాల్కోమిలోని పిల్లలు ఎముక సంబంధిత సమస్యలతో బాధపడుతున్నారు మరియు ఇప్పటికే అనేకులు ఈ వ్యాధి వలన చనిపోయారు. ఈ వ్యాధి నిర్మూలన మరియు వ్యాధి బారిన పడినవారి స్వస్థత కొరకు.

# జూన్ 17
మంగళవారం

**పుట్టిన రోజు**

ఆర్. ఎడ్విన్ సెల్వరాజ్, ఎన్. రాజదురై,
శ్రీమతి కవిత అనిల్ కుమార్

## బర్హార్వా

### మల్లా విద్యాసాగర్ & దీపికా రాణి

రాణిపూర్ ప్రాంతంలో క్రీస్తును అంగీకరించిన 16 మంది వ్యక్తులు. జికితా, గుమానీ మరియు రాణిపూర్ సంఘాల కోసం 3 రోజుల ఉపవాస ప్రార్థన మరియు ఈస్టర్ సేవ, గుడ్ ఫ్రైడే సేవ బాగా నిర్వహించబడింది. ప్రారంభమైన జికితా చర్చి నిర్మాణ పనులను బట్టి. విశ్వాసి కొడుకు బైక్ ప్రమాదం నుండి రక్షింపబడినందుకు.

ఉషా గుప్తా కుమారుడు క్రీస్తుపై విశ్వాసం కారణంగా వారితో పెండ్లి సంబంధాన్ని ఏర్పరచుకోడానికి అనేకులు వెనుకాడుతున్నందన ప్రభువు అతనికి తగిన జీవిత భాగస్వామిని అనుగ్రహించునట్లు. స్థానిక సువార్తికుడు డేవిడ్ మాల్టో పూర్తి స్వస్థత కోసం. మా అన్వేషకుల కుటుంబాలైన ఎవా, క్రిషన్ మాల్, బబ్లూ సా, విషు దాస్ మరియు మనోజ్ కోసం. ఔట్రీచ్ పరిచర్య కోసం లక్ష్యంగా ఉన్న గ్రామాల కోసం ప్రార్థించండి.

## సెయింట్ థామస్ ఇంగ్లీష్ స్కూల్

### విక్టర్ జయశీలన్ & ప్రిన్సెస్, స్టాలిన్ జీవ & జ్ఞాన సెల్వరాణి, దయ ఎం హెచ్, సువాజి జయశ్రీ

మిషనరీలు ఖాదీ నుండి పంథేనికి వెళ్లడానికి మరియు పాఠశాలలో వారి బోధనా బాధ్యతను ప్రారంభించడానికి సహాయం చేసినందుకు. 6 నుండి 9 వ తరగతి వరకు పదోన్నతి పొందిన విద్యార్థులందరిని బట్టి. ఈ వేసవిలో వివిధ అనారోగ్యాలు మరియు ప్రమాదాల నుండి సిబ్బంది మరియు విద్యార్థుల రక్షణను బట్టి.

విద్యార్థులందరికి మంచి పరీక్షా ఫలితాల కోసం. బోర్డు పరీక్షల ఫలితాలు పొందిన విద్యార్థులు ఉన్నత చదువుల కోసం మంచి పాఠశాలలు మరియు కళాశాలల్లో చేరాలని. వేసవి సెలవులకు వెళ్లిన విద్యార్థులందరు ఆరోగ్యం మరియు భద్రత కోసం. వారు తమ తమ గ్రామాలలో సాక్ష్యంగా ఉండాలని. మిషనరీ ఉపాధ్యాయులకు మరియు స్థానిక ఉపాధ్యాయులకు దేవుని మార్గంలో విద్యార్థులను నడిపించడానికి మరియు బోధించడానికి దేవుడు జ్ఞానాన్ని ప్రసాదించాలని.

## భాగయ్య

### జెబకుమార్ పెరియసామి & పొన్‌లత

జీసస్ ఫిల్మ్ ద్వారా 14 గ్రామాలకు సువార్త ప్రకటించబడింది. దీని ద్వారా చాలామంది దేవుని ప్రేమ గురించి తెలుసుకున్నారు మరియు సుమారు 5 కుటుంబాలు యేసు గురించి తెలసుకోవడానికి ఆసక్తి చూపించాయి. చర్చికి వంట పాత్రలను అందించిన విశ్వాసులైన నరేష్ మరియు గీతను బట్టి. ఈ వేసవిలో దోహ్నాపూర్ నుండి వారి తల్లిదండ్రులతో సురక్షితంగా ఉన్న మా మిషనరీ పిల్లలను బట్టి.

బజరంగి కుటుంబం సువార్త పట్ల ఆసక్తి చూపుతోంది, కానీ బజరంగి వ్యతిరేకిస్తున్నందున కుటుంబ సభ్యులు క్రీస్తును అంగీకరించడానికి వెనుకాడుతున్నారు. మా సువార్తికుడు సుసిల్ లక్ర తన భూమిలో ముందు భాగాన్ని చర్చి నిర్మించడానికి ఇచ్చారు. చర్చి త్వరలో నిర్మించబడాలని ప్రార్థించండి. పశ్చిమ బెంగాల్ ప్రాంతంలో కొత్త ఫీల్డ్ తెరవడానికి తీసుకున్న అన్ని ప్రయత్నాలు ఫలించాలని.

జూన్ 18
బుధవారం

ఉపవాస ప్రార్థన దినం

పుట్టిన రోజు
రంథోన్ ముర్ము

# పశ్చిమ బెంగాల్

## ఇతాహార్

### అస్తబన్ ఆదిత్య కుమార్ & మణి కుమారి

హత్ముచ్హా మరియు ఉజంతోర్ గ్రామాల నుండి క్రీస్తును రక్షకునిగా అంగీకరించిన ముగ్గురు వ్యక్తులు. 24 గ్రామాలలో 6 రాత్రి సమావేశాలు, 10 ఫిల్మ్ ప్రదర్శనలు మరియు 5 మాస్ ఔట్రీచ్‌ల ను నిర్వహించి సువార్తను ప్రకటించాము. బెల్బాడి గ్రామంలో నిర్వహించిన విజన్ కాస్టింగ్ ప్రోగ్రామ్‌లో 25 మంది పాల్గొన్నారు. ప్రార్థనల ద్వారా విరేచనాల నుండి స్వస్థత పొందిన లె క్రా గ్రామానికి చెందిన జోహాన్ సోరెన్. తీవ్రమైన కడుపు నొప్పితో బాధపడుతూ, ప్రార్థనల ద్వారా స్వస్థత పొందిన సోనాదంగి గ్రామానికి చెందిన సంధిముని సోరెన్ మరియు హత్ముచ్హా గ్రామానికి చెందిన సంజలి హెంబ్రోమ్.

కుస్బోనా గ్రామం మరియు బాలబోన్ గ్రామం నుండి ప్రజలు క్రీస్తును అంగీకరించాలని. ఉజోంటోర్ గ్రామం నుండి సువార్తను స్వీకరించే ప్రజలు త్వరగా క్రీస్తును అంగీకరించాలని. శస్త్రచికిత్స చేయించుకున్న కబీరాజ్ ముర్ము త్వరగా కోలుకోవాలని.

## పకువాహాట్

### రామకృష్ణ & అంజలీ దేవి

సిల్తాని గ్రామంలో రాజన్ సోరెన్ వివాహం ఘనంగా జరిగినందుకు (వారి కుటుంబాన్ని గ్రామ ప్రజలు బహిష్కరించినప్పటికీ). పామ్ సండే సందర్భంగా గ్రామంలోని యువకులు మా విశ్వాసులను కొట్టాలని కోరుకున్నారు, కానీ దేవుడు మమ్మల్ని రక్షించాడు. రాజీవ్ ముర్ము భార్య మాట్లాడలేకపోయింది కానీ ప్రార్థనల ద్వారా దేవుడు ఆమెకు సాధారణ ఆరోగ్యాన్ని పొందింది. సిల్తాని గ్రామంలో పామ్ సండే, అన్ని సంఘాలలో గుడ్ ఫ్రైడే, నీమ్‌దంగా సంఘంలో ఈస్టర్ సేవ ఎటువంటి సమస్యలు లేకుండా బాగా జరిగాయి. నీమ్‌దంగా గ్రామానికి చెందిన తులసి టుడు ఎడమ చేతికి ఉన్న కణితి ఆమె ప్రార్థనల ద్వారా నయమై ఈస్టర్ ఆదివారం నాడు సాక్ష్యం ఇచ్చింది. కోమల్ ముర్ము, మాలిన్ టుడు, కరు హాస్దా, మిథున్ ముర్ము మరియు అబినాష్ ముర్ము వలస పని నుండి సురక్షితంగా తిరిగి వచ్చారు.

మన విశ్వాసులను క్రీస్తు నుండి దూరం చేయడానికి ఇబ్బంది పెడుతున్న సుశీల సోదరుడి పశ్చాత్తాపం కోసం. అంధుడు మరియు మూగయైన అమిత్ సోరెన్ స్వస్థత కొరకు. ముత్రుడంగ గ్రామ విశ్వాసులు ఆదివారం ఆరాధనకు క్రమం తప్పకుండా హాజరు కావడానికి. దేవునికి దూరంగా ఉన్న తన తండ్రి మరియు తల్లికి సోనాలి టుడు సాక్షిగా ఉండటానికి. తన భార్యకు నాల్గవ కాన్పులో కూడా ఆడపిల్ల జన్మించినందున ఇల్లు విడిచి వెళ్ళిన కుత్రుడంగ గ్రామానికి చెందిన సునీల్ ముర్ము తిరిగి వచ్చునట్లు. గ్రామస్తులు గ్రామ గురువును సందర్శించమని బలవంతం చేస్తున్నప్పటికీ, వారి అనారోగ్యం గురించి గోపిన్ బెస్రా కుటుంబం స్థానిక సువార్తికుడిని సంప్రదించినందుకు. వారు విశ్వాసంలో బలంగా ఉండాలని ప్రార్థించండి. వివాదాల కారణంగా విడిపోయిన మంగల్ బెస్రా మరియు సుజోన్ హెంబ్రోమ్ కుటుంబాల కొరకు. బంధువుల అభ్యంతరాల కారణంగా ఆదివారం ఆరాధనకు హాజరుకాని గోపాల్‌పూర్ గ్రామానికి చెందిన చిన్న పోనమ్ ఒరవన్ కోసం.

## జూన్ 19 గురువారం

*పుట్టిన రోజు*

సెల్విన్ యేసుదాస్, శ్రీమతి జోతిలక్ష్మి ఇమ్మానుయేల్ కార్తి

## బాలూర్ఘాట్

### కింగ్స్లీ లివింగ్స్టన్ & ఆర్ డెల్ఫిన్

ఇద్దరు క్రీస్తును రక్షకునిగా అంగీకరించారు. 9 గ్రామాలను ఔట్రీచ్ ద్వారా నంద ర్శించడానికి, 130 గృహ సందర్శనలకు, 12 రాత్రి సమావేశాలకు, 3 మాస్ ఔట్రీచ్ మరి యు 3 సినిమా ప్రదర్శనలకు ప్రభువు సహాయం చేసినందుకు. ఈ ప్రయత్నాల ద్వారా మేము 800 మందిని చేరుకోగలిగాము మరియు 700 కరపత్రాలను పంపిణీ చేయగలిగాము. సువార్తికుడు నయన్ హస్దా మార్గదర్శకత్వంలో తమ బంధువులు మరియు పొరుగువారితో ఉత్సాహంగా సువార్తను పంచుకుంటున్న బెలైన్ ప్రాంతంలోని విశ్వాసులు. చర్చి పెద్దలుగా మన విశ్వాసులను నడిపించడానికి సిద్ధంగా ఉన్న స్వపమ్ కిస్కు కుటుంబం కొరకు. బోన్హాట్ గ్రామంలోని లుక్సీరాం హెంబ్రోమ్ దురాత్మబారి నుండి ప్రార్థనల ద్వారా విముక్తి పొందాడు. ఇప్పుడు అతను క్రీస్తును తన వ్యక్తిగత రక్షకుడిగా అంగీకరించడానికి ఆసక్తి చూపిస్తున్నాడు.

క్రీస్తును తమ రక్షకుడిగా అంగీకరించడానికి ఆసక్తిగా ఉన్న దులాన్ హస్దా, కాండన్ హస్దా, ప్రెసాంటో హెంబ్రోమ్, లుకిరామ్ హెంబ్రోమ్, అవెోల్ సోరెన్ మరియు మరియం కిస్కు కుటుంబాల కోసం. పక్షవాతం నుండి మన విశ్వాసులైన సుబ్రతో హెంబ్రోమ్, మద్యపాన వ్యసనం నుండి షుసాంటో మార్ది మరియు స్వర్ణ ముర్ము స్వస్థత కోసం. రాబోయే సమావేశాలు మరియు కార్యక్రమాల ప్రణాళిక మరియు అమలు కోసం. మిషనరీలు, సువార్తికుల కుటుంబాలు మరియు చర్చి పెద్దల కుటుంబాలు పరిశుద్ధాత్మ శక్తితో నింపబడి పరిచర్య విస్తరించడానికి. మా మిషనరీ పిల్లలు కవిన్ రాయ్ మరియు కేశిక సెలవుల సమయంలో వారి తల్లిదండ్రులతో ఉన్నందున వారిని ప్రభువు వారికి భద్రతను అనుగ్రహించునట్లు.

## కరందిఘి

### కైతిఎంగిన్ వైపే మెలోడీ & డిమ్సోంటింగ్

14 కొత్త గ్రామాలలో సువార్త ప్రకటించబడగా 560 మంది విన్నారు. దేవుడు మాకు 10 గ్రామాలలో రాత్రి సమావేశాలు నిర్వహించడానికి అవకాశం ఇచ్చాడు. 20.04.2025 న ప్రభువు నామ మహిమార్థమై ప్రతిష్ట చేయబడిన కుందర్గావ్‌లోని కచ్చా చర్చి. ఔట్రీచ్ పరిచర్యలో నిమగ్నమైన కొత్త విశ్వాసులను బట్టి. ప్రార్థనల ద్వారా తన శరీరం వాపు నుండి స్వస్థత పొందిన కుందర్‌గావ్ గ్రామానికి చెందిన మారంగ్‌మే ముర్ము.

మన స్థానిక సువార్తికుడు జెతా హెంబ్రోమ్ దేవుని పరిచర్యను నమ్మకంగా చేయడానికి. వెనుకబడిన విశ్వాసులైన బిజయ్ ముర్ము కుటుంబం మరి యు సిబు బాస్కీ కుటుంబం విశ్వాసంలోకి తిరిగి రావడానికి. 10 గ్రామాలలో జరగబోయే రాత్రి సమావేశాలు మరియు 8 గ్రామాలలో ఫిల్మ్ ప్రదర్శన కోసం. ఈ నెల 12 మంది క్రీస్తును అంగీకరించడం లక్ష్యంగా పెట్టుకోవడం కోసం. సోహర్గావ్ గ్రామం నుండి క్రీస్తుపై విశ్వాసం కారణంగా బహిష్కరించబడిన కొత్త విశ్వాసుల కోసం. స్థానిక సువార్తికుల అవసరం కోసం. మన విశ్వాసులు అవిశ్వాసులకు మంచి ఉదాహరణగా నిలిచి, వారు కూడా యేసును అంగీకరించేలా.

## జూన్ 20
శుక్రవారం

**పుట్టిన రోజు**

ఎస్. కార్తికేయన్, ఆర్. విజయకుమార్, కృషన్ కుమార్, లుంజలల్ సాంగ్సట్, కె. బసవరాజ, పి. భూపతి

## సంసి

### దీపరత్న & మిథిలేష్

నలుగురు సభ్యులతో కూడిన ఓరాన్ కుటుంబం క్రీస్తును అంగీకరించింది. అవిశ్వాసుల మధ్య 15 ఔట్రీచ్ నైట్ సమావేశాలు సజావుగా జరిగాయి. లుఖి రక్త వాంతుల, దురుత్మా ప్రభావం నుండి విడుదల పొందింది. గుడ్ ఫ్రైడే మరియు ఈస్టర్ నాడు కార్యక్రమాలు నిర్వహించడానికి దేవుడు సహాయం చేసాడు మరియు విశ్వాసులు యేసు పునరుత్థాన దినం రోజున ఆనందంతో ఉదయాన్నే కొవ్వొత్తుల కవాతు చేశారు.

రాబోయే సామూహిక బహిరంగ సభ కార్యక్రమం, రాత్రంతా ప్రార్థన, మహిళల ప్రార్థన సమావేశం, యువత బైబిల్ అధ్యయనం మరియు విబిఎస్ కోసం. ఈ నెల మెగా కార్యక్రమం కోసం, 6 గ్రామాలలో డ్రామా బహిరంగ సభ జరుగుతుంది, దీని ద్వారా ప్రజలు క్రీస్తు గురించి తెలుసుకోవాలి. వారి సంఘానికి చర్చి నిర్మించడానికి భూమిని పొందాలి. సాంసి సమీపంలోని పరాక్రమ్ గ్రామ ప్రజలు యేసు గురించి తెలుసుకోవాలి.

## మాల్దా

### ఉదీప్త కుమార్ బాగ్ & సుర్జ్యకాంతి

దేవుని దయతో విజయవంతంగా మరియు శాంతియుతంగా జరిగిన వివాహ వేడుకను బట్టి. బైక్ ప్రమాదం మరియు పాము కాటు నుండి సమయ్ వహారియాకు లభించిన రక్షణను బట్టి. గుడ్ ఫ్రైడే మరియు ఈస్టర్ సేవను విజయవంతంగా నిర్వహించినందుకు. విశ్వాసులకు, స్థానిక సువార్తికులకు మరియు సాధారణ స్వచ్ఛంద సేవకులకు లభించిన మంచి ఆరోగ్యం మరియు రక్షణను బట్టి.

పంథేని పాఠశాల మరియు హాస్టల్‌కు వెళ్లడానికి సిద్ధమవుతున్న పిల్లల కోసం. ఈ ఆర్థిక సంవత్సరం లక్ష్యం సాధించబడటం కోసం. ఈ నెలలో రాబోయే కార్యక్రమాల కోసం. సుడానీ మరియు శీతల్‌పూర్ ప్రాంత పరిచర్య పెరగాలని మరియు చాలామంది క్రీస్తును అంగీకరించునట్లు.

## నూతన హృదయం

కర్ణాటకలోని మలూర్ ఫీల్డ్‌లో, ఒక అవిశ్వాసి కుటుంబానికి చెందిన 3 సంవత్సరాల చిన్నారి తనుశ్రీ హృదయంలో రంధ్రం ఉంది. ఆ కుటుంబం జయమంగ్ల గ్రామంలో నివసిస్తుంది, అక్కడ మాకు ఒక సంఘం ఉంది. ఆమె తల్లి తనుశ్రీని ఆదివారం ఆరాధనకు తీసుకువచ్చింది. తనుశ్రీకి ఇంకా 2 వారాలు మాత్రమే జీవించే అవకాశం ఉందని వైద్యులు చెప్పారని ఆమె తెలియజేసింది. సంఘం ఆమె కోసం తీవ్రంగా ప్రార్థించింది మరియు ప్రభువు వారి ప్రార్థనలు విన్నాడు. తనుశ్రీ ఇప్పుడు బాగానే ఉంది మరియు వారు క్రమం తప్పకుండా ఆరాధనకు హాజరవుతున్నారు.

## జూన్ 21
శనివారం

*పుట్టిన రోజు*

శ్రీమతి గెట్జియా పాల్‌రాజ్, సి. జాన్ కుమార్,

శ్రీమతి సువేంద్ర మార్తబహన్ బొదర్

## రాణిగంజ్ (న్యూ)

### జె జెరాల్డ్ జేవియర్ & జ్యోత్స్న

6 గ్రామాలలో సువార్త ప్రకటించబడినందుకు. 7 సంవత్సరాల బాలిక దిసా బౌరి తీవ్రమైన జ్వరంతో బాధపడుతుండగా ఉపవాసం ఉండి ప్రార్థన చేసినప్పుడు ఆమె స్వస్థత పొందింది. ప్రార్థనకు హాజరవుతూ యేసుపై విశ్వాసం కలిగి ఉన్న కొత్త కుటుంబాలను బట్టి. బోగ్రా మరియు పర్సుండి అనే రెండు ప్రదేశాలలో ప్రార్థన ప్రారంభించడానికి దేవుడు అనుమతించాడు. సువార్త ప్రచారం విస్తరిస్తున్నందున కొత్త పరిచయాలను బట్టి. మిషనరీలను 2 పెద్ద ప్రమాదాల నుండి రక్షించినందుకు. పరిచర్యలో చాలా సహాయకారిగా ఉన్నప్పటికీ నిరుద్యోగిగా మరియు ఆర్థిక సంక్షోభం కారణంగా చాలా బాధపడ్డ ఉత్పల్ బౌరికి ప్రభువు ఉద్యోగం ఇచ్చారు.

ప్రార్థనకు హాజరయ్యే కొత్త కుటుంబాలు యేసును తమ వ్యక్తిగత రక్షకుడిగా అంగీకరించడానికి వారి హృదయాలను ప్రభువు తెరుచునట్లు. యేసును అంగీకరించడానికి సిద్ధంగా ఉన్న వ్యక్తులకు, విశ్వాసాన్ని ఒప్పుకోవడంలో అన్ని అడ్డంకులు తొలగిపోవడానికి. పుట్టుకతోనే వికలాంగుడైన 14 సంవత్సరాల అనిఖేత్ కోసం. దేవుడు అతన్ని అన్ని బంధనాల నుండి విముక్తి చేసి పూర్తిగా స్వస్థపరచాలని. ఎందుకంటే వారి కుటుంబంలో దాదాపు 50 మంది అతని స్వస్థత కోసం ఎదురు చూస్తున్నారు. అది కుటుంబం యేసును అంగీకరించడానికి ఒక మలుపు అవుతుంది. పరిచర్యలో పాల్గొనకుండా అడ్డుకుంటున్న ఉత్పల్ బౌరి యొక్క స్వస్థత కోసం. మనం ప్రార్థన ప్రారంభించాలనుకుంటున్న కొత్త గ్రామమైన ఉఖ్రాలో సువార్తకు తలుపులు తెరువబడునట్లు. కుటుంబంలో వివాదాన్ని ఎదుర్కొంటున్న పూజకు దేవుడు సమాధానాన్ని అనుగ్రహించునట్లు.

## ఛత్తీస్‌ఘర్

## హట్టి

### దినేష్ కుమార్ & నీతు

జోకెడా మరియు జాంబోని గ్రామాలలో ఆరాధన సేవలకు హాజరవుతున్న కొత్త కుటుంబాలను బట్టి. 6 కొత్త గ్రామాలలో సువార్త పంచుకోబడింది. మాగండ్ ప్రజా సమూహం నుండి ఒక కొత్త కుటుంబం ఆరాధన సేవకు హాజరవుతోంది. సరైన క్రైస్తవ జీవిత భాగస్వామిని దేవుడు రాంసిలాకు ఇచ్చాడు. 2 రోజుల ఉపవాస ప్రార్థన మరియు అన్ని ఆదివారం సేవలు బాగా జరుగుతున్నాయి.

రానా రఘుమాలి, జగదీష్ మరియు అతని సోదరుడు ప్రదీప్ ప్రభువును అంగీకరించడానికి. పరిచర్యలో మద్దతు ఇవ్వడానికి దేవుడు ఇద్దరు కొత్త స్థానిక సువార్తికులను ఇచ్చునట్లు. పిడియా చర్చి సభ్యులందరూ చర్చి సేవకు హాజరగునట్లు. ఈ ఆర్థిక సంవత్సరానికి ఇచ్చిన లక్ష్యాన్ని చేరుకోవడానికి.

జూన్
22
ఆదివారం

*పుట్టిన రోజు*

ఆర్.ఎస్. షణ్ముగం, ఎవిలెన్ పకియా, ఎ. మహేంద్రన్, శ్రీమతి రస్మిరాణి అభిగల్ ఖారా

# ఒడిశా

## జగన్నాథ్‌పూర్

అన్ని చర్చిల స్థానిక సువార్తికులకు నిర్వహించిన శిక్షణ శిబిరం. ఔట్రీచ్ పరిచర్య ఫలవంతంగా జరిగింది. బరఝుమ్డా గ్రామంలో నిర్వహించిన మహిళా శిబిరానికి హాజరై దేవుని వాక్యాన్ని విన్న 350 మంది. తీవ్ర వ్యతిరేకత మధ్య విశ్వాసంలో బలంగా ఉన్న తిరిపూరు, పరబసేయ మరియు కిటికెంద్రు గ్రామాల నుండి వచ్చిన విశ్వాసులు.

తోవర్సాయి డయోసెస్ నాయకులు, స్థానిక సువార్తికులు, విశ్వాసులు ఔట్రీచ్ పరిచర్యలో సువార్తను వ్యాప్తి చేయుడానికి తీసుకున్న ప్రయత్నాలను దేవుడు ఆశీర్వదించాలని. కిటికొండ్ గ్రామానికి చెందిన బిజే, త్రియా, కాను మరియు లాహెూరిలకు వ్యతిరేకంగా కేసులో సానుకూల తీర్పు వచ్చునట్లు ప్రభువు కార్యం కొరకు. నక్సల్స్ ముట్టడి ఉన్న సారండ అడవిలో నివసించే సంతాల్, హో, కోఫే, లోహార్ మరియు ఒడియా ప్రజా సమూహంలలో జరిగే పరిచర్యను దేవుడు ఆశీర్వదించబడి ప్రభువును రక్షకునిగా అంగీకరించునట్లు.

# గుజరాత్

## సూరత్

### రె.వి. మాధవరాయ్ (రిటైర్డ్) & జెబతంగం

తమ విశ్వాసాన్ని ఒప్పుకోవడానికి సిద్ధంగా ఉన్న 7 గురు వ్యక్తులు. కాలులోని మోనిష్‌భాయ్ క్యాన్సర్ నుండి పూర్తిగా స్వస్థత పొంది తిరిగి సంఘానికి వచ్చాడు. రాత్రి సమావేశాలు, బైబిల్ అధ్యయనం, పాషన్ వీక్ ప్రత్యేక రాత్రి సమావేశాలు, గుడ్ ఫ్రైడే మరియు ఈస్టర్ సేవలను నిర్వహించడానికి మరియు అర్ధరాత్రి ప్రయాణాలలో మిషనరీ కుటుంబానికి మరియు విశ్వాసులకు దేవుని కాపుదల మరియు భద్రతను బట్టి. మా విశ్వాసులు 40 రోజుల ప్రార్థన గొలుసులో పాల్గొన్నారు. జామ్నానగర్‌లోని గది మరమ్మత్తులు చేయించుటకు అనుమతి మరియు ఆర్థిక అవసరతలు తీరునట్లు

తమ విశ్వాసాన్ని బహిరంగంగా ఒప్పుకోవడానికి సిద్ధంగా ఉన్నవారి కోసం. అర్జున్‌భాయ్‌ను మద్యపాన వ్యసనం నుండి విడిపించబడునట్లు మరియు అర్జున్‌భాయ్-అనితాబెన్ కుటుంబాన్ని దేవుడు బిడ్డలతో ఆశీర్వదించునట్లు. ప్రమాదం జరిగి తీవ్రంగా గాయపడి సివిల్ ఆసుపత్రిలో చేరిన సోనిబెన్ స్వస్థత పొందాలని. తప్పుడు ఆరోపణల కారణంగా జైలులో ఉన్న గీతాబెన్ కుమారుడు కునాల్ విడుదలగునట్లు.

## జూన్ 23

సోమవారం

***పుట్టిన రోజు***

శ్రీమతి మీనా కింగ్లే ఐజక్ జాన్సన్, శ్రీమతి ప్రబీన రాణి బిస్వో రంజన్, రామసామి వి. జెరోం

## ఖేర్గాం హాస్టల్

### కుమారన్ జి & జెలిన్ కె

పరీక్షా ఫలితాలు పొందిన హాస్టల్ విద్యార్థులు ఎటువంటి అడ్డంకులు లేకుండా ఉన్నత విద్యను కొనసాగించడానికి. వేడి వాతావరణం ఉన్నప్పటికీ, దేవుడు హాస్టల్ పిల్లలను రక్షించాడు. హాస్టల్‌ను సందర్శించి పిల్లలతో సమయం గడిపిన ముంబై ప్రార్థనా బృంద నాయకులను బట్టి. విద్యా సంవత్సరం అంతటా అన్ని రకాల సమస్యలను అధిగమించడానికి దేవుడు సహాయం చేసినందుకు.

గర్భాశయ సమస్యతో సుసిలాబెన్ స్వస్థత కొరకు. కాలికి గాయమై 3 కుట్లు పడిన మహుల్ కోల ుకోవాలని. కరణ్ మరియు అర్పిత్ మడమల మీద ఉన్న కురుపులు తొలగిపోవునట్లు. ఆశిష్ చెవి నొప్పి నుండి మరియు వికిన్సివా మరియు దిల్సన్ శరీర అలెర్జీ నుండి స్వస్థత కొరకు. హాస్టల్ కోసం వార్డెన్ మరియు వంటవారి పోస్టులకు నిబద్ధత కలిగిన సిబ్బందిని పొందడానికి.

## కావంత్

### అఖిలేష్ కుమార్ & కిరణ్ దేవి

క్రీస్తును అంగీకరించి, తమ విశ్వాసాన్ని ఒప్పుకోవడానికి సిద్ధంగా ఉన్న 15 మంది కోసం. గత 40 రోజులుగా కడుపు నొప్పితో బాధపడుతున్న మహుదబరి గ్రామానికి చెందిన మన విశ్వాసి శైలేష్ లెంట్ సమయంలో తన అనారోగ్యం కోసం ప్రార్థించగా ప్రభువు అతనిని స్వస్థపరిచాడు. 3 కొత్త గ్రామాలలో సవార్త ప్రకటన జరిగింది. మూడు వారాల పాటు మూత్రంలో రక్తంతో బాధపడుతున్న సుమిత్‌భాయ్ ఇప్పుడు ప్రార్థనల ద్వారా స్వస్థత పొందాడు. గత 8 నెలల ుగా కురుపులతో బాధపడుతున్న కోడియాకు చెందిన విశాల్‌భాయ్‌ప్రార్థనల ద్వారా స్వస్థత పొందాడు.

తారస్వా గ్రామానికి చెందిన జయరాంభాయ్, గీతాబెన్, సునీల్ మరియు రమేష్‌భాయ్‌లకు చెవి ఇన్ఫెక్షన్ మరియు వినికిడి లోపంతో బాధపడుతున్నారు. ఉంబాలా గ్రామానికి ఔట్రీచ్ పరిచర్య కోసం వెళ్ళినప్పుడు అక్కడ 15 మంది గుమిగూడి మమ్మల్ని వ్యతిరేకించారు మరియు గ్రామంలోకి కూర్చోవడానికి లేదా ప్రవేశించడానికి అనుమతించలేదు. ప్రభువు వారి హృదయాలను మార్చునట్లు ప్రార్థించండి. కేశర్‌పురా గ్రామానికి చెందిన రేఖాబెన్‌కు కణితి కోసం ఇప్పటికే 3 ఆపరేషన్లు జరిగాయి, ఇప్పుడు మరొక ఆపరేషన్ చేయించుకోవాలని డాక్టర్లు సిఫార్సు చేస్తుండగా ప్రభువు ఆమెను సంపూర్ణంగా స్వస్థపరచునట్లు. గత 5 నెలలుగా మూత్రంలో రక్తంతో బాధపడుతున్న మన విశ్వాసి సేవిబె న్ స్వస్థత కోసం. రాబోయే విబిఎస్, కుటుంబ సమావేశాలు మరియు యువత సమావేశాలు చర్చిలలో ఎటువంటి సమస్యలు లేకుండా నిర్వహించబడునట్లు.

**జూన్ 24**
మంగళవారం

*పుట్టిన రోజు*

పి. పాల్‌రాజ్ అబ్రహాం,
శ్రీమతి రష్మిత రాణి రౌత్ హేమంత్

## నస్వాడి

### హెన్రీ సోలమన్ & ఏంజెల్ జెబా

2 కొత్త గ్రామాలలో సువార్త ప్రకటించాము. 23 కొత్త వ్యక్తులు మరియు 2 కుటుంబాలు సువార్తను ఆసక్తిగా స్వీకరించాయి. 5 కాటేజ్ ప్రార్థనలు నిర్వహించబడ్డాయి మరియు మా స్థానిక సువార్తికులు 43 కుటుంబాలను ఇంటింటికి సందర్శించడానికి దేవుడు సహాయం చేశాడు. 9 మహిళా ప్రార్థన కూడికలు నిర్వహించబడ్డాయి. రెలియంభ గ్రామంలో పెద్దలు మరియు స్థానిక సువార్తికుల శిక్షణ నిర్వహించబడింది. మా ఫీల్డ్ యువత కోసం రెండు ఆన్‌లైన్ ప్రార్థన సమావేశాలు నిర్వహించబడ్డాయి. వజియా భాయ్ కుటుంబాన్ని ప్రమాదం నుండి రక్షించినందుకు. జితేంద్ర కుటుంబం వ్యతిరేక ప్రజల పట్ల ప్రేమను చూపించడానికి దేవుడు సహాయం చేశాడు. గుడ్ ఫ్రైడే మరియు పునరుత్థాన ఆదివారం సేవల సమయంలో దేవుని నడిపింపు మరియు ఆయన రక్షణను బట్టి.

యేసుక్రీస్తును తమ వ్యక్తిగత రక్షకుడిగా అంగీకరించడానికి సిద్ధంగా ఉన్న గాడి గ్రామానికి చెందిన కేమా భాయ్, హుంజీ భాయ్ మరియు జంతర్ గ్రామానికి చెందిన దివతి భాయ్ కోసం. సువార్తను స్వీకరించిన గనేర్వాట్ గ్రామ ప్రజలు యేసుక్రీస్తును అంగీకరించాలని. పిసైదా గ్రామానికి చెందిన కొత్త విశ్వాసి దీపా బెన్ మరియు మాతా సకల్ గ్రామానికి చెందిన రసల్ భాయ్ మానసిక అనారోగ్యం నుండి పూర్తిగా స్వస్థత పొందాలని. 5 గ్రామాలలో మేము నిర్వహిస్తున్న రాబోయే విబిఎస్ కార్యక్రమం కోసం. వేసవి సెలవుల సమయంలో హాస్టల్ పిల్లల ఆధ్యాత్మిక జీవితం కోసం. రాబోయే కుటుంబ సమావేశం మరియు ప్రాంతాల వారీగా విశ్వాసుల మేళా కోసం ప్రార్థించండి.

## మోటపోండా

### మార్కస్ మాల్టో & సారా మాల్టో

14 మంది యేసుక్రీస్తును అంగీకరించారు మరియు వారి విశ్వాసాన్ని ఒప్పుకున్నారు. దేవుని వాక్యాన్ని చదవడానికి మరియు తెలుసుకోవడానికి వచ్చే కొత్త వ్యక్తుల కోసం మేము 3 కొత్త గుజరాతీ బైబిళ్లను ఇవ్వగలిగాము. ధడడ్కువ్వా గ్రామం నుండి రాజేష్ భాయ్ మరియు కాలాబెన్ మందిరానికి వచ్చినప్పుడు సమాధానము మరియు శాంతిని పొందుకోగలుగుతున్నారు. పామ్ సండే మరియు ఈస్టర్ సేవలు ప్రభువుకు మహిమకరంగా జరిగాయి. ఈ సందర్భంగా దాదాపు 300 మందికి పైగా ప్రజలు చర్చికి వచ్చి క్రీస్తు సువార్తను విన్నారు. గృహ దర్శనాల ద్వారా 25 మందికి సువార్తను పంచుకోవడానికి ప్రభువు మాకు సహాయం చేశారు.

మళ్ళీ చర్చికి హాజరు కావడానికి సిద్ధంగా ఉన్న వెనుకబడిన కుటుంబాలను ప్రభువు నడిపించునట్లు. సువార్తకు ప్రతిస్పందిస్తున్న 5 కొత్త కుటుంబాల కోసం. రాబోయే విబిఎస్ కార్యక్రమం కోసం, దేవుడు అన్ని అవసరాలను తీర్చాలని మరియు పిల్లలు యేసును అంగీకరించాలని. యువత సమావేశం మరియు విశ్వాసుల కుటుంబ పునరుజ్జీవన కార్యక్రమాలు ఆశీర్వాదంగా ఉండునట్లు.

జూన్
25
బుధవారం

ఉపవాస
ప్రార్థన దినం

### పుట్టిన రోజు

శ్రీమతి జెనిల పాన్ మలర్ సెలిన్,
శ్రీమతి ప్రియా హెప్సి అలెక్స్

## సిల్వాసా

### డేవిడ్సన్ రాజాసింగ్ & కన్మణి

కల్పేష్ భాయ్ కిడ్నీ వైఫల్యం నుండి నిరంతర ప్రార్థనల ద్వారా స్వస్థత పొందింది. వాస్నా గ్రామానికి చెందిన జోతిబెన్ ఉపవాసం ఉండి ప్రార్థన చేసినప్పుడు ఛాతీ నొప్పి నుండి స్వస్థత పొందింది. యువత సినానా రంతాలో పాల్గొన్న 200 మంది యువకులు ఆశీర్వదించబడ్డారు.
దుతి మరియు కంస చర్చిలు ప్రభువులో ఆధ్యాత్మికంగా ఎదగాలని. దిలీప్ భాయ్ మరియు అంజలి బెన్ కుటుంబాలను దేవుడు పిల్లలతో ఆశీర్వదించాలని. శిబిరానికి హాజరైన యువత పవిత్రమైన మరియు సాక్ష్య జీవితాన్ని గడపాలని. దైయుని మరియు రఘాటిపాడ గ్రామాలలో చర్చిలను నిర్మించడానికి పంచాయతీ అధికారుల అనుమతి కొరకు.

# దాద్రా నగర్ హవేలి

## ఖాన్వెల్

### అరుల్ అసీర్ డి & సుగుణ ఎల్

ఆడుకుంటూ పక్కటెముక విరిగి ప్రార్థనల ద్వారా పూర్తిగా స్వస్థత పొందిన ఒక సం॥ము బాలుడు జాక్సన్‌ను బట్టి. 23 సం॥రాలుగా కాలులో గాయంతో బాధపడుతున్న కిన్నోలి గ్రామానికి చెందిన విలాస్ భాయ్ ప్రార్థనల ద్వారా స్వస్థత పొందాడు. యేసును తమ వ్యక్తిగత రక్షకుడిగా అంగీకరించిన 10 కుటుంబాలను బట్టి.
మన విశ్వాసుల కోసం ప్రభుత్వ పథకం క్రింద నిర్మిస్తున్న గృహాలకు సరైన సమయంలో నిధులు మంజూరు చేయాలని మరియు వర్షాకాలం ముందు నిర్మాణ పనులు పూర్తి కావాలని. డోలారా గ్రామానికి చెందిన లాషిబెన్ మరియు పర్జాయ్ గ్రామానికి చెందిన దినేష్ భాయ్ వారి నరాల సమస్య నుండి స్వస్థత పొందాలని. 5 సంవత్సరాల వయస్సు గల మాట్లాడలేని దినేష్ భాయ్ కుమారుడు పూర్తిగా స్వస్థత పొందాలని.

## తప్పిపోయిన వారు కనుగొనబడ్డారు

పంజాబ్‌లోని అహ్మద్‌పూర్ మండి ఫీల్డ్‌కు చెందిన సాజన్ యొక్క భార్య సర్బ్‌జిత్ కౌర్ సాధారణంగా ఆన్‌లైన్ ప్రార్థనకు హాజరవుతారు. ప్రార్థనా బృందం సభ్యురాలిగా నటిస్తూ ఒక చొరబాటుదారుడు ఆమెతో మాట్లాడటం ప్రారంభించాడు. ప్రార్థనకు పిలిచే నటిగా, ఒక రోజు అతను ఆమెను మరియు ఆమె పిల్లలను కొన్ని మంత్రాలను ఉపయోగించి ఇంటి నుండి దూరంగా తీసుకెళ్లాడు. అతను వారిని హిమాచల్ పర్వత ప్రాంతంలోని తన స్థలానికి తీసుకెళ్లి వారిని ఇబ్బంది పెట్టాడు. సర్బ్‌జిత్ మరియు ఆమె పిల్లలు 25 రోజులుగా కనిపించకుండా పోయారు. వారి కుటుంబ సభ్యులందరూ చాలా ఆందోళన చెందుతు వారి కోసం వెతుకుతున్నారు. మేమందరం కలిసి ఆమె తిరిగి తీసుకురావాలని ప్రార్థించగా ఆమె కుటుంబ సభ్యులు సర్బ్‌జిత్ మరియు ఆమె పిల్లలను అమృత్సర్ సమీపంలో కనుగొని తిరిగి తీసుకువచ్చారు. ఈ సంఘటన తర్వాత వారి కుటుంబంలో శాంతి లేదు. ఆ కుటుంబంలో ప్రభువు శాంతిని ప్రసాదించునట్లు ప్రార్థించండి.

జూన్
26
గురువారం

**పుట్టిన రోజు**

పి. ఇమ్మానుయేల్ కార్తి, శ్రీమతి సునీత మరాండి సుశీల్

# మహారాష్ట్ర

## ఖండ్బారా నవపూర్

### తిమ్మన్న ఏ తిమోతి & మమత జెవి

తారాపూర్, జామ్దా, వాకిపాడ మరియు కోల్గర్ గ్రామాలలో నిర్వహించిన విశ్వాసుల శిక్షణ శిబిరానికి 120 మందికి పైగా ప్రజలు హాజరయ్యారు. రెండు కొత్త గ్రామాలైన హర్నిపాడ మరియు ఖండపాడలకు సువార్త చేరుకుంది మరియు మేము కొత్త నిబంధనను అందించాము. ఈ గ్రామాలలో అనేక ఇతర పుస్తకాలను పంపిణీ చేసాము. విజయవంతంగా నిర్వహించిన వివిధ శిబిరాలు మరియు సమావేశాలలో 6 గ్రామాల నుండి 420 మంది పాల్గొన్నారు. ఒక సంవత్సరం పాటు ప్రార్థనల ద్వారా కామెర్లు నుండి ఉపశమనం పొందిన శోబాష్ దాదా. ఆదివారం ఆరాధనకు హాజరయ్యే ఇద్దరు కొత్త వ్యక్తులను బట్టి.

నవగావ్, కోల్గర్ గ్రామాలలో చర్చి నిర్మాణానికి భూమి మరియు ప్రభుత్వ అనుమతుల కోసం, విశ్వాసుల ఇళ్లలో ప్రత్యేక ప్రార్థనలు మరియు సమావేశాలు నిర్వహించడం కష్టతరమైనదిగా ఉంది. మానసిక రుగ్మతతో బాధపడుతున్న తినలేని స్థితిలో ఉన్న బేబీ కిసాన్ పూర్తిగా స్వస్థత కోసం. సికిల్ సెల్ వ్యాధితో బాధపడుతున్న అమిత్ మరియు శాంతి బాయి స్వస్థత కోసం. సూరత్, పూణే, నాసిక్ మరియు ముంబైలకు వలస వెళ్ళే మన విశ్వాసుల రక్షణ కోసం. మూత్రపిండాల సమస్య వలన మూత్ర విసర్జన చేయలేని స్థితిలో బాధపడుతున్న అర్జున్ దాదా కోసం. రాబోయే అన్ని పరిచర్య కార్యక్రమాల కోసం ప్రార్థించండి.

## పింపల్నేర్/జీర్నిపాద సక్రి

### బాలాజీ నేతలం &జగదీశ్వరి

థెంబా గ్రామంలో నిర్వహించిన సువార్త సమావేశానికి 42 మంది హాజరవ్వగా 5 గురు యేసుక్రీస్తును తమ వ్యక్తిగత రక్షకుడిగా అంగీకరించారు. మా ప్రార్థన సమావేశాలకు వస్తున్న 4 కొత్త కుటుంబాలను బట్టి. 8 ప్రదేశాలలో ఒకరోజు ఉపవాస ప్రార్థన, 2 రోజుల విబిఎస్ సమావేశం మరియు మలన్‌గావ్ చర్చిలో ఒకరోజు చర్చి పెద్దల సమావేశం నిర్వహించగలిగాము. చర్చి పెద్దల నుండి మాకు మంచి స్పందన వచ్చింది మరియు సంఘం అభివృద్ధి గురించి చర్చించగలిగాము.

అఖాడ గ్రామంలో వారపు ప్రార్థన సమావేశాలను ప్రారంభించునట్లు. ఫీల్డ్‌లోని అనేక కొత్త గ్రామాలలో పరిచర్య ప్రారంభం కావడానికి. జరుగుతున్న పరిచర్య మరియు 30 గ్రామాలలో నిర్వహించబడుతున్న విబిఎస్ కార్యక్రమం కోసం. చాలామంది పిల్లలు పాల్గొని ఆశీర్వదించబడాలని. నడవలేని, మాట్లాడలేని, కూర్చోలేని స్థితిలో ఉన్న మాయ యొక్క పూర్తి స్వస్థత కోసం. పంచమౌలి సమాజం కోసం చర్చి నిర్మించడానికి అవసరమైన భూమి కోసం.

## జూన్ 27
### శుక్రవారం

**పుట్టిన రోజు**

శ్రీమతి చార్లెట్ జెసింత సెల్విన్, శ్రీమతి లిల్లి రాణి విన్సెంట్ ప్రేమరాజ్, శ్రీమతి లుంచింగ్ పుంసొచిన్

## క్రక్స్

### ఆర్. థామస్

డేటాను నవీకరించడానికి ప్రభువు మా మిషనరీకి సహాయం చేసాడు. నీట్ పరీక్ష రాయగలిగిన మా మిషనరీ కుమార్తెను బట్టి.

న్యాయాధిపతుల పుస్తకాన్ని అనువదిస్తున్న వెుహర్సాయి మరియు పాటల పుస్తకాన్ని అనువదిస్తున్న పాలోస్‌కు దేవుని జ్ఞానం మరియు నడిపింపు కొరకు. ఫీల్డ్ ఆఫీస్‌లో జరుగుతున్న పునరుద్ధరణ పనులు త్వరగా పూర్తి కావాలని. మంచి వంట మనిషి కొరకు.

# కర్నాటక

## మాలూరు

### కిషాంత లిమ్మ & ప్రమీలా సింగ్

మా విశ్వాసి లావణ్య మరియు ఆమె కుటుంబం వారి ఇంటి దగ్గర చిరుతపులి నుండి రక్షించబడ్డారు. ఈ నెలలో ఎటువంటి అడ్డంకులు లేకుండా పరిచర్య చేయడానికి దేవుడు మాకు సహాయం చేశాడు. ఒక వ్యక్తి క్రీస్తును తన వ్యక్తిగత రక్షకుడిగా అంగీకరించి తన విశ్వాసాన్ని ఒప్పుకున్నాడు. మా చర్చి పెద్ద రాజమ్మ కిడ్నీ ఆపరేషన్ విజయవంతంగా జరిగింది.

గత 4 సంవత్సరాలుగా పక్షవాతంతో బాధపడుతున్న రమేష్ కోసం. మా అన్వేషకులలో ఒకరైన జోనార్దన్ కుటుంబ కోర్టు కేసు పరిష్కారం కావాలని. మా విశ్వాసుల పిల్లలు వారి 10, ఇంటర్ మరియు డిగ్రీ పరీక్షలలో మంచి ఫలితాలు పొందాలని.

## షిగ్గావన్

### నరేంద్ర కుమార్

ఎన్ఎస్ఎం పిల్లలు మరియు విశ్వాసుల పిల్లలందరూ 12 వ తరగతిలో మంచి మార్కులతో ఉత్తీర్ణులయ్యారు. సవిత 92% స్కోర్ చేసింది. కిడ్నీ ఇన్ఫెక్షన్ కోసం ఆసుపత్రిలో చేరిన గిరిజమ్మ ప్రార్థనల ద్వారా దేవునిచే స్వస్థత పొందింది. ఈ నెలలో ఆమె యేసుక్రీస్తును తన వ్యక్తిగత రక్షకుడిగా అంగీకరించింది. 4 కొత్త గ్రామాల నుండి 545 మంది కొత్త వ్యక్తులు సువార్త విన్నారు మరియు ఒకరు ప్రభువును అంగీకరించారు. ప్రార్థనల ద్వారా దీప 4 సంవత్సరాల తర్వాత అద్భుతంగా గర్భం దాల్చింది. ఈస్టర్, పామ్ సండే మరియు గుడ్ ఫ్రైడే సేవలు ఎటువంటి అడ్డంకులు లేకుండా ప్రభువుకు మహిమకరంగా జరిగాయి.

విబిఎస్‌కి హాజరైన పిల్లలు ప్రభువులో ఎదగడానికి మరియు పరిణతి చెందడానికి. స్థానిక నాయకులు, తహశీల్దార్, డిసి మరియు ఎంఎల్ఎ లను మేము సంప్రదిస్తున్నందున శ్మశాన వాటిక సమస్యలు పరిష్కారం కావడానికి. మాల్లవ మరియు ఆమె కుటుంబం మంత్రవిద్య వల్ల పక్షవాతంతో బాధపడుతున్నందున, దేవుడు ఆమెకు నడవడానికి మరియు మాట్లాడటానికి సహాయం చేయునట్లు. ఈ సంవత్సరం లక్ష్యాలను చేరుకోవడంలో ప్రభువు నడిపింపు కొరకు. ఆర్ఆర్‌బి పరీక్ష రాస్తున్న మా విశ్వాసి పుష్ప బాగా రాణించి ప్రభుత్వ ఉద్యోగానికి ఎంపిక కాగలుగునట్లు.

జూన్
28
శనివారం

*పుట్టిన రోజు*

శ్రీమతి సెల్వి ధైవనాయగం

## హలియాల్

### తంగ్లాల్ జౌ & నెమ్జావా

బోరుబావి తవ్వి ప్రార్థన మరియు ఉపవాసంతో పుష్కలంగా నీరు పొందిన రుద్రేష్ కుటుంబం. బిడ్డ కోసం ప్రార్థిస్తున్న శాంత గర్భం దాల్చింది. రెండు చోట్ల ఎటువంటి సమస్యలు లేకుండా నిర్వహించిన ఔట్రీచ్ ఫిల్మ్ మినిస్ట్రీ. చాలా సంవత్సరాలుగా మోకాలి నొప్పితో బాధపడుతున్న ఎల్లమ్మె ఇత్తగికి ఉపవాసం మరియు ప్రార్థనతో స్వస్థత పొందింది. విద్యా మరియు మల్లవలకు సాధారణ ప్రసవం జరిగింది మరియు దేవుడు ఇద్దరికీ ఆరోగ్యకరమైన మగపిల్లలతో దీవించాడు.

మేము పంచాయితీ ఆఫీసు నుండి నంద్‌గడ్ చర్చి భూమికి సంబంధించి ఎటువంటి అడ్డంకులు రాకుండునట్లు. ఎటువంటి సమస్యలు లేకుండా నంద్‌గడ్‌లో చర్చిని నిర్మించడానికి దేవుడు మాకు సహాయం చేయాలని. చర్చి నిర్మాణం కోసం ఇట్టిగిలో మాకు ఒక భూమి లభించాలని. తమ విశ్వాసాన్ని ఒప్పుకోవడానికి సిద్ధంగా ఉన్నప్పటికీ ఆలస్యం చేస్తున్న వారిలో హృదయ మార్పు కోసం. అప్పుల్లో కూరుకుపోయి శాంతి లేకుండా ఉన్న రేణుకా నంద్‌గడ్ కుటుంబం కోసం. ఈ సం॥ము పరిచర్య లక్ష్యాలను సాధించుటలో దేవుని సహాయం మరియు నడిపింపు కొరకు.

# ఆంధ్రప్రదేశ్

## కుప్పం

### వెంకటేసన్ & శశికళ

వార్షిక లక్ష్యం సాధించబడింది. ఈ నెలలో తమ విశ్వాసాన్ని ఒప్పుకున్న ఇద్దరు వ్యక్తులు. 5 గ్రామాలలో జరిగిన ఔట్రీచ్ రాత్రి సమావేశాలు. 9 గ్రామాలలో విశ్వాసుల సమావేశాలు మరియు 5 కొత్త గ్రామాలలో నిర్వహించిన ఫాలోఅప్ పరిచర్య. పామ్ సండే, పరిశుద్ధ వార ప్రార్థనలు, మాండీ గురువారం, గుడ్ ఫ్రైడే మరియు ఈస్టర్ వంటి అన్ని ప్రత్యేక సేవలు అర్థవంతంగా నిర్వహించబడ్డాయి. దురాత్మ ప్రభావం నుండి విముక్తి పొందిన మునీర్ మరియు శకుంతల. ప్రార్థనల ద్వారా వివిధ ఆరోగ్య సమస్యల నుండి స్వస్థత పొందిన శ్రీరాముడు.

తమ విశ్వాసాన్ని ఒప్పుకున్న వ్యక్తుల ఆధ్యాత్మిక వృద్ధి కోసం. 2025-2026 సంవత్సరానికి నిర్దేశించిన లక్ష్యాన్ని విజయవంతంగా సాధించడానికి. కొత్త మరియు ఇప్పటికే ఉన్న గ్రామాలలో ఔట్రీచ్ పరిచర్యలు కొరకు. పోగురుపల్లిలోని కొత్త ఆరాధన సమూహం సంఖ్య మరియు పరిపక్వతలో ఎదగడానికి. అన్‌రీచ్డ్ ప్రాంతాలలో సువార్త ప్రకటన కొరకు. బైబిల్ అధ్యయనం, ప్రార్థన మరియు సహవాసం ద్వారా విశ్వాసులను బలోపేతం చేయడానికి. రాబోయే వివిధ పరిచర్య కార్యక్రమాల కోసం.

## జూన్ 29
ఆదివారం

### పుట్టిన రోజు

శ్రీమతి జెబతంగం మాధవరాయ్, పి. పాల్‌రాజ్, మింటు కుటుం, వేదకర్ దిలిప్‌భాయ్ రంగుభాయ్, శ్రీమతి సోనియ రాణి దెబదత్త, శ్రీమతి మన్నాసింగ్ దెబబ్రతో

## సదుం

### అనిల్ మహోలి & ప్రశాంతి

3 గ్రామాలలో ఔట్రీచ్ పరిచర్యను బట్టి. అనేక గ్రామాలలో ఫాలోఅప్ పరిచర్యలో దేవుడు మాకు సహాయం చేసాడు. మేము రాత్రి సమావేశాలు, రాత్రి ప్రార్థనలు, చర్చి పెద్దల శిక్షణా కార్యక్రమాలు, ఉపవాస ప్రార్థనలు మరియు ఆదివారం ఆరాధన సేవ, జోగివారివల్లి గ్రామంలో విశ్వాసుల అవగాహన కార్యక్రమం, విజన్ మరియు మిషన్ శిక్షణ కూడా నిర్వహించాము. మా చర్చి యువకుడు సామ్ ప్రసాద్ 10వ తరగతి పరీక్షలో మంచి ఫలితంతో ఉత్తీర్ణుడయ్యాడు.

వివాహమై 10 సంవత్సరాలై స్వరూప రాణి కుటుంబం మరియు లక్ష్మీ కుటుంబాలకు దేవుడు బిడ్డలను అనుగ్రహించునట్లు. వెనుకకు జారిన విశ్వాసులు తిరిగి చర్చికి రావాలని. నాగర్‌కోయిల్‌కు చెందిన క్రిస్టల్‌జెపాకు వివాహం అయి 7 సంవత్సరాలు అయింది, ఆమెకు పిల్లలు దేవుడు అనుగ్రహించాలని. ఎంబిఎ పూర్తి చేసిన హేమంతరాజ్ ఉద్యోగం పొందడానికి. గైని బిసిఎ పరీక్ష కొరకు, యామ్మి బి.ఫార్మసీ పరీక్ష కొరకు, మిధ్ధన్ డిప్లొమా పరీక్షలో మంచి ఫలితాల కొరకు. నరసింహ తన విశ్వాసాన్ని బహిరంగంగా ఒప్పుకొనేటట్లు.

# తమిళనాడు

## వెట్టవలం

### సి. బ్రైట్ జయకుమార్ & బ్యూలా

ఓలైపాడి నుండి అసైమల్లి మరియు బనలూరులో నివసిస్తున్న ఆమె ముగ్గురు మనవళ్లు ఆదివారం ప్రార్థనలకు ఎంతో ఉత్సాహంగా హాజరవుతున్నారు. ఓలైపాడిలోని చర్చిని చూసుకోడానికి మరియు మొక్కలకు నీరు పెట్టడానికి మరియు స్వచ్ఛందంగా ముందుకు వచ్చిన సరసును బట్టి. ఓలైపాడి చర్చి ప్రాంగణంలో జరిగిన నిర్వహణ పనులను బట్టి. రాత్రిపూట కేకలు వేస్తున్న చిన్న పిల్లవాడు లోకేష్ ప్రార్థనలకు సమాధానంగా స్వస్థత పొందాడు. ఆ బాలుడు మరియు అతని తల్లి ప్రార్థనలకు ఆసక్తిగా హాజరవుతున్నారు.

వృద్ధురాలై మంచం పట్టిన రాధ తల్లి చిన్నతై క్రీస్తును అంగీకరించి మరణానికి ముందు రక్షణ పొందాలని. రాధ కుమార్తె, సుగంధి కుటుంబం కూడా యేసును అంగీకరించాలని. కలయే సోరతూర్ ఎఫ్ఎంపిబి చర్చి భూమిని వీలైనంత త్వరగా శుభ్రం చేసి, కొలిచి, కంచె వేయాలని. సమీపంలోని భూమి యజమాని మా భూమితో పాటు వారి భూమిని కూడా కొలవాలని యోచిస్తున్నాడు. ఎల్‌సిడి ప్రొజెక్టర్ మరియు పిఎ సిస్టం ఔట్రీచ్ పరిచర్య అవసరాల కోసం కొనగల్గుటకు. విబిఎస్ హాజరైన పిల్లలకు యేసుక్రీస్తును వారి కుటుంబ సభ్యులకు పరిచయం చేయునట్లు.

## జూన్ 30
సోమవారం

***పుట్టిన రోజు***

అజర్యా రాజకుమార్, సి. వెంకటేశన్ క్రిసెన్స్, ఎన్. విఘ్నేశ్వరన్, శిశుపాల్

## అంచెట్టి

### డేవిడ్ నికోల్సన్ & ఐవి

53 ఏళ్ల గౌరమ్మకు రెండు మూత్రపిండాలు చెడిపోయి మరణశయ్యపై చర్చికి వచ్చి ప్రార్థించినప్పుడు ఆమె స్వస్థత పొందింది. 4 కొత్త గ్రామాలలో సువార్త ప్రకటించబడింది. నూతనంగా పరిచయమైన వెల్లలై యొక్క మనవడు ముక్కులో వేరుశెనగ ఇరుక్కుపోయి ఊపిరి తీసుకోవడం కష్టమైన పరిస్థితులలో డాక్టర్లు దానిని తొలగించ గల్గారు.

సువార్త విన్న వారు రక్షణ పొందాలని. సరోజా దేవి మెడలో శస్త్రచికిత్స వల్ల కలిగిన గాయం మానాలని. తనపాల్పెట్టి, తిమ్మంతోట్టి, పాసపట్న, కోవల్లి మరియు మాండైవల్లి గ్రామాలలో సువార్త ప్రకటించడానికి దేవుడు ద్వారాలను తెరుచునట్లు. రాబోయే కార్యక్రమాలు ఎటువంటి ఆటంకాలు లేకుండా నిర్వహించబడాలని.

## వర్లి అనువాదం

### జి. అబ్రహం & పి. హేమలత

దేవుని కృపతో ఆశీర్వదించబడిన అంబత్తూరు మరియు ఆయప్పక్కం ప్రార్థన సమావేశాలను బట్టి. భాషా సహాయకులు ఆమోదించిన కొత్త నిబంధన అనువాదంను బట్టి. మత్తయి నుండి ప్రకటన వరకు సమగ్ర తనిఖీ జరిగింది. మార్చి 8 నుండి 23 వరకు ఎన్ఐఎంలో కొత్త మిషనరీలకు మానవ శాస్త్రం బోధించబడింది.

సామెతలు 14 నుండి 31 అధ్యాయాల సవరణలో దేవుని సహాయం కొరకు. కొత్త నిబంధన అనువాద పనిలో నిమగ్నమై ఉన్న విశ్వాసులకు దేవుడు జ్ఞానాన్ని ప్రసాదించునట్లు. అనువాదంలో సహాయం చేసే భాషా సహాయకుల ఆరోగ్యం కోసం మరియు వారు ఎటువంటి అడ్డంకులు లేకుండునట్లు.

## మద్యపాన వ్యసనం యొక్క బారి నుండి బయటపడటం

మధ్యప్రదేశ్‌లోని ఖల్వా ఫీల్డ్‌లోని మోజ్‌వాడి గ్రామానికి చెందిన పార్వతి గత 13 సంవత్సరాలుగా విశ్వాసిగా ఉన్నారు. ఆమె భర్త విలాస్ కూడా విశ్వాసియే. స్నేహితుడి ప్రభావంతో, విలాస్ గత 7 సంవత్సరాలుగా మద్యం సేవిస్తున్నాడు. అతని కుటుంబం దీనితో చాలా కలత చెందుతుంది. మిషనరీలు మరియు విశ్వాసులు అతని కోసం ప్రార్థించారు మరియు అతనికి అనేకసార్లు సలహా ఇచ్చారు. అతని వ్యసనం నుండి విడుల కోసం ప్రార్థన అభ్యర్థన కూడా ఫీల్డ్ రిపోర్ట్ ద్వారా రెండుసార్లు పంపబడింది. అతనిలో ఎటువంటి మార్పు లేకపోవడంతో పార్వతి తీవ్రంగా ప్రార్థించింది. ప్రభువు ఆమె ప్రార్థనలకు సమాధానం ఇచ్చాడు మరియు విలాస్ గత 5 నెలలుగా మద్యం వ్యసనం నుండి విముక్తి పొందాడు. ఈ కుటుంబం మరింత మందిని దేవుని వద్దకు వచ్చేలా ప్రేరేపించాలని ప్రార్థించండి.

# 405 మిషనరీ ఆల్బం



## సహో. జెరాల్డ్ గ్జేవియర్ & జ్యోత్స్న కుటుంబం

సహో. జెరాల్డ్ గ్జేవియర్, 1989 నవంబర్ 9 న తమిళనాడులోని రామనాథపురం జిల్లాలో ఉన్న కరంకాడు గ్రామానికి చెందిన జోసఫ్ పాండియన్ – ఇందిరా జెబమలై దంపతులకు జన్మించారు. క్రైస్తవ విలువలతో పెరిగిన అతను, ఆత్మల కోసం లోతైన భారం కలిగి, చిన్ననాటి నుండే ఉత్తర భారతదేశంలో మిషనరీగా సేవ చేయాలనే బలమైన కోరిక కలిగి ఉండేవాడు. అందుకై తన పరిచర్యలో ఉపయోగకరంగా ఉండుటకై బహుళ భాషలు మరియు సంగీత వాయిద్యాలూ నేర్చుకునేందుకై అనుదినం దేవుని ప్రార్థించేవాడు.

12వ తరగతి పూర్తి చేసిన తర్వాత అతను, బైబిల్ కళాశాలలో వేదాంత విద్యను పూర్తి చేశాడు. అదే సమయంలో అతను తన ప్రాంతంలో నిర్వహించిన సువార్తరథం కార్యక్రమంలో కూడా చురుకుగా పాల్గొనేవాడు. ఆ తర్వాత సహో. ఆనంద్ ద్వారా అతను స్నేహితుల సార్వత్రిక ప్రార్థనా బృంద పరిచర్య గురించి తెలుసుకున్నాడు. 2008లో అతను సువార్త రథం పరిచర్యలో చేరి ఒక సంవత్సరం పాటు పనిచేసి,ఆ తర్వాత 2009లో ఎఫ్ఎంపిబి ద్వారా మధ్యప్రదేశ్‌లోని బరేలా ప్రజల మధ్య సేవకై వెళ్ళాడు. అటు తరువాత 2011 నుండి రతియ ప్రజాసమూహంలో తన పరిచర్యను కొనసాగించారు. 2016 నుండి జార్ఖండ్‌లోని సంతాళ్ ప్రజల మధ్య పరిచర్య చేస్తున్నారు.

సహోదరి జోత్స్న, ఆంధ్రప్రదేశ్‌లోని చిత్తూరు ప్రాంతం కలకడ ఫీల్డులో పరిచర్య చేస్తున్న సుధాకర్ – పద్మావతి దంపతులకు 1995లో చిన్న కుమార్తెగా జన్మించారు. పాఠశాల విద్య పూర్తైన తర్వాత ఆమె నర్సింగ్ శిక్షణ తీసుకున్నారు. రెవ. జాన్ డేవిడ్ రాజుగారు, ఫీల్డు మిష నరీ రాజేష్ గార్లు ఈమె ఆత్మీయ ఎదుగుదల కొరకు ఎంతో దోహదపడ్డారు మరియు ఈమెను తిరుమలకు తీసుకువెళ్ళి తన విశ్వాస యాత్ర కొనసాగించుట లో ఎంతో కీలక పాత్ర పోషించారు.

2012, తిరుపతిలో ఎఫ్ఎంపిబి వారు నిర్వహించిన జాతీయ యువజన సదస్సుకు హాజరైన ఈమె, అక్కడి మిషనరీల శక్తివంతమైన సాక్ష్యాలు మరియు జీవిత గాథల నుండి ప్రేరణ పొంది, పరిశుద్ధాత్మ పిలుపు నందుకుని తన జీవితాన్ని సంపూర్ణ కాల పరిచర్యకు అంకితం చేసుకున్నారు. ఆమె 2014లో ఎఫ్ఎంపిబిలో చేరి ఝూన్సీలో మిషనరీగా శిక్షణ పొందారు. ఆ తర్వాత 2016 వరకు మహారాష్ట్రలో పనిచేశారు.

2017 జనవరి 27 న సహో. జెరాల్డ్ – జోత్స్న పరిశుద్ధ వివాహంలో ఒక్కటయ్యారు. అప్పటినుండి ఈ దంపతులు పశ్చిమ బెంగాల్లోని బెంగాలీ మాట్లాడే ప్రజల మధ్య సేవ చేస్తున్నారు. ప్రభువు వారికి ఇద్దరు కుమారుల ను అనుగ్రహించారు. 22 నవంబర్ 2017 న జన్మించిన వారి పెద్ద కుమారుడు జఫ్రిల్ రాంబో ప్రస్తుతం దోహ్నపూర్‌లోని సంతోష విద్యాలయంలో 2వ తరగతి చదువుతుండగా, 2019 జూన్16 న జన్మించిన వారి చిన్న కుమారుడు జెఫ్రి జిన్ 1వ తరగతి చదువుతున్నాడు.

ఎంతో అంకితభావంతో పరిచర్య చేస్తున్న ఈ మిషనరీ కుటుంబాన్ని మన అనుదిన ప్రార్థనలలో ఎత్తి పట్టుకుందాం.

**406**
**మిషనరీ ఆల్బం**




# సహో. తంగ్ చిన్ లియాన్ లాంగిల్ & ఉంగ్తియాన్ చింగ్ కుటుంబం

సహో. తంగ్ చిన్ లియాన్, మణిపూర్ రాష్ట్ర చురాచాంద్ పూర్ జిల్లాలో నివసించే దంపతులైన శ్రీ ఎల్ తువాలాన్ పౌ - శ్రీమతి తోంగ్ జానింగ్ అనే క్రైస్తవ రైతు దంపతులకు 1984లో జన్మించారు. వీరికి ఇద్దరు ససహోదరిలు ఒక ససహోదరుడు ఉన్నారు. చిన్ననాటి నుండే సండే స్కూల్ కి వెళ్లే అనుభవం కలిగిన వీరు,రోమా 10:9 శీర్షిక ఆధారంగా జరిగిన కృసేడ్ కూడికలో 10 సంవత్సరాల వయస్సులో రక్షణ పొందారు. ఆ తర్వాత కాలంలో దైవ వాక్యాన్ని లోతుగా అర్థం చేసుకోవాలనే అభిలాషతో 2007 సంవత్సరంలో కేరళలోని ఫెయిత్ బాప్టిస్టు బైబిల్ కాలాశాల అండ్ సెమినారీ నందు డిటిహెచ్ విద్యను అభ్యసించారు మరియు మణుపూర్ నందు 2009లో ఎంటిహెచ్ పట్టా పొందారు. విద్యాభ్యాసం చేస్తున్న రోజుల్లోనే ఆయనకు, మిశ్రమ సంస్కృతుల మిషనరీగా పరిచర్య చేయాలనే పిలుపు వచ్చింది. వీరి వివాహం, కుమారి ఉంగ్ తియాన్ చింగ్ తో 2010 మే 21వ తారీఖున జరిగింది.

ససహో. ఉంగ్ తియాన్ చింగ్, మణిపూర్ రాష్ట్ర చురాచాంద్ పూర్ జిల్లాలోని ఖంగ్ మువాల్ గ్రామంలో నివసించే శ్రీ ఎన్ గిన్లాన్ - శ్రీమతి నింగ్ జాదిమ్ దంపతులకు 1987 మార్చి 14 వ తారీఖున జన్మించారు. ఈమెకు ఇద్దరు తమ్ముళ్లు, ఒక చెల్లి ఉన్నారు. ఈమె తల్లిదండ్రులు ఇద్దరూ ప్రభుత్వ ఉద్యోగం చేసేవారు మరియు వీరు మంచి క్రైస్తవ కుటుంబంగా పేరు పొందారు. చిన్నప్పటి నుండే సండే స్కూలు, సంఘ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొనే చింగ్ క్రైస్తవ క్రమశిక్షణలో పెరిగి పెద్దవారయ్యారు. 2000 సంవత్సరంలో నిర్వహించబడిన ఒక యవ్వనస్థుల శిబిరంలో రక్షణ పొందిన ఈమెకు 1 పేతురు 2:9 వచనం అంటే ఎంతో ఇష్టం. ఈమె 12వ తరగతి పూర్తి చేసుకున్న తర్వాత 2006వ సంవత్సరంలో కేరళ రాష్ట్ర త్రివేండ్రం బైబిల్ కళాశాలలో బిటిహెచ్ విద్యలో చేరి, 2008లో పట్టా పుచ్చుకున్నారు. ఆ తరువాత ఆమె చురాచాంద్ పూర్ లోని గ్రేస్ బైబిల్ కళాశాల నందు ఎం.డివ్ ను 2010లో పూర్తి చేసుకున్నారు. వేదాంత విద్య అభ్యసిస్తున్న తరుణంలో సువార్త చేరని ప్రాంతాలకు మిషనరీగా వెళ్లాలనే స్థిరమైన పిలుపును, భారాన్ని దేవుడు ఆమెకు అనుగ్రహించారు.

వివాహానంతరం ఈ దంపతులిద్దరూ డానిష్ పేట బేతేలు బైబిల్ ఇన్స్టిట్యూట్ నందు ఎఫ్ఎంపిబి వారి మిషనరీ శిక్షణ తీసుకున్నారు. బాందేర్ చిల్డ్రన్ హోమ్ మరియు పాఠశాల వీరి మొట్టమొదటి మిషను కేంద్రం. అక్కడ ఒక సంవత్సరం పరిచర్య చేసిన తర్వాత జార్ఖండ్ రాష్ట్ర సంతాళ్ తెగవారి మధ్య కొన్ని నెలల పాటు పరిచర్య చేశారు. ఆ తరువాత 6 సంవత్సరాల పాటు మాల్టో చిన్నారుల అభివృద్ధి కోసం ఏర్పాటు చేసిన ప్రాథమిక పాఠశాలలో పరిచర్య చేశారు. 2019 జూలై నెల నుండి ఛత్తీస్ఘర్ రాష్ట్ర భైయతాన్ ఫీల్డు గోండా ప్రజా సమూహం మధ్య పరిచర్య చేశారు. 2024 మార్చ్ 11 వ తారీఖున కేవరా గ్రామ విశ్వాసి ఇంట్లో ప్రార్థనా కూడిక నిర్వహిస్తున్న సమయంలో వారు ఎంతో వ్యతిరేకతను హింసను ఎదుర్కొన్నారు. తద్వారా వారు ఆ మిషన్ ఫీల్డ్‌ను బలవంతంగా వీడవలసి వచ్చింది. సహో. తాంగ్ గారిని ప్రభువు పరిచర్య చేస్తున్న అభియోగంపై ఒక రోజు పాటు జైల్లో ఉంచారు, దైవ కృపలో మరుసటి రోజే ఆయనకు బెయిల్ లభించింది. కోర్టు కేసు ముగిసే వరకు వీరిని తాత్కాలికంగా లుడెగ్ బాలుర హాస్టల్ పరిచర్యకై నియోగించడం. ప్రస్తుతం అనగా, మార్చ్ 2025 నుండి వారు ఛత్తీస్ఘర్ రాష్ట్ర రఘునాథపూర్ బాలుర హాస్టల్లో పరిచర్య చేస్తున్నారు.

దేవుడు వీరిని ఇద్దరు కుమారులతో ఆశీర్వదించారు. 2011 ఫిబ్రవరి 18న జన్మించిన వీరి పెద్ద కుమారుడు పాతియాన్లాల్ లాంగెల్ ప్రస్తుతం 8 తరగతి పూర్తి చేసుకున్నాడు. 2012 మే 30న జన్మించిన వీరి రెండవ కుమారుడు తంగ్ లియాన్డింగ్ లాంగిల్ ఇప్పుడు 6వ తరగతి పూర్తి చేసుకున్నాడు. వీరిద్దరూ మణిపూర్ రాష్ట్ర చురాచాంద్ పూర్ లోని ఈస్టన్ హాల్ పాఠశాలలో విద్యాభ్యాసం చేస్తున్నారు. దైవభక్తితో పరిచర్య చేస్తున్న ఈ మిషనరీలను, వారి పరిచర్యను, వారి పిల్లలను, మణిపూర్‌లో ఉంటున్న వారి వృద్ధ తల్లిదండ్రులను మీ ప్రార్థనలలో జ్ఞాపకం చేసుకోగలరు.




***Published by:*** S. John Berlin on behalf of Friends Missionary Prayer Band from 29, High School Road, Ambattur, Chennai 600 053. Tel. 044-2657 0404 E-mail: info@fmpb.org ***Printed by:*** Rasi Graphics (P) Ltd. No. 40, Peters Road, Royapettah, Chennai - 600014. ***Editor: S. John Berlin***